



కీర్తనలు

భక్తి,జ్ఞాన భజనలు,పాటలు

తరిగొండ వెంగమాంబ విరచిత జలక్రీడా విలాసము





సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020120002042

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

SaiRealAttitudeManagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

“దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం” అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన ‘ఇచ్ఛ’ (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. “నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది” అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

S.V University Oriental Series – No 13

సాధారణ సంపాదకుడు
ఆచార్య ఎస్ శంకరనారాయణన్, ఎమ్.ఏ., పిహెచ్.డి.
డైరెక్టర్, యస్ వి యు ఓ ఆర్ ఇన్స్టిట్యూట్

తరిగొండ వెంగమాంబ విరచిత

జలక్రీడా విలాసము

(యక్షగాన నాటకము)

పరిష్కర్త
డా॥ కె జె కృష్ణమూర్తి, ఎమ్.ఏ, పిహెచ్ డి.
రీడర్ ఇన్ తెలుగు
యస్ వి యు ఓ.ఆర్. ఇన్స్టిట్యూట్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ
ప్రాచ్య పరిశోధనాలయము
తిరుపతి
1985

విషయ సూచిక

విషయము	పుట

తరిగొండ వెంగమాంబ

విరచిత

జలక్రీడా విలాసము

ఇష్టదేవతా ప్రార్థన

ఉ. శ్రీ రమణీ మనోరమణ! చిన్మయ! విశ్వశరీర! ఘోరసం
సారలతాలవిత్ర! నవసారసనేత్ర పవిత్ర! భక్తమం
దార! కృపాంతరంగ! పరతత్త్వము నీవని నమ్మి, ముక్తికై
కోరి భజింతు నిన్ను తరిగొండ నృసింహ! దయాపయోనిధీ!

దర్వు, నాట రాగం, ఝంపె తాళం

శ్రీరుక్మిణీలోల! — శృంగార సుఖలీల!
కారుణ్య రసమూల! — కనకరుచి చేల!
సూరిజన నుతశీల! — సురుచిర గుణజాల!
ఘోరదనుజవిఫాల! — గోపాల బాల! ॥జయ జయా॥ 1

పరిపూర్ణ విజ్ఞాన! — భావదివ్యధ్యాన!
పరవశాత్మాధీన! — భక్త సంతాన!
సురమునీంద్ర నిధాన! — శోభితాహిశయాన!
పరమాంబరస్థాన! — బ్రహ్మాభిధాన! ॥జయ జయా॥ 2

వరద! తరిగొండపుర — వాస! శేషగిరీశ!
వరనీల సంకాశ! — వనధిజాధీశ!
పరమాత్మ! జగదీశ! — [సాధుహృ][1] దయనివేశ!
ద్విరదరిపు మదనాశ! — దేవదేవేశ! ॥జయ జయా॥ 3

---

1 ఈ శిథిలపూరణ ఈ కవయిత్రి రచించిన 'విష్ణుపారిజాత' యక్షగానమునందలి ఇదే దరువు ననుసరించి చేయబడినది

మధ్యమావతి రాగం, ఆది తాళం

నందనందన ! తే నమో నమో ॥పల్లవి॥

సా, నందహృదయ ! తే నమో నమో
    నందనందన ! తే నమో నమో ॥నందనందన॥ ॥ఉ ప॥*

నా[రాయణ !][1] పరిపూర్ణ సుధాకర (వద)[2]
    నా ! మాధవ ! తే నమో నమో
నారద సనకసనందన నుతపద
    నలినయుగళ ! తే నమో నమో ॥నందనందన॥ 1

సమర విభీషణ ! సజ్జన పోషణ !
    విమలచరిత ! తే నమో నమో
కమనీయాం [గ ! వికా][3] ర విరహిత ! వి
    నమదుద్ధర ! తే నమో నమో ॥నందనందన॥ 2

వర తరిగొండ నివాస ! పరాత్పర !
    నరమృగవర ! తే నమో నమో
గురుతర పన్నగ గిరినాయక ! బహు
    నరపూజిత ! తే నమో నమో ॥నందనందన॥ 3

వ అని యిష్టదేవతా ప్రార్థనంబు జేసిన తదనంతరంబున

విఘ్నేశ్వరుని రాక

ద్విపద శ్రీపార్వతీ గర్భ — సింధు చంద్రుండు
    పాప విముక్తుండు — భక్తావనుండు
    సకల విఘ్నహరుండు — సామజాస్యుండు
    ప్రకట విజ్ఞాన సం — పన్నుడై, విమల

---

* ఉ ప అనగా ఉపపల్లవి

1, 3 శిథిలపూరణలు 2 కేవల పూరణము

ఈ మూడును 'విష్ణుపారిజాతము' నందు గల ఇదే గేయము ననుసరించి పూరింప బడినవి.

నాగోపవీతంబు — నవ్యమౌంజి[యును]
బాగొప్ప ధరియించి — ప్రబల మూషకము
పై నెక్కి మురియుచు — పాలాశదండ
మూనికెగా బట్టి — యుదరంబు మీద
తుండ మల్లాడ, కాం — తుల నొప్ప చంద్ర
ఖండంబు శిరముపై — కర మొప్పచుండ
సలలిత పాశాంకు — శములు ధరించి
యలరార తరిగొం[డ — హరియైన] శేష
గిరివాసుడగు బాల — కృష్ణులవయిన (?)[1]
విరివిగా వినవచ్చె — విఘ్నేశ్వరుండు

ఆట తాళం

గణనాయకుడు వచ్చెనూ, నటింపుచు
 గణనాయకుడు వచ్చెనూ ॥పల్లవి॥

గణనాయకుడు వచ్చె — గజ్జె లందెలు మ్రోయ
ఘణఘణామని మెల — ఘంటలు గదలగ ॥గణనా॥ ఉ ప॥

ముజ్జగముల కాది — మూలము తానని
బొజ్జల్లాడింపుచు — భూరితేజముతోడ ॥గణనా॥ 1

వేడుకగా జల — క్రీడా విలాసము
నాడాడ వృద్ధిజే — యదలంచి ముదముతో ॥గణనా॥ 2

వర తరిగొండ ని — వాసుడు వేంకట
గిరివాసుడగు బాల — కృష్ణు చర్యలు జూడ ॥గణనా॥ 3

ఇట్లు వచ్చిన గణేశ్వరునకు నమస్కరించి, స్తోత్రంబు జేసెద

---

1. 'బాలకృష్ణులవయిన' (లీలలను) అను అధ్యాహారముతో అర్థమును సమన్వయించు కొనవలెను

గణనాయక స్తుతి

దర్వు, అట తాళం

గణనాయ[కా శరణు, గణనా] యకా శరణు
గణనాయకా శరణు, గణనాయకా ! ॥పల్లవి॥

శ్రీ శివవరపుత్ర ! — చిరతర ఘనచిత్ర
కాశ ! మమ్మేలు శ్రీ — గణనాయకా ! ॥గణ॥ 1

భవరోగ సంహార ! — భక్త చిత్త విహార !
కవిజన మందార ! — గణనాయకా ! ॥గణ॥ 2

మునిజనపా[లన ! — మూషక వాహన !]
ఘన సుగుణసంతాన ! — గణనాయకా ! ॥గణ॥ 3

నీరధి గంభీర ! — నిగమ గోచర ! విశ్వ
కారణ విగ్రహ ! — గణనాయకా ! ॥గణ॥ 4

అలరార నిను నమ్మి — నటువంటి మాపాలి
కలిగియుండుము నీవు — గణనాయకా ! ॥గణ॥ 5

తాపత్రయంబును — తలగించి మము [బ్రోచి]
కాపాడవయ్య ! శ్రీ — గణనాయకా ! ॥గణ॥ 6

తలగక విఘ్నకా — రుల ద్రుంచి, బ్రహ్మ స
త్కాళలో నన్నుంచు శ్రీ — గణనాయకా ! ॥గణ॥ 7

అరూఢీ తరిగొండ — హరికి సోదరియైన
గౌరి కుమార ! శ్రీ — గణనాయకా ! ॥గణ॥ 8

అని ప్రార్థింపుచున్న సమయంబున మరిన్ని కొందరు వచ్చి, 'స్వామీ ! నీ వెవ్వరు ? నీ యభిధానం బెయ్యది ? జననీ జనకి సహోదరాదు లెవ్వ ?' రనిన విఘ్నేశ్వరుం డిట్లనుచున్నాడు

అమలసుశాంతాత్ముడగు హిమనగరాజు
గన్న కూతురు నన్ను గన్న తల్లి

గుణిగాకనే యుండి గుణగణాకర శక్తి
కలితుడైనట్టి శంకరుడు తండ్రి
పరగ షణ్ముఖ వీరభద్రు లిద్దరు సహో
దరులు, జాహ్నవి మారుతల్లి మాకు
మైనాకు డొకమేనమామ; శ్రీ తరిగొండ
హరి యొక్క మేనమామయ్యె; నిట్టి

గీ వరుస లేమన్న, మా తల్లి వరుసచేత
నతడు మామయ్యె; నొకతల్లియైన గంగ
వరుసచేతను తరిగొండ నరమృగేంద్రు
డమర మాతాత యయ్యె నో యనఘులార!

గీ అజుడు మును సృష్టి బుట్టించునపుడు నన్ను
పూజగావింపగా వృద్ధినొందె సృష్టి
గాన, పూజించువారి విఘ్నముల నణతు
నందుచేతను విఘ్నేశుడండ్రు నన్ను

వ అనిన విని వారు సంతసించి విఘ్నేశ్వరునకు షోడశోపచార పూజలు సమర్పించి మ్రొక్కి, హే లంబోదరా! శ్రీమన్ నృసింహార్పితంబుగా నా యొనర్పం బూనిన[1] జలక్రీడా విలాసంబను కృతి నుద్ధరింపవలయునని ప్రార్థించిన సమ్మతించి విఘ్నేశ్వరుండు సకల విఘ్నకారుల నుద్దేశించి యిట్లనుచున్నాడు

గణేశ్వరుని ఆజ్ఞ

దర్వు, ఆది తాళం

చేరరాకు డిందు విఘ్నకారులారా!
నే నా, ధారమైతి కృతికి విఘ్నకారులారా! ॥పల్లవి॥

మీరెల్ల నాయాజ్ఞ విఘ్నకారులారా!
యింక, మీరేరు హెచ్చరికె విఘ్నకారులారా! ॥చేర॥ 1

---

1 'ఇంజేటి వెంగమాంబ యొనర్పంబూనిన' — అని గ్రహింపదగినది

క్రూరములు విడిచి విఘ్నకారులారా !
దూరమున జనుడీ విఘ్నకారులారా ! ॥చేర॥ 2

కలికిక్రృష్ణు[1] డిచట విఘ్నకారులారా !
నాటకంబు సల్పవచ్చు విఘ్నకారులారా ! ॥చేర॥ 3

ఘనతరిగొండాధిపుడు[2] విఘ్నకారులారా !
వింతగా నిందె జూచి విఘ్నకారులారా ! ॥చేర॥ 4

వ అని యిట్లు విఘ్నకారుల నియమించి, యీకృతి రచియింపుమని గణేశ్వరుం డాజ్ఞాపించిన, మహాప్రసాదంబని తదనంతరంబున గోపాల ప్రార్థనంబు చేసెద

బాలగోపాల స్మరణము

దర్వు

బాలగోపాలం భజే, హే మానస !
  బాలగోపాలం భజే ॥పల్లవి॥

బాలగోపాలం — భర్మసుచేలం ॥బాలగో॥ ॥ఉ ప॥

శ్రీసతిలోలం — భాసురచేలం ॥బాలగో॥ 1

మన్మథాకారం — మందరోద్ధారం ॥బాలగో॥ 2

నిగమసంచారం — నిర్జరాధారం ॥బాలగో॥ 3

కౌస్తుభాభరణం — కంససంహరణం ॥బాలగో॥ 4

తరిగొండాధీశం — తరణి సంకాశం ॥బాలగో॥ 5

వ అని యిట్లు బాలగోపాల స్మరణంబు జేసి, యీకృతి రచియించెద

---

1 'మనోజ్ఞుడగు కృష్ణుడు' అని భావము 'కలికి' అను విశేషణమునకు 'మనోజ్ఞమైన' అని యర్థము (చూ శబ్దరత్నాకరము, పుట 159)

2 'ఘనతరిగొండాధిపుని' అని ద్వితీయావిభక్త్యంతముగా ఉండదగును

జలక్రీడా విలాసము

ద్విపద శ్రీ విఘ్ననాథుని — క్షేత్రపాలకుని
ఆ వనందుర్గను — హరుని, సద్గురుని
దలచుచు, మాయిష్ట — దైవతంబనగ
నలర మమ్మేలు చౌ — డాంబను గొలిచి
ఆ వరాహస్వామి — నా హయాననుని
శ్రీవాణి నా విరిం — చిని, శ్రీనివాసు
నలమేలు మంగమ్మ — నలర నుతించి
లలి జలక్రీడావి — లాస సత్కృతిని
శృంగారముగ విర — చించి యుంజేటి
వెంగమాంబిక భక్తి — విశ్వాస మొదవ
శ్రీ తరిగొండ నృ — సింహుడనంగ
ఖ్యాతిగా వెలయు వేం — కట గిరీంద్రునకు
తనియ సమర్పింప — దలచె! తత్క్రమము
జనులెల్ల విను డతి — సంతోషముగను

కథా ప్రారంభము

చిరమతియగు పరీ — క్షిన్నరేంద్రుండు
సురుచిరాత్మకుడైన — శుకునకు మ్రొక్కి
పరగ శ్రీ కృష్ణుని — బాల్యలీలలను
తిరమైన దయతోడ — దెలుపవే! యనిన
నా పార్థివేంద్రున — కా శుకుం డనియె
భూపాల! వినుమది — భూరి రాక్షసులు
జననాథులై పుట్టి — సాధు బాధలను
పనిబూని జేయ న — ప్పాప కర్మలను
భరియింపలేక భూ — భామ చింతించి
సరసిజ భవున కా — చందంబు దెలుప
విని బ్రహ్మదేవుండు — విష్ణుదేవునకు
వినిపింప, నజున కా — విష్ణు డిట్లనియె

రహిమీరగ నో వసుదేవా!
సా, రథ్యము జేసెద వసుదేవా! 2

తరిగొండేశుడు వసుదేవా!
నాకు, దయ బుట్టించెను వసుదేవా! 3

గీ. అనుచు కంసుడు బల్కగా విని ముదమున
పరగ వసుదేవు డిట్లనె భావ! నీవు
రాజవై యుండి నాకు సారథ్య మిపుడు
చేయదగదన్న, కంసుడు చెలగి పలికె

గీ నా సహోదరిపై ప్రేమ నాకు చాల
కలిగియున్నది గనుక, వేడ్కను రయమున
మీకు సారథ్య మొనరించి మేలువాడ
నగుదు. నరమర నీకేల? యమల చరిత!

ద్విపద అని పూర్వసారథి — నావల ద్రోసి
కని వాని చేతి ప — గ్గంబు లందికొని
మొనకోల చేపట్టి — మొనసి గుర్రముల
పనిబూని రొప్పుచు — పటు తీవ్రగతిని
తరిగొండ హరి మెచ్చ — [త] న నేర్పులన్ని
నరులెన్న వసుదేవు — నకును జూపుచును

దరువు, ఆది తాళం

నడిపెను కంసుడు — నవ్వుచు రథమును ॥పల్లవి॥

కడువడిగా తుర — గముల దరుముచును ॥నడిపెను॥ ॥అ ప॥

సరవిని చెలియలు — సంతోషింపను
మరదికి వేడుక — మల్లడి గొనగను! ॥నడిపెను॥ 1

---

1 'పెనగొనగా' (చూ శ ర పుట 608)

రాజసమతి దూ — ర్ణముగా నురుకగ
పూజిత సాత్త్విక — బుద్ధి చెలంగగ ॥నడిపెను॥ 2

తరిగొండన్నృకే — సరి తను గ్రమింగుట
యరి మురి[1] నెరుగక — యలరుచు నచ్చట ॥నడిపెను॥ 3

క. ఈరీతి జెలగి కంసుడు
సారథ్యము జేయుచున్న సమయమునందే
కారణమును భావింపుచు
వారక యావేళ గగనవా ణిట్లనియెన్

అశరీరి పల్కులు

ఏలలు

ఓరీ వోరీ! నీకూ చేటు — మీరీ వచ్చె దెరుగాలేకా
తేరూ దోలూచున్నావేమిరా? వో కంసాభూపా!
— తెలివి నీవూ గలిగీ బ్రతుకూరా! 1

యిలలో నీ దేవకి గన్నా — యెనిమిదోవాడూ, నీప్రాణ
ములనూ వేగా నపహరించురా! వో కంసాభూపా!
— ముచ్చాట నీ కింకా నేలారా? 2

చెలగీ తారిగొండానారా — సింహూతోడై నే దబ్బారా
పలుకాలే దీ మాటా నిజమేరా! వో కంసాభూపా!
— బ్రతుకూ నీ కీమీదా లేదురా! 3

గీ. అనుచు నశరీరి తన కపు డాప్తముగను
పలుకగా విని కంసభూపతి భయంబు
నొంది, దేవకి విరికొప్పు నొడిసి పట్టి
కత్తి ఝళిపించి గొంతుపై కదియనుంచె

---

1 'తొందరపాటువలన' అని యర్థము (చూ ఆంధ్రవాచస్పత్యము, ప్రథమ భాగము, పుట 127)

వ అప్పుడు గడగడ వడంకుచున్న దేవకికి వసుదేవు డడ్డంబు వచ్చి, కంసుని చేతి కత్తి బిగబట్టి యిట్లనుచున్నాడు

దర్వు, ఆది తాళం

ఇది నీ చెల్లెలు భోజేంద్రా!
నీ, విటు జంపుదువే భోజేంద్రా? 1

నీ క్షేమమునే భోజేంద్రా!
యిది, నిరతము గోరును భోజేంద్రా! 2

తరిగొండేశుడు భోజేంద్రా!
యా, తగవును మెచ్చడు భోజేంద్రా! 3

ద్విపద ఓ కంసభూప! నే — నొక్క సామెతను
నీకు జెప్పెద విను — నీ, వదెట్లనిన
కాకోదరాస్యల — గ్నంబైన కప్ప
యాకలిచే చెంత — నరిగెడు తుట్టె
పులుగును[1] దా మ్రింగ — బోయెడు వేళ
బలిమిచేతను పాము — పట్టి మ్రింగినను
తానందె మృతినొంది — తర్లిన మాడ్కి
మానవు డత్యంత — మదయుక్తుడగుచు
తనకన్న బలమందు — తక్కువలైన[2]
మనుజుని ద్రుంచి లా — మనియెద ననెడి
సన్నాహ మొనరించు — సమయంబునందె
తన్నె మ్రింగును కాల — దందశూకంబు
కావున నీ కాల — గతి గానరాదు
వావి చెల్లెలు; బిడ్డ — వలెనుండు నబల

---

1 గుంపుగా కూడియుండు, రెక్కలుగల చిన్నపురుగులలో నొకటి

2 తక్కువయైన — అను ఏకవచనమునకు మారుగ బహువచన ప్రయోగ విశేషము

నీ మేలునే కోరు — నీ కీడు గోర
దీ ముగ్ధ నిపుడు నీ — వేల త్రుంచెదవు ?
ఈ కామినీ మణి — యెనిమిదో చూలు
నీకు మృత్యువటంచు — నీవు భీతిలకు
మిలమీద నిది గన్న — యెనిమిదో సుతుని
నళుక కిచ్చెద పుట్టి — నప్పుడె త్రుంపు
మడరార తరిగొండ — హరితోడె భీతి
పడుచున్న దీని ద్రుం — పకుము భోజేంద్ర !

(వ అనిన విని వసుదేవునితో కంసు డిట్లు పల్కుచున్నాడు ')

క విను వసుదేవుడ ! దీనికి
జనియించిన సుతులనెల్ల జంపుటకై, పు
ట్టిన యప్పుడె నా కిచ్చెద
నని చెప్పిన దీని విడుతు ననఘచరిత్రా !

(వ అనిన విని వసుదేవు డిట్లను చున్నాడు)

గీ పుట్టినటువంటి బిడ్డల పురిటిలోనె
నేను నీచేతి కిచ్చెద. నేడు దీని
విడువుమన్నను, దేవకిన్ విడిచి కంస
భూవరుం డేగె. సతి గూడి పోయె శౌరి

దేవకీవసుదేవుల చెర

ద్విపద. పూని కొన్నాళ్ల కా — భోజకులేంద్రు
డానక దుందుభి — నడర దేవకిని
మరచి తా నుండక — మధురాపురమున
చెర బెట్టియుండె న — చ్చిక దలంపకను

ఆమీద దేవకి — కార్గ్రరు సుతులు
భూమిపై వరుసగా — బుట్టిన యపుడె
గని వసుదేవుండు — కంసభూపతికి
మొనసి యిచ్చిన, వాడు — మూర్ఖుడై ద్రుంచె
అనఘు సప్తమగర్భ — మందు శేషుండు
మొనసి దేవకియందు — ముదమొందు తరిని
చెదరని హరి యాజ్ఞ — చే యోగమాయ
కదిసి యాదేవకి — గర్భస్థమైన
ఘనతరతేజము — గైకొని పోయి
మొనసి రోహిణి గర్భ — మున నుంతుగాక।
యని నిశ్చయింపుచు — నద్భుతంబుగను
మనము రంజిల మహీ — మండలంబునకు

దరువు

మాయ వచ్చెనూ, విష్ణు — మాయ వచ్చెనూ ॥పల్లవి॥

ఘనతోయజనా — భుని యాజ్ఞ తొలగక
శిరసావహించి ॥మాయవచ్చెనూ॥ ॥ఉ.ప॥

దేవకి గర్భమునందు — దీపించే శేషుని తేజ
మావేళ రోహిణిగర్భ — మందుంచెదనంచు పొంచి ॥మాయ॥ 1

శివము, నద్వైతము, నిర్వి — శేషమైన బ్రహ్మమందు
సంతోషాశ్చర్యమును¹ వి — స్తారముగా గర్పించిన ॥మాయ॥ 2

పన్నగాద్రిమీద నిల్చి — ప్రజలనెల్ల రక్షింపుచు
నన్నేలిన తరిగొండ — నరహరి కథీన యగుచు ॥మాయ॥ 3

గీ వెలయు నీరీతి వచ్చిన విష్ణుమాయ
దేవకీ గర్భమందున్న తేజ మొడిసి ।

1. సంతోషముతో గూడిన ఆశ్చర్యము

పట్టి, రోహిణికుక్షిలో బెట్టి చనియె
కడుపు బళువైన రోహిణి జడిసి భ్రమసె

ద్విపద అప్పుడా రోహిణి — యాశ్చర్యమంది
తెప్పున పిండంబు — తేరకు వచ్చె
నేడు నా కడుపులో — నిలుచు లేమనుచు
చేడెలనెల్ల నీ — చిత్రంబు నడిగి
తెలిసికోవలెనంచు — దిగులుతో లేచి
చెలి నొక్క దానిని — జీరి యిట్లనియె

దరువు, ఆది తాళం

ఈ వింతలేమె ? వోయమ్మా !
నాకు, నీవైన దెల్పు మోయమ్మా ! ॥పల్లవి॥

పురుషుడు మధురా — పురమున నుండగ
గరిమను తేరకు — గర్భము నిలిచిన ॥ఈ వింత॥ 1

పరగ కడుపులో — పర్వత ముండిన
కరణి నున్న దిదె — క్రొడి గర్భంబిది ! ॥ఈ వింత॥ 2

తరిగొండ నృకే — సరియగు వేంకట
గిరిపతి నాకెటు — కీర్తి నొసగునో ? ॥ఈ వింత॥ 3

క అన విని యాచెలి యిట్లనె
ననఘుపతివ్రతవటంచు నందరు ధరలో
నిను మెచ్చుదు రళుకేలను ?
తనయుని నీ కిచ్చెనేమొ దైవము తరుణీ !

బలరాముడు జన్మించుట

ద్విపద అని యిట్లు చెలి పల్క — నవల వింతగను
ఘనతరధావళ్య — కాంతులతోడ

బలముతో తగు దీర్ఘ — బాహులతోడ
వలనైన సుందర — వదనంబుతోడ
కళల నొప్పెడి గొప్ప — కన్నులతోడ
తళుకైన నీలకుం — తలపంక్తితోడ
సుతు డుదయించిన — జూచి యా భామ
హితమొప్ప చేతుల — నెత్తి, సంతోష
కలితాత్మయగుచు వేం — కట గిరీశ్వరుని
తలచి, యా తరిగొండ — ధాముని మదిని
భావించి మ్రొక్కి, నా — పట్టిని మీరు
బ్రోవరే ! యని భక్తి — పొసగ నిట్లనియె

దర్వు, ఆది తాళం

గొడ్డురాలనగుచు నేను — గోడు గుడుచుచుండగాను
బిడ్డను నా కిచ్చినాడు — బిసరుహాక్షుడూ 1
దేవళ్లంద రిటకు వచ్చి — దీర్ఘాయువు గలిగి సుతుడు
జీవింపుచు నుండుట కా — శీర్వదింపుడీ ! 2
తరిగొండ నివేశ ! శేష — గిరివాసా ! నా కొడుకును మీ
రరమర జేయుక కాపు — డయ్య ! మ్రొక్కేనూ 3

గీ అనుచు దేవళ్ల బ్రార్థించి, యాదరించి
యొనర రోహిణి సుతు సాకుచుండె. నంత
విష్ణుతేజంబు దేవకీ విమలగర్భ
గోళమున జేరె కంసుని గూల్పదలచి

దేవకి గర్భచిహ్నములు

ద్విపద ఆ రీతి దేవకి — యమల గర్భమున
నారాయణస్వామి — నవ్యతేజంబు
వలనుగా నిల్వె. దే — వకి కటు మీద
తలకొని యోకిలిం — తలు ఘట్టసాగె

వరముఖాబ్జము పొందు — వర్ణమై యొప్పె
దరనిభ కంఠమం — తయు పన్నమయ్యె
ఘను కొని కుచకుంభ — ములు పొదిలించె[1]
మొనసి యంత తదగ్ర — ముల నల్పు మించె
తను మధ్య మంతకం — తకు స్థూలమయ్యె
పెనుపొందు నాభి గం — భీరమై మెరసె
చాల కటిప్రదే — శము వృద్ధి బొందె
ప్రోలుమాలిక బుట్టె — పరగ నానాట
నిదురయందును రక్తి — నిరతంబు గల్గె
నదిగాక మృద్భక్ష — ణాసక్తి చెలగె
అన్నోదకము లస — హ్యంబులై తోచె
పన్నుగా కనులలో — బడలికె నిలచె
ఆతతంబుగ కోర్కె — లధికంబులయ్యె
నూతన కాంతి మే — నున నిండియుండె
కరమొప్పు నిటువంటి — గర్భచిహ్నంబు
లరసి దేవకి మది — నచ్చెరువంది
లోగుచు చెరసాల — లోనుండి వచ్చి
వేగ నీవల చెలిన్ — వీక్షించి పలికె

దర్వు, ఆది తాళం

ఓయమ్మలార యేమమ్మ ? ॥పల్లవి॥
విను డీయద్భుతంబు నేమమ్మ ? ॥వోయమ్మ॥ ॥ఉ ప.॥

కాంతిగ సప్తమ — గర్భము నిలచెను
వింతగ మాయమై — వెడలి చనియె మును ॥వోయమ్మ॥ 1

అలరారగ నిపు — డష్టమ గర్భము
నిలిచెను కంసుడు — నిగుడెటు జేసునొ ?[2] ॥వోయమ్మ॥ 2

---

1 ఇది 'పొదలించెన్' అను క్రియయొక్క వ్యావహారిక రూపము 'వర్ధిల్లెను' అని దీని భావము (చూ శ ర పుట 526)

2 'నిగిడి + ఎటుజేసునొ ?' అని విభజనము

గురుతర వేంకట — గిరి నిలయుండగు
తరిగొండాధీ — శ్వరు డెటు ప్రోచునొ? *వోయమ్మ॥ 3

క అని దేవకి చింతింపగ
వనజజ శంకర మునీంద్ర వాసవముఖ్యుల్
చనుదెంచి, దేవకీ సతి
ఘనగర్భమునందు వెల్గు కమలదళాక్షున్

వ తమ మానసంబుల భావించి మ్రొక్కి, అనేక ప్రకారంబుల వినుతించి, మరిన్నిట్లనుచున్నారు

బ్రహ్మాదుల ప్రార్థన

శ్లో॥ సత్యం జ్ఞాన సుఖండరూప మమలం చక్రాయుధం శ్రీకరం
నిత్యం నిర్గుణ మవ్యయం నిరుపమం నిర్వాణబోధప్రదం।
ప్రత్యక్షానుభవామృతం సుఖకరం పాపాద్రివజ్రాయుధం
దైత్యారిం తరిగొండశేషకుధరాధ్యక్షం భజేఽహం సదా॥

గీ దేవకీదేవి గర్భమందే ముదమున
నొదిగియుండగనేలనే ?[1] యుర్విమీద
నీవు జనియించి మము బ్రోవు నీరజాక్ష।
యనుచు ప్రార్థించి, దేవకి నాదరించి

జంపె

పలికి రిట్లనుచు నో — బామ దేవకి । నీవు
కలగ నేమిటికి ? నీ — గర్భంబునందూ 1

---

1 ఈ సంబోధనము ఆప్యాయతను సూచించును త్యాగరాజు ఇష్టదైవమగు శ్రీరాముని ఒకానొక కీర్తనలో "మరచితే ఏమిసేతునే ? ఓ రాఘవ !" అని ఇట్లే చనువుతో సంబోధించియున్నాడు (చూ 'త్యాగరాజకీర్తనలు', మొదటికూర్పు, పుట 25, సంపాదకుడు — విస్సా అప్పారావు)

జలక్రీడా విలాసము

వనధిజ కిరవైన — వక్షంబుతోడ
వనద సంకాశమౌ — వర్ణంబుతోడ
అపరిమితాబ్జభ — వాండంబు లొప్పు
నుపమింప సూక్ష్మమౌ — నుదరంబుతోడ
ఘనుడైన హాటక — గర్భున కనిక
మునికియౌ నాభి — పయోజంబుతోడ
నాదిత్య నిభమేఖ — లావృత దివ్య
దేదీప్యమాన దీ — ధితి కటితోడ
భూరి తటిల్లతా — పుంజవిస్ఫూర్తి
వారించు కాంచన — వసనంబుతోడ
మరకత స్తంభ స — మానమై చాల
నొరపు గల్గిన యూరు — యుగళంబుతోడ
వారిధి కన్యకా — వరహస్తయుగళ
సారోపచరిత స — జ్జంఘలతోడ
నార్తరక్షణ బిరు — దాంకంబు లగుచు
స్ఫూర్తితో మ్రోయు నూ — పురములతోడ
నిగమాంత వీధుల — నిరతంబు దిరుగ
దగియున్న పాద ప — ద్మంబులతోడ
మొనసి వామాంగుష్ఠ — మున సంతతంబు
దనరుచున్నట్టి మం — దాకినితోడ
శతకోటి మన్మథ — సౌందర్య ధుర్య
వితతి విభ్రమమూర్తి — విభవంబుతోడ
వారూఢ కోట చం — ద్రార్కహుతాశ
తారాతటిత్ప్రభా — తతులకు మూల
కారణమైన ప్ర — కాశంబుతోడ
ధీరుడై దేవకీ — దేవి గర్భమున
అలర శ్రావణ బహు — ళాష్టమి నాడు
నలువొప్ప రోహిణీ — నక్షత్రమందు
సగము రాతిరి వేళ — సంపూర్ణ కళల
జగదీశు డుదయించె — జగతీతలమున

దేవతల ఆనందము – ప్రార్థన

వ ఆ సమయంబున దేవతలు భేరులు మొరయించి, కుసుమ వర్షంబులు గురియించి, జయ జయ శబ్దంబులు జేసి, రంత దేవతా స్త్రీలు తమలో దా మిట్లనుచున్నారు

దర్వు, ఆది తాళం

విష్ణుదేవుడు బుట్టెనమ్మా|
వసుదేవు నింట, విష్ణుదేవుడు బుట్టెనమ్మా| ॥పల్లవి॥

జిష్ణు ముఖామర సేవితుడై వ – ర్ధిష్ణుం డగుచును
దేవకి కడుపున, విష్ణు – దేవుడు బుట్టెనమ్మా| ॥అ ప॥

దర చక్ర గద సారసములా నాలు చేతుల
ధరియించి, మకర కుండలములూ
తరచుగ గండ – స్థలముల వెలుగ
మరుమణిహారము – లురమున మెరయగ ॥విష్ణు॥ 1

నీల జలద వర్ణము తోనూ, విలసిత కనక
చేలకాంతు లుప్పొంగగానూ
మెలగు మకుటము – మీదట వంగొని
పూల సరంబులు – భుజముల నొరయగ ॥విష్ణు॥ 2

తరిగొండ నారసింహుడై శేషాద్రి విభుడు
చిరతర బ్రహ్మానందమున
దొరకొని కుజనుల – దురుమాడుచు వరుసగ
సరవిని సుజనుల – సంరక్షింపను ॥విష్ణు॥ 3

వ అని యిట్లు దేవతాస్త్రీలు సంతసింపుచున్న సమయంబున దేవతలు ఇట్లనుచున్నారు

దరువు

విజయీభవా జయ — విజయీభవా
జయ విజయీభవా — దిగ్విజయీభవా ॥పల్లవి॥

అజ రుద్ర వందిత పా — దారవింద! ముకుంద!
సుజన మందార! స్వామి! — విజయీభవా ॥విజ॥ 1

కారుణ్యరసపారా — వార! వికారదూర!
వీరశేఖర! స్వామి! — విజయీభవా ॥విజ॥ 2

సలలిత తరిగొండ — నిలయ! శేషాచలేశ!
విలసిత చరిత! స్వామి! — విజయీభవా ॥విజ॥ 3

దరువు

బహుపరాకురా! హెచ్చరికె బహుపరాకురా!
హెచ్చరికె బహుపరాకురా! హెచ్చరికె బహుపరాకురా! ॥పల్లవి॥

శ్రీలలనాలోల! విశ్వమూల! — కాలాతీత! మమ్ము
పాలించు హెచ్చరికె స్వామీ! — బహుపరాకురా! ॥బహు॥ 1

పరమ సాధువుల గొట్టి — బాధించే కంసుని బట్టి
పరిమార్చు హెచ్చరికె స్వామీ! — బహుపరాకురా! ॥బహు॥ 2

అభయ మిచ్చి, తరిగొండ — హరి! భూభార మణగించి మా
ప్రభ నిల్పు హెచ్చరికె స్వామీ! — బహుపరాకురా! ॥బహు॥ 3

వ అని యిట్లు దేవతలు ప్రార్థించుచున్న సమయంబున వసుదేవుం డిట్లను చున్నాడు

దేవకీవసుదేవుల వినుతి

శ్లో॥ శ్రీ నారాయణ మాత్మమూల మనఘం శ్రీవత్సవక్షస్స్థలం
నానాస్థావర జంగమాత్మక జగన్నాథం ప్రధానాశ్రయం।
ధ్యానధ్యేయ మచింత్య మవ్యయపదం ధర్మస్వరూపం, సుపూ
ర్ణానందం తరిగొండ శేషకుధరాధ్యక్షం భజేఽహం సదా॥

వ అని యిట్లు వసుదేవుడు వినుతింపుచున్న సమయంబున దేవకి యిట్లం చున్నది

చూర్ణిక

శ్రీమదఖిలస్థావర జంగమాత్మక ప్రపంచ హేయ గుణానికార
సముదయాతీత స్వయంప్రకాశం, ఘోరతర కలికలుషనాశం
అపరిమిత సుందర సుకుమార నవయౌవనా లంకృత స్వశరీర
విజిత శతకోటి మన్మథ ధనం, సత్య ధర్మక్షాత్ర సదనం
సకల విశ్వ సర్జన కారణ పరాది జ్ఞానేచ్ఛాక్రియాశక్తి ప్రము
ఖానేక ప్రబల శక్తి సమేతం, నిఖిల నిగమాంత నిర్ణీతం
బహు విచిత్ర మాయా వినిర్మిత బ్రహ్మాండ భాండ బృంద
భరితానంత శరీరం, సచ్చిదానందసారం
అనేక జన్మ పుణ్య పరిపాక జ్ఞాన భక్తి ప్రకాశాతిశయ
పరమ భాగవత జనపరివృత శేషశైలాగ్ర నివేశం, తరిగొండ
పురవరాధీశం లక్ష్మీనృగేశం భజేఽహం, భజేఽహం, భజేఽహం

శ్లో॥ సంతాపాంబుధిబాడబం ఋరుచిరస్వాంతం జగత్కారణం
శాంతం స్వచ్ఛ మమేయ మాద్య మమలం జాంబూనదాభాంబరం।
క్షాంతం భవ్యసుఖాశ్రయం శుభకరం సంసారభూజచ్ఛిదం
దాంతం శ్రీ తరిగొండ శేషకుధరాధ్యక్షం భజేఽహం సదా॥

వ అని దేవకీ వసుదేవులు మరిన్నిట్లనుచున్నారు

ద్విపద శ్రీకమలాలోల ! — జితదైత్యజాల !
నీకతో వినుము మా — విన్నపం బొకటి
యాకాశవాణి నా — డాడిన మాట
కా కంసు డులికి, క్రూ — రాత్ముడై మమ్ము
చెరబెట్టి, పుట్టిన — చిన్న బిడ్డలను
పొరిగొనె సందుచే — పుత్రశోకమున

పొరలుచుండఁగ, నాకు — పుత్రుండవగుచు
హరి నీవు బుట్టితి — వానంద మొదవ
కంసు నిప్పుడు బట్టి — ఖండించి నాకు
హింస దప్పింపవే — యిందిరాధీశ!
యన విని తరిగొండ — హరి వారి గాంచి
యొనసిన దయతోఁ — నిట్లని పలికె

ఊరడింపు

తలిదండ్రులార! యో — ధన్యాత్ములార!
విలసితమతులార! — వినుడొక్కమాట
మగటిమి మీర నా — మహిమంబు జూప
తగదిపు డెట్లన్న — రప్పక వినుడి!
ఈ కంసుడను నీచు — నిలమీద గూల్చ
నాకు కాలముగాదు, — నాటనుండియును
చెరబెట్టి మిమ్ము హిం — సించిన కంసు
దరిమిరి తెగు కాల — మతివేగ మొదవు
దసర నందాక నే — తాళక యిపుడె
చెనకిన, కార్యంబు — చెడిపోవు గనుక
ఇన్నినా ళ్లోర్చితి, — రిక కొన్నినాళ్లు
పన్నుగా నోర్చుడీ! — పదర[1] నేమిటికి?
తక్కక నను పర — స్థలమందు జేర్చి
యిక్కడ మీరుండు, — డిక కొన్నినాళ్లు
ఒరిగిన వెనుక ని — చ్చటికి వచ్చెదను
వెరునవద్దనుచు శ్రీ — వేంకటశైల
పతియైన తరిగొండ — పట్టణాధిపుడు
హితము జెప్పుచు మరి — న్నిట్లని పలికె

1 పదరు — త్వరపడు (చూ శ ర పుట 463)

దర్వు, ఆది తాళం

తల్లడింపవద్దు తల్లి — దండ్రులారా!
నాకు, దయ మీయందు గద్దు — తల్లి దండ్రులారా! 1

ధరలో కంసు నణతు — తల్లిదండ్రులారా!
నే మీ, తాపము వారింతు — తల్లిదండ్రులారా! 2

తరిగొండ నరహరిని — తల్లిదండ్రులారా!
నే మీ, తపము బండించేను — తల్లిదండ్రులారా! 3

ద్విపద అని పల్కె దేవకి — నపు డాదరించి
వనజాక్షు డనియె న — వ్వా! పూర్వమందు
మలయు స్వాయంభువ — మన్వంతరమున
తెలియు పృశ్నియనే ప — తివ్రత వీవు
శౌరివె సుతప ప్ర — జాపతి యపుడు
పారిద్దరును నియ — మించి తపంబు
గాంచ, నె వచ్చి — కరుణతో మెచ్చి
'వరం బదేమి — కామింపు' డనిన
అపుడు మదీయ మా — యావిష్టు లగుచు
పరమ మోక్షంబు — దాసక్తి విడిచి
ధర నాయంత వు — త్రకు నియ్యుమనుచు
కోరి[1] మార్పు గడ — గితి, రందుచేత
నేరయి నారివాడు — నేనె గావునను
కర పృశ్నితో పృశ్ని — గర్భు డనంగ
నాకాంపమందు మి — యందు బుట్టితిని
అకట[2] కశ్యపు — డదితి యనంగ
వేదికి తంపమున — మీరు జనింప

1 'ఎమీయించు' అని యర్థము (చూ. శర. పుట 175)

2 'అకట' అను దానికి వ్యావహారికరూపము 'అటు పిమ్మట' అను అర్థమున ప్రయోగింపబడినది

నాదరం బెంగ నే — నప్పుడు — మీాకు
వసుధపై బుట్టితి — వామనుండనగ
నసదృశ లీలతో — నది నా ద్వితీయ
జననంబు మూాఁడవ — సారి మీా కిచట
తనయుడనైతి, తొ — ల్తను మూాడుమార్లు
కొడుకు నిమ్మని మీారు — కోరి వల్కితిరి
పుడమి తత్కారణం — బున మూాడు మార్లు
నెనరుతో మీయందు — నేను బుట్టితిని
వినసి తద్వృత్తాంత — మిప్పుడు మీారు
నెరుగ జెప్పితి బుట్ట — నింక నెన్నటికి
నరుడుగా తరిగొండ — హరినైన నన్ను
తనయుండనుచు మీారు — దలపుచునుండి
ఘనతరమైన మో — క్షము బొందు డనిన
విని దేవకీదేవి — వెరగు నొందుచును
దనుజారి నీక్షించి — తగ నిట్లు లనియె

పరగ బ్రహ్మాండ తతుల గర్భమున దాచి
బ్రహ్మలను గాంచి పెంచి, ప్రపంచమెల్ల
పాలనము జేయుచుండెడ పరమపురుష !
యొరిగి నాగర్భమం దెట్టులుంటి వీశ ?

అని దేవకీ(దేవి) వెరగు నొందుచున్న సమయంబున వసుదేవుం డిట్లను
చున్నాడు

ఆకాశవాణి మాటల
కా కంసుం డులికి, పుట్టినప్పుడె నిను దా
జేకొని శిక్షించెదనను
నీ కష్టము బాయుటెట్లు ? యీశ్వర ! చెప్పుమా

(అని చింతించుచున్న తండ్రితో శ్రీకృష్ణుం డిట్లనుచున్నాడు)

ఉపాయము

ఆ వె వినుము తండ్రి! యొక్కనెంపు జెప్పెద మంద[1]
యందు నందుభాను యాడు శిశువు
నొనర గాంచు, నచటి కుపమునగా[2] నను జేర్చి
యచటి యాడు శిశువు నిచట జేర్చు

ద్విపద అన విని వసుదేవు — డంగీకరించె
ననువంద దేవకి — హరి కిట్టులనియె
వనజాక్ష! నిన్ను స — ర్వముని ప్రముఖులు
కనుగొంటిమందురు — గాని, యీదివ్య
తనువు గానగలేరు — తన్మూర్తి నిపుడు
కనుగొంటి మాంసనం — కలితదృష్టులను
కనజాల నిక కృప — కంధివై యిచట
నొనరిన నీమూర్తి — నుపసంహరించి
మనుజ బాలకుడవై — మమ్ముద్ధరింపు
మన విని తరిగొండ — వారి వేడ్క నపుడు

దర్వు, ఆది తాళం

శ్రీనారాయణుడు తిరో — ధాన మొందెనూ ||పల్లవి||
పూని తల్లిదండ్రు లపుడు — పులుకు పులుకున[3] జూడగా
శ్రీనారాయణుడు తిరో — ధాన మొందెనూ ||ఉ ప.||
తల్లిదండ్రులకు బాగ — సుల్లాసముజేసి వేగ ||శ్రీనారా|| 1
తక్కక నందుండి లేచి — తన దివ్యరూపము దాచి ||శ్రీనారా|| 2
తరిగొండ నరకేసరి — వరశేషాచలవిహారి ||శ్రీనారా|| 3

---

1 'మంద' యనగా వ్రేపల్లె ఆవులమంద లుండు చోటు గావున 'మంద' యనబడినది 'వ్రజము' అనునది దీనికి సమానమైన సంస్కృతికరూపము
2 ఉపమ = ఉపాయము (మా శ ర పుట 90)
3 'కనురెప్పలను పలుమారు త్వరత్వరగా మూసి తెరచుచు' అని భావము

గీ ఇటు తిరోధానమొంది లక్ష్మీశ్వరుండు
చిన్ని ముద్దుల పాపడై చేతు లెత్తి
తన్ను గానక చింతించు తల్లిదండ్రి
సుందరను నేల వ్రాలి సమ్మోద మొదవ
గీ కావు కావున నేడ్చుచు కనులు దెరచి
చూడ, దేవకి సుతుమోము జూచి వగచి
మంద కంపింపజాలక కుంది, శిశువు
నెత్తికొని ముద్దులాడుచు నిట్టు లనియె

దరువు, ఆది తాళం

నిన్ను మంద కెట్లంపింతు — నీలవర్ణా!
యీ, చన్నుబా లెవ్వారికిత్తు — సత్యపూర్ణా!
ఆరుగురు సుతుల కంసు — డణచె నన్నా!
ని, న్నారకె కన్నుల జూచు — చుండె నన్నా!
తరిగొండ నారసింహుని — దయతో నన్నా!
నీవు, తిరముగా భూమిపై వ — ర్ధిల్లుమన్నా!

క అని కొడుకును దీవింపుచు
తన పెనిమిటి చేతి కిచ్చి 'తడయక చను నీ'
వనగా, వసుదేవుండా
తనయుని చేపట్టి జరుగుతరి ముదమొప్పన్

ఆ వె మందలో యశోద మగువను గని మేను
మరచియుండె యోగమాయచేత
నట్టి సగము రాత్రి నానకదుందుభి
జరిగి జరిగి పోవు సమయమందు

ద్విపద సరగున వసుదేవు — సంకెల లూడె
మరి చన యమున దా — మార్గంబు నిచ్చె
నందున వసుదేవు — డా ముద్దు సుతుని

మందకు గొనిపోయి — మాయగా నందు
కొమ్మముందర తన — కొడుకును బెట్టి
యమ్మాయ యను బాల — నపుడు గ్రహించి
క్రమ్మర మధురకు — గ్రక్కున వచ్చి
సమ్మతిగా తన — సతి చేరి కొసర
ప్రేమతో నయ్యాడు — బిడ్డ నందించె
నామీద నచ్చట — నయ్యాడు శిశువు
కావు కావున నేడ్వ — గా వేగ లేచి
కావలివారలా — కంస భూపతికి
చెప్పిన భీతిల్లి — చెచ్చెర లేచి
కప్పరపాటున[1] — ఖడ్గంబు బెరికి
సరభసంబున మించి — ఝళిపించికొనుచు
పరగ దేవకి యున్న — భవనంబునకును

కాలకంసుడు

దరువు, ఆది తాళం

కంసుడు వచ్చెనూ, కాలా — కంసుడు వచ్చెనూ ॥పల్లవి॥

జీవహింస జేయుటకు మదిలో — నించుక
వెరువక యుండే ॥కంసుడు వచ్చెనూ॥ ॥అ. ప॥

కోరమీసము దీడుకుంట[2] — గడ్డము బిక్కరించుకుంట[3]
శూరుడై దేవకియున్న — సూతికా గృహములోకి ॥కంసుడు॥ 1

తల విరియ బోసుకొని — దాక్షిణ్యమంతయు మాని
చెలియలి బిడ్డను పూని — శిక్షించేను విడువనని ॥కంసుడు॥ 2

---

1 కప్పరపాటు — సంభ్రమము (చూ. శ.ర. పుట 149)

2 ఇది 'తీడుకొనుచు' అను అసమాపకక్రియయొక్క వ్యావహారిక రూపము
తీడు = వాడిచేయు (చూ. శ.ర. పుట 350)

3 ఇది 'బిక్కరించుకొనుచు' అను అసమాపకక్రియకు వ్యావహారిక రూపము

తరిగొండవాసుడు శేష — గిరిధాము డడ్డము వచ్చి
విరివిగా వర్ధన్నగాను — విడువ నింక శిశువునాని ॥కంసుడు॥ 3

వ (అప్పుడు) కంసుండు దేవకితో నిట్లనుచున్నాడు

ద్విపద ఓ దేవకీదేవి ! — యొనర నీ విచట
నాదరంబుగ గాంచి — నట్టి డింభకుని
తెప్పున బట్టి నే — తెగటార్పవలయు
నిప్పుడు నిల్పరా — దెంతైనగాని
ధరణిపై నీ సహో — దరుని, కోపమున
పొరిగొన బుట్టిన — పుత్రుని మీద
నీకు మోహంబేల ? — నెనరెల్ల మాని
నీ కొడుకును దెమ్ము — నేను ద్రుంచెదను
అడరార తరిగొండ — హరి యడ్డమైన
విడువను తే తెమ్ము — వేగ డింభకుని

వ అనిన విని దేవకిదేవి బిడ్డ నెత్తుకొని కంసునితో నిట్లనుచున్నది

దర్వు, ఆది తాళం

అన్నా ! యీ శిశువు ఆడదిరా ! ॥పల్లవి॥
సంపన్నా ! నిను జంపదు గదరో ! ॥అ ప॥

మగవాడైనను — పగమీరగ నిను
తెగజూచినని — దిగులుపడందగు ॥అన్నా॥ 1

సొరెకు కత్తిని — ఝళిపించిన, మది
నారటమైనది — యకటా ! ద్రుంపకు ॥అన్నా ! ॥ 2

తరిగొండనృకే — సరి తోడే ![1] యీ
వరసుత నిప్పుడు — వధియింపక పో ॥అన్నా ! ॥ 3

---

1 'తరిగొండ నృకేసరి తోడు' గా అనగా 'తరిగొండ నృకేసరి మీదాన ఒట్టు'గా వధియింపక పొమ్మని తాత్పర్యము

వ (అప్పుడు కంసుం డిట్లనుచున్నాడు)

గీ ఉవిద! యష్టమ గర్భమం దుదితమైన
పురుషుడే గాని, స్త్రీగాని భూమిమీద
నేల మననిత్తు ? నిపుడు నేనేల ఎడుతు ?
నెమ్మదిగ బిడ్డ నిక బట్టి తెమ్ము తెమ్ము,

వ (అనిన దేవకి యిట్లనుచున్నది)

గీ కొడుకులకు నోచనైతి. నీ కూతునైన
నేను సాకెద నియ్యరా! నెనరు మీర
మేనకోడలు గావున దీనిమీద
నలుగవద్దన్న! మ్రొక్కెదనన్న! విడువు

వ అనిన విని కంసుండు కోపాటోపంబున దేవకిని గదిమి, శిశువును నాచికొని[1]
గగనంబున కెగురవైచి కత్తియొడ్డి చూచుచుండగా, ఆ శిశు వంతరిక్షంబున
కెగసి కంసునితో నిట్లనుచున్నది

యోగమాయ పల్కులు

ఏలలు

క్రూరాగుణమూ విడువాలేక — ఘోరాపాపాములు జేసి
మీరీ గర్వించినావేమిరా ? వోరోరి కంసా!
— మేలు నీ కీమీాదా లేదురా! 1

తనువూ నిజమూ గాదనుచూ — తలచీ శాంతి బొందాలేక
చెనటీవాడా వైతీవేమిరా ? వోరోరి కంసా!
— శిశువూలా ఖండించేవేమిరా ? 2

1 అపహరించి (చూ శర పుట 420)

కారాణా మున్నారీతిని కార్యామూ బుట్టూ ననుచూ
ధీరాతా నుండరాదేమిరా ? వోరోరి కంసా !

— దిగులు పడితే తీరూనేమిరా ?

తల్లాడింపూచుండాగా నీ — చెల్లెలు గన్నా బిడ్డాలా
నెల్లా వధించీనాదేరారా ?[1] వోరోరి కంసా !

— యేమి ఫలమూ నీకూ వచ్చెరా ?

వరశేషాద్రీ నిలయూడై — తారిగొండా నారాసింహుడూ
ధరను నిన్నూ నిఱువానీడురా ! వోరోరి కంసా !

— దైవకృతమూ దప్పూనేమిరా ?

ద్విపద ఓరోరి కంస ! యో — రోరి పాపాత్మ !
తేరకె పూర్వమీ — దేవకీసుతుల
చంపితి విటు నన్ను — జంపబూనితివి
తెంపరివై నిన్ను — తెగటార్చు దాన
గాను నిన్ జంపెడి — ఘనుడు నాతోడ
తాను జనించి ము — దంబుతో నొక్క
చోట నున్నాడని — సూటిగా బలికి
ధాటిగా నమ్మహో — ద్ధతయైన శక్తి
భరితాష్ట దోర్దండ — భాస్వర యగుచు
మరి యందు నిలువక — మాయగా నెగసి
సురసిద్ధ చారణా — సురకిన్నరాదు
లరుదైన కానుక — లర్పించి పొగడ
బహురూపనామ ని — భ్రాజిత యగుచు
మహితగుణంబుల — మాన్యయై వెలసి
తరిగొండనృహరి సో — దరి యను కీర్తి
నురుముదంబున బొందు — చుండె నిద్ధరను

---

1 'వధించినది ఏలరా ?' అని విభజనము

వ అప్పుడు కంసుండు తేరకు దేవకి బిడ్డలను చంపితినని వగచి, దేవకీ వసు
దేవులతో నిట్లనుచున్నాడు

గీ బయులు మాటలు నమ్మి మీ బాలకులను
జంపుటకు మీరు నన్ను క్షమింపవలరు
కారణంబున్న గతి బుట్టె కార్యమనుచు
వారలకు మ్రొక్కె కంసుండు గౌరవమున

వ ఇటు మ్రొక్కి దేవకీ వసుదేవుల నూరడించి, కంసుండు నిజనివాసంబున
కరిగె నంత

మందలో పుట్టినబిడ్డడు

వ మందలో యశోద మేల్కాంచి మాయా నిద్రా విముక్తయై లేచి, ముందర
కావుకావున నేడ్చుచున్న ముద్దు బాలకుం జూచి తన చెలులతో నిట్లను
చున్నది

గీ నేను నిదురించినటులుంటి నెలతలార!
ఎపుడు బుట్టెనె యీబిడ్డ యింతులార?
చాల కడుపెండినది గదే సఖియలార!
బొడ్డు గోయరె యికనైన పొలతులార!

వ అనిన విని చెలులు బిడ్డ బొడ్డు గోసి, నీళ్లు బోయుచున్న జూచి యశోద
యిట్లను చున్నది

దర్వు

ఉడ్డు కూర్చుకునీ[1] నమ్మా! చిన్ని బిడ్డడు ॥పల్లవి॥
పుడ్డు కూర్చుకునీని[2] నోయమ్మ! నా బిడ్డ

1, 2 'ఉడ్డుగు గుచుకొను' అను క్రియాపదము యొక్క వ్యావహారికరూపములు
ఉడ్డుగుడుచు = ఊపిరి త్రిప్పలేక బాధపడు (చూ. ౩౮ పుట 82) 'ఉక్కిరిబిక్కిరి
యగు' అని భావము

డడ్డముగ చేతులొడ్డి నీళ్ల బోయు ॥దుడ్డు॥ ఉప ॥

తక్కక కన్నులు — తలను, పుణికె నొత్తి
ముక్కు చెక్కులు నొత్తి — మోమొంచి[1] లాలబోయు ॥దుడ్డు॥ 1

తొడలు మోకాళ్ల చే — తులు సాగదియ్యుచు
కడుపు నిమిరి మెల్ల — గానె లాలబోయు ॥దుడ్డు॥ 2

తరిగొండపుర నర — హరి వరమున నేటి
వరకు బుట్టిన బిడ్డ — వర్ధిల్లవలె నిప్పు ॥దుడ్డు॥ 3

వ అనిన విని నవ్వుచు చెలులు బిడ్డకు నీళ్లు బోసి, చేటనుంచి, కొలనుపూజించి[2] దేవళ్లకు మ్రొక్కి, తదనంతరంబున

ద్విపద ఆ యశోదాదేవి — కా చెలు లెల్ల
నాయకం[3] బొప్పగా — నడుము బిగించి
గట్టి కారపు గుట్టి — కల మ్రింగ నిచ్చి
గట్టిగా తల నంట — గా కొంగు గట్టి

---

1 'మోము వంచి' అని విభజనము ఇది వ్యావహారిక సంధిరూపము.

2 'కొలను పూజించుట' దేశీయమగు ఒక ఆచారము శిశువు జన్మించిన వెంటనే, బొడ్డు గోసిన అనంతరము 'మావి'ని ఒక మట్టి పాత్రలో నుంచి, ఇంటిముందు ప్రదేశమున నొక ప్రక్క చిన్న గోతిలో నుంతురు పిమ్మట మట్టితో గోతిని నింపి చదును చేసి, పైనొక బరువైన రాతి నుంచెదరు ఇట్లు 'మావి' ఉంచబడిన ఈ చోటునకే (స్నానార్థమైన) కొలను, కొల్లు — అని వ్యవహారము పుట్టిన నాటినుండి పురుటి రోజు వరకు శిశువుకు, పురుటినాడు జనయిత్రికిని ఈ 'కొల' నున్న చోటనే నీళ్లు పోయుదురు గనుక ఈ పేరు సార్థకము మంత్రసాని మూడు చిన్నరాళ్లను కొలనిబండకు ఆనించి, వాటిని పసుపు కుంకుమలతో అలంకరించును వీటినే కొలనుదేవతలు ('శీత'లు) అందురు వేపాకు, తొన్నలు, ప్రత్తిగింజలు — వీటిని కలియగలిపి, అక్షతలుగా కొలనిదేవతలపై వేయుచు మంత్రసాని పూజించును, ఆ దేవతలకు పప్పుబెల్లములు నివేదించి మ్రొక్కులిడును పిమ్మట ఆ పప్పుబెల్లములను చిన్నపిల్లలకు పంచును 'కొలను పూజించుట' యను మాటలో ఈ సంప్రదాయార్థ మంతయు ఇమిడియున్నది

3 నడికట్టుముడి

కావుబొట్టు[1], విభూతి — కాటుక బెట్టి
వేవేగ కాచుతో[2] — విడె మిచ్చి, సుతుని
తొలగక పుణుక నొ — త్తుచు నాముదంబు
తలనంటి, యట నుగ్గు — ద్రావించి, నల్ల
చుక్కలు నుదుటిపై — సొగసు చెక్కిళ్ల
తక్కక బెట్టి మో — దమున 'యశోద!
చన్నిమ్ము సుతునకు — సంప్రీతి' ననుచు
చెన్నొంద బిడ్డను — చేతి కిచ్చినను
పట్టిని చేతుల — బట్టి యెత్తికొని
నెట్టన చన్ను మ — న్నించి త్రావించి
ఆ యింతి తరిగొండ — హరి నాత్మ నుంచి
పాయక దేవళ్ల — బ్రార్థించె నిట్లు

యశోద ప్రార్థన

దర్బ్వ, ఆదితాళం

దేవళ్లార! నాబిడ్డను — కావు డిప్పుడూ ॥పల్లవి॥
మిమ్ము, సేవింపుచు నేను పూ — జించే నెప్పుడూ ॥దేవళ్లార॥ ఉ ప ॥

గొడ్డుమీరియుండి నే నీ — కొడుకున్ గంటినీ
నీని, దొడ్డవాని జేయుడు పొం—దూగా నంటినీ ॥దేవళ్లార॥ 1

ఆయువు నారోగ్య మియ్యు — డని యంటినీ
మిమ్ము, వేయి విధముల నేను — వేడే నంటినీ ॥దేవళ్లార॥ 2

తరిగొండ హరికి నీడు — దాసు డంటినీ
గాన, చిరముగ మీరందరు ర — క్షింపు డంటినీ ॥దేవళ్లార॥ 3

---

1 శిశువులకు రక్షగా నొసటిపై నుంచెడు నల్లని బొట్టు దీనినే 'కావిరిబొట్టు' అనియు నందురు (చూ శర పుట 173)

2. తాంబూలములో చేర్చెడు ఒక దినుసు

దర్వు, ఆదితాళం

చిచ్చోలా [ల్లా] చిచ్చోల్లా ||పల్లవి||

ముచ్చువగలతోను — ముద్దులు జూపేవు
నచ్చు [చూపులతోను] నీ — కనుగవ మోడ్చావు ||చిచ్చో|| 1

సోలుచు కనుమూసి — సొక్కినట్లున్నావు
నీలమేఘవర్ణ! — నిద్దుర జెందేవు ||చిచ్చో|| 2

శృంగారముగ కాళ్ల — చేతు లాడింపూచు
నుంగ నుంగ యని — యూరకె పోరేవు ||చిచ్చో|| 3

వరతరిగొండనార — సింహుడు నీలోన
నిరవుగ నున్నా — డింకేల పోరేవురా ? ||చిచ్చో|| 4

వ అని యిట్లు చెలులు జోలలు బాడుచుండి, రంత నందుం డట్టి పుత్ర జననంబు విని, యమునలో స్నానంబు జేసి, ధనధాన్యంబు లనేక బ్రాహ్మణులకు (ఇచ్చి) పుత్రోత్సవంబు జేసి, పురోహితునకు భూషణాంబరంబు లిచ్చి మ్రొక్కి యిట్లనుచున్నాడు

గీ ఓ పురోహిత! బహునాళ్ల కుర్వి మీద
నాకు పుత్రుడు బుట్టియున్నాడు, వాడు
జనన మొందిన దివస నక్షత్ర లగ్న
ముల ఫలంబులు జెప్పవె! ముదముతోడ

పురోహితుడు - జాతక ఫలము

వ అనిన విని పురోహితుం డిట్లనుచున్నాడు .
వినవోయి నందగోపకా !

శ్లో॥ సమయా వీక్షితా ఛాయా, నక్షత్రం నావలోకితం ।
పరోపదిష్టవేళాయాం, లిఖ్యతే జన్మపత్రికా ॥

యిషని జ్యోతిషమందు వుంచున్నది యీరాత్రి మోడము బట్టివున్నది పాదచ్ఛాయా వేయకూడదు నక్షత్రములున్ను కనిపించలేదు నీవు నన్ను అడిగిన ప్రశ్న లగ్నంబట్టి లెస్సగా విచారించి చెప్పసామూ నీ కుమారుడు వుదయించిన దినం శ్రావణ బహుళ అష్టమి రోహిణి నక్షత్రం రోహిణి మృగశిరార్ధం వృషభం కాగా, రాశి వృషభరాశి తత్గ్రహ గతులున్నూ, వీక్షణ విశేషములున్నూ లెస్సగా విచారిస్తిమి కాగా, నీ కుమారుడు జారుడౌ సున్నాడూ. చోరుడున్ను అవుసున్నాడూ చౌషష్టి విద్యలున్ను నీ కుమారునికి వస్సున్నవి యిదిగాకా బాల్యమందు విషగండం, శకటగండం, గాలిగండం, అజగర గండం, అగ్నిగండం, జలగండం, సర్పగండం, వృషభగండం, హయగండం, గజగండం వస్సున్నవి ఆ గండము లన్నిన్ని తప్పిపోస్సున్నావి నీ కొడుకు లోక [ప్రసిద్ధ] జారుడనిన్ని, చోరుడనిన్ని నిందె పొందుసూ వుంచున్నాడూ ఆ రోహిణి నక్షత్ర ఫలం యేమని అంటివైనా, అతని మేనమామకు గండం వస్సున్నది నీ కుమారుడు స్వస్థలం విడిచి పరస్థలం జేరుసున్నాడు బహుమంది పెండ్లాల పెండ్లాడుసున్నాడూ బహుమంది బిడ్డల గనుసున్నాడూ బహుమంది దుర్మార్గుల చంపుసున్నాడూ బహుమంది సన్మార్గుల రక్షిస్తున్నాడూ మహదైశ్వర్య సంపన్ను డౌసున్నాడూ

శ్లో॥ జననీ జన్మసౌఖ్యానాం, వర్ధనీ కులసంపదాం।
ఎదవీ పూర్వపుణ్యానాం, లిఖ్యతే జన్మపత్రికా॥

యిషనేని సిద్ధాంతం వుంచున్నది గనుక, జన్మ సౌఖ్యాలకున్ను, [కులసం]పద వర్ధమానం అయ్యేటందుకున్ను, పూర్వజన్మ పుణ్యవిశేషములు తెలియుటకున్ను మాకు తోచినట్లు లెస్సగా విచారించి చెప్పినాము

నేను పెద్ద బ్రాహ్మణ్ణి జటాంత స్వాధ్యాయినీ నాల్గు వేదములున్ను, ఆరు శాస్త్రములున్ను, పదునెనిమిది పురాణములున్ను, [చది]విన వాణ్ని బిడ్డలు గలవాణ్ని జ్యోతిషము లెస్సగా చదివినవాణ్ని కాగా, నేనే దానపాత్రుణ్ని ఆత్మస్తుతి, పరనిందా, ధనకాంక్ష లేని నావంటి మహానుభావునికి యేమి దానము చేసినా మీకు అనంతపుణ్యం వస్సున్నది నాకేగాని, తక్కిన భ్రష్టులకు యెవ్వరికి దానము [చేయరాదు] మాకు మూడు హస్తములు గలవు మూడు హస్తములతో ఆహవనియ్య, గార్హ

పత్య, దక్షిణాగ్నులనే [త్రేతాగ్నులున్ను మూడు హస్తములయందున్ను వుంచున్నవి కాగా, మా హస్తము దానపాత్రమై వుంచున్నది మేము మహా పవిత్రమైన వారము త్రికాలములయం[దున్నూ మీకు శుభములు గలుగుసూ]ండవలెనని ఆశీర్వాదం జేస్సూవుంచున్నాము

అనిన పురోహితునికి నందుండు గో భూ హిరణ్య దానంబులు మొదలైన షోడశ మహాదానంబులు జేసిన, పురోహితుండు దీవించి చనియె౼ నంత

ద్విపద నలువొప్ప నటమీద — నందగోపకుడు
నలరుచు పురుడు
[వరలెడు స]కలోత్స — వంబులతోను
నెరవేర్చి సుతుని మ — న్నింపుచునుండె

పూతన

అంతమీాదట కంసు — డాకాశమందు
వంతంబుతో శక్తి — పలికిన పలుకు
తలచి, భీతిని బొంద[1] — తను జంపువాడు
పొలుపొంద ధరణిపై — బుట్టినాడనుచు
జెప్పె గావున, చిన్ని — శిశువులనెల్ల
తెప్పున జంపిన — తెరలి యెందైన
గా కనుచు
తక్కు కచ్చుటికి పూ — తనను రప్పించి
'భూలోకమున నీవు — పొందుగా వెదకి
బాలుర జంపు మే — ర్పడ' నన్న, దనుజ
కామిని చనులలో — గరళంబు నుంచి
భూమిలో బుట్టిన — బుడుతల కెల్ల
చన్ను బాలనుచు వి — షము నిచ్చి చంపి
వన్నుగా నొకనాడు — బాలింతవలెను

1 భీతిని బొందునట్లుగా — అని యర్థము

వెర [వొప్ప సుం]దర — వేషంబు దాల్చి
యరుదుగా తరిగొండ — హరియైన కృష్ణ
దేవుడు పెరుగగా — దీపించు నంద
కావేళ వచ్చె న — త్యర్భులంబుగను

దర్వు, ఆదితాళం

భూతకి[1] వచ్చెనూ, ప్రాణ — ఘాతకి వచ్చెనూ ॥పల్లవి॥
మహా, పాతకాములాకు మూల — పాథేయామై పుట్టినట్టి ॥భూతకి॥
॥ఉ ప॥

పరగమా య[ల ప] న్నుకుంట — బాలకూాం వెదకుకుంట ॥భూతకి॥ 1
తన చన్నూాలు చేపెనంట — త్రాగే బిడ్డాడు లేడంట ॥భూతకి॥ 2
తరిగొండ నరహరి చేత — తా నీల్గుట తెలియులేక ॥భూతకి॥ 3

గీ ఇట్లు వచ్చిన పూతన యిందు నందు
చిన్ని బిడ్డల వెదకుచు, చిత్రగతుల
నాట్య మొనరింపుచును, నందనందనుండు
ఎవ్వలంచిు మేడలోపలికి బోయి

వ అందు కన్నులు మూసి యెవి యెరుంగని వాని చందంబున నిదురింపుచున్న చిన్నికృష్ణుని ఎట్టి యెత్తబోయిన, యశోద అడ్డంబు వచ్చి యిట్లను చున్నది

దర్వు*, ఆదితాళం

నా బిడ్డను బట్టను నీ వెవతెవు ? — నాతో దెలుపవె కొమ్మా !
[మరి], నాతో దెలుపవె కొమ్మా ! ॥పల్లవి॥

1 ఇది దుష్టయగు రక్కసికి పర్యాయముగ వాడబడు ప్రసిద్ధ వ్యావహారికరూపము శూర్పణఖను సైతము 'భూతకి' యని వ్యవహరించుట జానపదులలో కలదు

* ఇది సంవాదదరువు యశోదకు పూతనకు మధ్య నడచిన సంవాద మిందు గలదు.

నీబిడ్డడు నాబిడ్డ డనుచు బలు — నెనరున బట్టితివమ్మా!
బలు, నెనరున బట్టితివమ్మా! 1

నిద్దురబోయెడి బిడ్డను లేపను — నీకు పనేమే కొమ్మా?
మరి, నీకు పనేమే కొమ్మా? 2

బాలుడు ముద్దుగ నున్నా డందున — పాలిచ్చెద నో యమ్మా!
చను, బాలిచ్చెద నోయమ్మా! 3

నా బిడ్డకు నా పా[లున్నది] — నీ బిడ్డ కియ్యవే కొమ్మా!
పాల్, నీ బిడ్డ కియ్యవే కొమ్మా! 4

గొడ్డుపాలు బడియున్నది, త్రాగను — బిడ్డడు లేడోయమ్మా!
నాకు, బిడ్డడు లే డోయమ్మా! 5

బిడ్డలు బుట్టని గొడ్డుపాలు నా — బిడ్డకు వలదే కొమ్మా!
నా, బిడ్డకు వలదే కొమ్మా! 6

సంతానము కొరకే నే నితనికి — చను గుడిపించెదనమ్మా!
నే, చను గుడిపించెదనమ్మా! 7

చన్నిపుడే త్రాగెను వీ డక, నీ — చన్నిపు డొల్లడె కొమ్మా!
నీ, చన్నిపు డొల్లడె కొమ్మా! 8

ముద్దుల బాలుని తొడపై నిడుకొని — ముద్దాడెద నియవమ్మా!
వీని, ముద్దాడెద నియవమ్మా! 9

తరిగొండాధీశ్వరు తోడే వీని — తాకరాకవే కొమ్మా!
వీని, తాకరాకవే కొమ్మా! 10

వ అని యిట్లు యశోద [అడ్డం]బు వచ్చి వారింపుచున్న నిలువక, బలాత్కారంబున డింభకు నెత్తి తొడలపై నిడికొని, చుంచు దువ్వి చెక్కిళ్ల నిమిరి యిట్లనుచున్నది

ద్విపద ఓ చిన్ని బాలక! — ఓ ముద్దులయ్య!
నీ చెల్వమును జూడ — నేడు వింతయ్యె

కనుమూసి కుసిలింప[1] — కారణంబేమి ?
నను జూచి చిరునవ్వు — నవ్వరా తండ్రి !
సహజమో నీ తల్లి — చనుబాలకన్న
బహు మధురంబైన — పాలు నా పాలు
కావున ద్రావి శీ — ఘ్రంబుగా నిదుర
పోవచ్చునని తట్టి — బుడుతని లేపి
తరిగొండ నరహరిన్ — తన తొడ మీద
నిరవుగా నిడికొని — యుట్లని పలికె ;

దర్వు, ఆదితాళం

పాలు దాగరా ! నా కొడుకా ! — పాలు దాగరా ! ॥పల్లవి॥
నోరి, నీలవర్ణా ! నీకు బాగా — నిద్దుర వచ్చీనిగాని ॥పాలు దాగరా!॥ఉ ప ॥
నిన్ను గన్న తల్లిపాల — కన్న మధురమగుచు జేపె[2]
పన్నుగ నీ విపుడు పోర — వారక[3] తిన్నగ నొదిగి ॥పాలు॥ 1
కడుపు వాడియున్నదిరా ! — గళమంతా యెండె గదరా !
బుడుతడ ! నీ కరువు దీర — బొజ్జనిండ వూర వూర[4] ॥పాలు॥ 2
'తరిగొండ వాసుని తోడే ! — తాకవద్దు బిడ్డ' నని
పరగ బల్కిన మాయమ్మ — బాగ సంతోషించుగాని ॥పాలు॥ 3

ద్విపద అని యివ్విధంబున — నాదరింపుచును
తను లేపుచుండిన — దానని క్రూర
భావంబు దెలిసి లో — పల నవ్వికొనుచు
మెల్లనె కుసిలించి — మెలపుగా నొదిగి

---

1 కుసిలించు — అత్యన్తచే దుఃఖించు (చూ శ ర పుట 187)
2 'చేపెను' అనగా పాలు స్రవింప నారంభించెనని భావము (చూ శ,ర పుట 279).
3 'పోరుపెట్ట దొడగక' అని యర్థము
4 'ఊరగా, ఊరగా' అని యర్థము

సల్లలితుడు దాని — చను కబళించి
దాని ప్రాణములతో — దాని చన్బాలు
దానవాంతకుడైన — తరిగొండ నృహరి
బీర్బు[1]చునుండగా — పెడబొబ్బ లిడుచు
నోర్వలే కా యింతి — యిలికి యిట్లనియె

దర్వు, ఆదితాళం

విడువరా। చన్ను — విడువరా। ॥పల్లవి॥
వోరి, విడువరా। పిల్లల—పిడుగువంటి బిడ్డ। ॥విడువరా।॥ ఉప ॥
దయ్యమువలె బట్టి — త్రావేవు పాలన్ని
కుయ్యో మొర్రో। యింక — కుడువవద్దయ్యయ్యో। ॥విడు॥ 1
వడిగి[2] ప్రాణములన్ని — వాతికి[3] వచ్చెను
తడబడుచున్నది — తనువిప్పు డయ్యయ్యో। ॥విడు॥ 2
తరిగొండ నరహరి — దంష్ట్రల కన్నాను
బెరసిన వాడివి — పెదపులిం దయ్యయ్యో। ॥విడు॥ 3

వ అని యిట్లు పూతన యేడ్చుచుండగా కృష్ణుండు దాని ప్రాణంబులు చను బాలతో బీర్చిన, అది (వి) కృతరూపంబుగా నేల గూలిన, దా[ని రొ]మ్ము మీద నాట్లాడుచున్న, డింభకునికి కిసరు[4] దాకెనని కన్నీరు నింపుచున్న యశోద చేతికి చెలులు కృష్ణుని గొనిపోయి యిచ్చి యిట్లనుచున్నారు

---

1 'పీర్చు'కు వ్యావహారిక రూపము
2 వడుగు — కాంతి మాయు (చూ ఆంధ్రక్రియాస్వరూపమణిదీపిక, పుట 827)
3 'నోటిలోనికి' అని యర్థము
4 అంటుసోకుటవలన పసిబిడ్డలకు గలిగెడు దోషము (చూ శర పుట 177)

జంపె

కన్నీరు బెట్టుకువె — కామిని యశోద!
నీ, చిన్నారి కృష్ణునికి — శ్రీరామరక్షా 1

పన్నుగ నికమీద — భయమింపకయు లేదు
చిన్నారి కృష్ణునికి — శ్రీరామరక్షా 2

మన్నించు తరిగొండ — మనుజకేసరి దయను
చిన్నారి కృష్ణునికి — శ్రీరామరక్షా 3

వ అని యిట్లు చెలులు గోపెమ్మ నాదరించి కృష్ణునికి సర్వాంగరక్షణంబులు జేసి, రంత నందుండు వచ్చి వెరగుపడి పూతన శరీరంబునకు తగిన సంస్కారంబు జేయించె. నంత

శకటాసురుడు

ద్విపద కరకరి[1] నొకనాడు — కంసు పంపునను
నరభిఎంయున మించి — శకటాసురుండు
మురువొప్పగా గోష్ఠ — మున కేగివచ్చి
పారిపారి నందందు — పొంచుచునుండి
పనుల తొందరచేత — భామ యశోద
వనజాక్షు నొకదిక్కు — వైపుగా నునిచి
మరచియుండిన వేళ — మాయ రాక్షసుడు
తరిగొండ వారియైన — దందశూకాద్రి
వరుడైన కృష్ణుండు — వసియించియున్న
వరరత్న హేమ భా — స్వరమైన తనర్చు
భవనంబుపోనికి — బండి చందమున
జవమున బొరలి యా — శ్చర్యంబుగాను

1 కరకరి — క్రూరభావము (చూ శర పుట 152)

బాలుడెటు దన్నగలడు ? దబ్బరలుగాక
యనుచు నందుండు నెరగండె మనమునందు

ద్విపద అంతలోన యశోద — యచటికి వచ్చి
నంతోషమున సుతున్ — చంక నెత్తికొని
రయమున తా నంగ — రక్షలు జేసి
దయ [ను జూచు]చునుండె — తదనంతరమున

తృణావర్తుడు

ఒకనాడు శ్రీకృష్ణు — నొగి తొడమీద
రకముగా నిడుకొని — రాగిల్లి చాల
ముద్దాడు చున్న ని — మ్ముగ నద్రి పోఁది
తద్దయు బఱువైన — ధరియింపలేక
కుతలంబు మిదట — గూర్చుండబెట్టె,
నతిరయంబున కంసు — డంపగా నెగసి
వడిగొను [చును తృ] ణా — వర్తుండు మించి
సుడిగాలివలె వచ్చి — చుట్టి డింటకుని
తడయక గొంపోయె — తదనంతరమున
తడబడి యా యశో — దాదేవి లేచి
కొడుకును గానక — కూతలు బెట్టి
పడతుల నెల్లత — ప్పక పిల్చి పలికె,

క ఇచ్చట నుండిన బాలుని
చెచ్చెర సుడిగాలి వచ్చి చేకొని చనె, నే
నెచ్చట వెదకుదు ? నీ గతి
[నచ్చ]క నేనేమి సేతు నమ్మయలారా ?

దరువు

ఏమి సేతు నోయమ్మా ?
సుతు, నెక్కడ జూతు నోయమ్మా ? ॥పల్లవి॥

యిక్కడ నుండిన — చక్కని బిడ్డను
గ్రక్కున గొంపోయె — గాలిదయ్యము వచ్చి ॥ఏమిసేతు ?॥ 1

తొడమీదనే యుండి — దొడ్డగ బరువైన
పుడమిపై బెట్టితి — బుడుత డిచ్చోట నే ॥ఏమిసేతు ?॥ 2

ఉరగాద్రి పతియైన — తరిగొండ నరహరి
యిరవుగా నా బిడ్డ — నిచ్చితే మేలయ్యె[1] ॥ఏమిసేతు ?॥ 3

ద్విపద అని యశోదాదేవి — యారట పడగ
తను గొనిపోయిన — దైత్యు నీక్షించి
గోపబాలుడు వాని — కుత్తుక బట్టి
కోపంబుతో మహా — కుధరంబువాడ్కి
భారమై తోప న — ప్ప[వన దైత్యుం]డు
ఘోరునబడి నీల్గె — భూస్థలిమీద
నప్పుడు తరిగొండ — హరి దైత్యువీాద
నుప్పొంగి యాట్లాడు — చుండె నవ్వుచును

వ ఇట్లాట్లాడుచున్న కృష్ణుని చెలులు గొనిపోయి యశోద కిచ్చి అంగరక్షలు
జేసి రంత

గీ అర్భకుం డొక్కనాడు తా నావులించి
వదన గహ్వ[రమందున వ]నజ జాండ
ములను జూప, యశోద తా కలవరంబు
పడుచు నందున్న సతులతో బలికె నిట్లు

యశోద భ్రాంతి

ద్విపద ఈ వింత లేమమ్మ! — యీ చిన్ని బిడ్డ
డావులించిన వేళ — నా నోటిగుండ

1 ॥ మేలయ్యెను — మేలగును.

కడుపులో నేమేమొ — గనుపింప [సాగె]

పాలన్ని [యేరులై — పా] రుచు నుండె
నాహోన జాడ న — నంతంబు లగుచు
తలగక వెన్నము — ద్దల గుంపు లుండె
చెలగి యూసుతున క — చ్చిన పాలు, వెన్న
కొంచెకొంచెములైన — గొప్పలై పెరిగి
యించుకైనను హ — రించుట లేక
నాపట్టి కిట్లజీ — ర్ణంబు బుట్టించె
నీపాప డిత్తైన — నెటు వృద్ధి బొందు ?
[శ్రీపన్న] గాద్రిపై — చిరముగా వెలయు
నాపాలి తరిగొండ — నరహరి మీద
భారంబు వేసి పా — పని కేని వైద్య
మారూఢిగా జేతు — నమ్మయ్యలార ?

దరువు, ఆదితాళం

బాగా వాము వస వేంపాలి[1] — బటువు నల్లేరు గెణుపులు
వేగా కరుకైనా[2] జేసి త్రా — వింతమటరే! 1

కడుపులోని జున్ను, పాలు — కరిగి జారిపోవుటకు
బుడుతని కాముదమైన — బోతమటరే! 2

వెన్నముద్ద లరిగిపోవ — నన్నభేదియైన దెచ్చి
పిన్నవాని కిపుడు దిని — పింతమటరే! 3

కారపుంటలు మ్రింగించి ఈ కడుపు బిసికి, వేడినీళ్ళ
భోరున బోస్తుచుట్టూరు — బోతమటరే! 4

పన్నుగ శ్రీతరిగొండ — పతిమీద భారము వేసి
చిన్ని బుడుత కీ మందులు — చేతమటరే! 5

---

1 ఈ వ్యావహారిక రూపమునకు 'వేగించవలెను' అని యర్థము

2 కరుకు — మందు దినుసును వేడిచేసి నూరిన పొడి (చూర్ణము).

ద్విపద అనగ నందాఖ్య వృ — ద్ధాంగన బలికె
వినవె యశోద! యీ — వెరపేల నీకు?
పాలుపొంద నీ పట్టి — బొజ్జ లోపలను
జలజజాండంబు ల — సంఖ్యలు గలవు
గనుక, నా బ్రహ్మాండ — గణములయందు
ఘనతర దుగ్ధసా — గర పంక్తు లుండు
కరమొప్ప ధవళసు — కాంతుల నమరి
వరుస కైలాస ప — ర్వతములు నుండు
సుదతి! యీ కడుపులో — జూచిన పాలు
వదలని యా క్షీర — వార్ధులు గాని
చెలువొప్ప నీవు బో — సిన పాలు గావు
నెలత! యీ బొజ్జలో — నీవు జూచినవి
కొలదిమీరిన వెండి — కొండలు గాని
యలరుచు సుతుని నీ — వాట లాడించి
మొనసి యిచ్చిన వెన్న — ముద్దలు గావు
పెనుపొంద నీవేల — భీతి నొందెదవు?
వీడు బాలుడు గాడు — విష్ణుదేవుండు
చూడ చూడగ వీని — సొబగు గాన్పించు
నమ్మ! యీ తరిగొండ — వారికి వైద్యంబు
లిమ్మాడ్కి జేయుట — కెంతవారలము?
ఓయమ్మ! నీవూర — కుండు మటంచు
నా యశోదకు ధైర్య — మది జెప్పె నంత

గర్గుడు - నామకరణము

వ వసుదేవుని పంపున వ్రేపల్లెకు గర్గమహాముని వచ్చినం జూచి, యుచితాసనంబునందుంచి పూజించి, [యమ్ముని]కి నందుం డిట్లనుచున్నాడు

జంపె

ఓమహామౌనీంద్ర! — యో సత్కృపాసాంద్ర!
మా మంద కిపుడు స — మ్మతముగా మీరా 1

ఘనకృపను వచ్చినం — దున కృతార్థుఁడనైతి
ననఘ! కారణములే — కను పెద్దవారూ 2

కోరి మాయట్టి సం — సారుల గృహంబులకు
కారణం బే [దైన — కలుగకను] రారూ 3

వారు వచ్చిన శుభము — వచ్చు గావున, నిటకు
మీరు రాగా మాకు — మేలు దనరారూ 4

తరిగొండ నృహరి వర — తనయులగు బాలులకు
వరుతెన్న నామకర — ణము జేయు డిపుడూ 5

వ అని నందుండు పలికిన విని గర్గుండు సమ్మతించి యథావిధిగా నామకరణంబు సాంగంబు గావించి, మొదట రోహిణి కుమారుని జూచి యిట్లనుచున్నాడు

ద్విపద. కూరిమి విను నంద — గోపక! వేడ్క
నీ రోహిణీ పుత్రు — డిరవంద జనుల
రమియించు[1] గావున — రామాఖ్య నొనరు
కమనీయ గర్భ సం — కర్షణంబునను
నమర సంకర్షణుం — డను పేర నమరు
ప్రమద మొప్పగ మహా — బలశాలి గనుక
బలభద్రు డనుపేర — ప్రఖ్యాతిఁ బొందు
పొలుపొంద వినుము నీ — పుత్రుడు మున్ను
ధవళ లోహిత పీత — తనువులు దాల్చి
భువి మీద నిప్పుడు — పురుహూతనీల
కృష్ణ వర్ణుండౌచు — క్రీడించు కతన
కృష్ణాఖ్య నమరు మి — క్కిలి వసుదేవ
వరపుత్రు డౌటచే — వాసుదేవాఖ్య
కరమొప్పు, బహువర్ణ — కలిత రూపముల
నిరవందు గనుక న — నేక నామముల

1. 'ఆనందింపజేయును' అని తాత్పర్యార్థము.

మెరయునంచు (వ)చించి — మీర శ్రీ సుతుం
కరుణచే శోకాబ్ధి — గడతుం రీ ఘనుడు
సరవి నారాయణ — సముడని తెలుప
ననఘాత్ముడగు నందు — డానంద మొందె
చనియె గర్గుడు నిజ — స్థానంబునకును
వర తరిగొండ ని — వాసుడై శేష
గిరి వాసుడగు బాల — కృష్ణుండు, బలుడు
అచ్చట వెరుగగా — నా మందలోన
హెచ్చిన గోగణం — బిచ్చిన పాలు
పిండి, కమ్మగ గాచి — పేర బెట్టికొని
దండిగా ప్రొద్దున — దనరు వేడ్కలను

గోకులము - శ్రీకృష్ణుని దుడుకులు

దర్వు, మధ్యమావతి రాగం, ఆదితాళం

పెరుగూ జిలుకుదురు గొల్ల చెలులు
ప్రొద్దూ ప్రొద్దూన, పెరుగూ జిలుకుదురు గొల్లచెలులు ॥పల్లవి॥

కర కంకణములు — ఘలు ఘల్లన, ముం
గురు లల్లాడగ — సరభసముగ నిటు ॥పెరుగూ॥ ॥అ.ప.॥

చలువా చీర[లు] — నెళనెళ మనగా
పసిడి కాసె దా — బంటి రవికలు నిగనిగమనగా
కులుకుచు బెళుకుచు — కొప్పుల విరిసరు
లెలమిని గదలగ — నెంతో ముదమున ॥పెరుగూ॥ 1

నురుగూ లుప్పొంగి — పై పై నెగయూ
ఆలోని వెన్న, మెరుగూకవ్వముల — నిండా నొరయూ
పొరి పొరి కవ్వం — బులు కుడి యెడముల
నరుదుగ బిర బిర — దిరుగగ ముద్దియ్యలుచు ॥పెరుగూ॥ 2

తరిగొండ నారా — సింహుడైనా
శ్రీ వేంకటాద్రి, వరునీ బాడుచు — భక్తితోనా
మురువలరగ కుచ — ముల భారములకు
నరిమురి మధ్యము — లసియాడగ, తగ ||పెరుగగా|| 3

ద్విపద తరుణు లీ విధమున — తమ యిండ్లలోను
పెరుగు జిల్కెడివేళ — బిసరుహాక్షుండు
అచ్యుత నందరి — కన్ని రూపముల
హెచ్చి కన్పింపుచు — నింతుల జూచి
యెత్తు కొమ్మని చేతు — లెత్తుచు, నగుచు
నెత్తి ముద్దాడిన — హేలావతులకు
మరులు బుట్టింపుచు — మర్మస్థలంబు
లెరిగి యుంటుచు, నేమి — [యెరు] గని వాని
వలె నందు తరిగొండ — వాసు డా చెలుల
నలరించి వలికె నె — య్యమున నిట్లనుచు

దర్వు, ఆదితాళం

మీ యిండ్లా కిటు వొత్తినే! నే — మీ గుట్లన్ని జూత్తినే! 1
నా యెరా దయవుంతారా? యిక — నన్ను మీ రెత్తుకుంతారా? 2
బెల్లము, పండ్లు నిత్తారా? [మీ] — పెరుగంతా దాగిత్తారా? 3
వెన్నాముద్దా లిత్తారా? నా — వేరుకలన్ని జూత్తారా? 4
పాచాలు[1] దాగిత్తారా? మీ — పరుచూల నా కిత్తారా? 5
తరిగొండాలో వుంతానూ బి — ద్దాభా చానా గంతానూ 6

క ఆని ముద్దుమాట లాడుచు,
ననబో[డు]లు జూడ నందు నానావింతల్
దినదినమొప్పగ జూపుచు
వనిగొన నొకనాడు గొల్లవడుచుల కనియెన్[2],

---

1. 'పాలు' అని యర్థము. ఈ పద మీయర్థమున బాలకృష్ణుని పల్కులలో ఈ యక్షగానమున పెక్కుచోట్ల ప్రయోగింపబడియున్నది
2. 'గొల్లవడుచులకు + అనియెన్' అని విభజనము.

ద్విపద పరువులారా! జ్ఞాన — పత్తిరి నూరి
పొరి జేసి పాలలో — బోసి, రాయపొరి
చక్కెర[1] వేసి యి — చ్చట నందలమును
చక్కగా తరిగొండ — సామి కర్పించి
యందల మది దాగి — యానంద మెసగ
నెందెందు బోక నిం — దాత్తారుదామె ?

దరువు, ఆదితాళం

ఆవేశ మారుదామా ?[2] తల లూచుకుంతా
ఆవేశ మారుదామా ? ॥పల్లవి॥

ఆవేశ మారుతావుంతే — నపురు మన కన్నులకు
శ్రీవై కుంత మెదులుగాను — చెలగి కానవొత్తుందిప్పు
॥రావేశ మారుదామా ?॥ అ ప ॥

మీపెద్దవారు దూ | మాయ — మ్మతో పాల్లుమాతలు జెప్పి
యీపట్ల నన్ను గొత్తించే[3] — రిందు చద్దుచేయు కిపు ॥రావేశ॥ 1

జంతగా నందలము మూల — యింతిలో జేలి యచ్చోత
కంతకుల కెప్పాలికి — కనుపరకుంద దాక్కొని ॥యావేశ॥ 2

వెలగి తరిగొండ నర — చిమ్మచ్చామి పొతలన్ని
పలువారు చొగచుగాను — పాలుకుంత, నాలుకుంత ॥ఆవేశ॥ 3

క అని జ్ఞానపత్రి[4] చూర్ణం
బును, శర్కర, పాలు గరిపి పూబోణులకున్
వనరుహనేత్రుడు ద్రావిం
చిన ద్రావుచు చెలులు లేచి చెలువము మీరన్

---

1 రాయపురిలో తయారగుచుండిన నాణ్యమగు చక్కెర దీనికి నేడు 'బూరాచక్కెర' యని వ్యవహారము
2 'శివమెత్తినట్లు ఒళ్లు మరచి ఆడుట' అని యర్థము
3. 'కొట్టించెరనుమా !' అని ముందుజాగ్రత్తతో గూడిన హెచ్చరిక.
4. గంజాయి.

వ అప్పుడు శరీరంబులు మరచి వారు తమలో [ధామి] ట్లనుచున్నారు

దర్వు

నే నెవరే ? మరి — నే నెవరే ? ॥పల్లవి॥
నానా వింతలు — మానక చూచితి
నే నెవరే ? మరి — నే నెవరే ? ॥ అ ప ॥
వొళ్ళు దెలియ-తే — దుండే దెప్పటనే ? ॥నే నెవరే ? ॥ 1
ఆకాశంబున — కరిగేట్లున్నది ॥నే నెవరే ? ॥ 2
తరిగొండ నృకే — సరివలె నైతిని ॥నే నెవరె ? ॥ 3

గీ ఏమె వే [మి] వ్వ డంటి మో యింతులార ?
నే మని [నదే] మి చెప్పరె మెలతలార ?
వింటి నవియేమొ తెలియరె వెలదులార ?
తెలివి యుల్లైనదేమకో తెరవలార ?

దర్వు, ఆదితాళం

ఇదిగోనే వైకుంఠమూ — హెచ్చిందే వైకుంఠమూ 1
అదిగోనే కైలాసమూ — హరుడున్న నివాసమూ 2
స్వర్గలోక మదిగోనే ! — సత్యలోక మదిగోనే ! 3
వీడుగోనే ! యజుడూ — వాడుగోనే ! రుద్రుడూ 4
తరిగొండ నృసింహుడూ — తాండవమాడుచున్నాడూ 5

వ అని యెగిరెగిరి గంతులు వేయుచు, వికావిక నవ్వుచు వీధి వీధి పరువులు బారుచున్నం జూచి, వికావిక నవ్వి కృష్ణుం డిట్లనుచున్నాడు

దర్వు (జావిడి), ఆదితాళం

చింగు చింగూన దాటూచు — చీరాలు విరిచివేచి
బంగిబాయి తొత్తులార ! — పలువెత్తాకురే ! 1

మీా పెద్దవాండ్లా జూచితె — మిమ్ము బత్తి కొత్తుతాలు
నా పెద్దవాండ్లిది వింతె — నన్నా దిరతారా 2

తరిగొండా మాచామితోరె ! — పురకావద్దిరాకు వొచ్చి
పరగా మూలయింతిలోనె — పాచుకుందారే [1] 3

క. అని పడుచుం దోడ్కొని చని
మన మలరగ నొక్కమూలమందిరమున జే
ర్చిన, మేనులు దెలియక నం
దానరగ నిర్వాణులగుచు నుర్వీస్థలిపై

గీ. నిదుర బోవుచునుండగా నెలవర్లు
డచ్చటికి వెన్నముద్దలు దెచ్చి దేహ
ములను హత్తించి, ఎల్లల మొనసి చుట్టు
విడిచి, యిల్లిల్లు జొరబడి వెన్నుడంత

వ దధిక్షీర నవనీతంబులు మెక్కి, కొల్లబెట్టి కుండలు బగులగొట్టి, బహు విచిత్రంబులైన దుడుకులు జేయుచున్న, గోపసతులు కృష్ణునితో నిట్లను చున్నారు

దరువు, ఆదితాళం

యాలా చట్లంచిచితివి గోపాలా ?
శాల, గోలాతో కొట్టేమూరా గోపాలా ! 1

మాయిండ్ల కింక రాకు గోపాలా !
యిది, మీా యమ్మాతో జెప్పేమూ గోపాలా ! 2

తరిగొండా హరితోడే గోపాలా !
నిన్ను, తరిమీ కొట్టకపోము గోపాలా ! 3

వ అని బెదిరించిన, కృష్ణుండు వారితో నిట్లనుచున్నాడు

---

1 'పరుండుదము రండు' అని యర్థము ' పచ్చుకొను' అను శబ్దపల్లవము దీనికి మూలము ఇది 'పడుత్తుక్కో' అను తమిళ పదమును పోలినది

2 ఈ శబ్దమునకు 'దిగంబరులు' అను అర్థము వ్యవహారములో (చిత్తూరు మండలమున) గలదు

దర్వు, ఆదితాళం

మాయమ్మాతో జెప్పతారతె ?
ఓ తొత్తులారా ! మాయమ్మాతో జెప్పతారతే ? ॥పల్లవి॥
మీ యిండ్లాకు నె వొత్తేను — మీ చొమ్మెంతా బోయెను ?
॥మా యమ్మాతో జెప్పతారతే?॥ ॥ఉప॥

కొత్తా నత్తా రత్తైతె మీ — గుత్తూలన్ని బైలుజేసి
రత్తూబెత్తి మీ యిండ్లాలో — రాయదొంగనై వుంతాను
॥మా యమ్మాతో॥ 1

దెమ్మాల[1] కెల్లానూ మొదటి — దెమ్మానాని వాకు వెన్న
కొమ్మాని పెట్టక నంతా — గోరాదెమ్మాల[2] కొప్పించి
॥మా యమ్మాతో॥ 2

తరిగొందా దెమ్మా నైనా నా — దాచ్చిన్యాము లేదంతారు
నొరచే మీ గోడదేవళ్ల — నీదానే వుమ్మేశిపోతా
॥మా యమ్మాతో॥ 3

ద్విపద అని వాళ్ళ కల్లోల — నుచ్చట జేసి
పనిబూని వేల్పుల — పైన తా నుమిసి
దుడుకు లెన్నో చేసి — దుడదుడ నురికి
తడయక కృష్ణుండు — తనతల్లి చెంత
జేరి యుండగ, గొల్ల — చెలులెల్ల గూడ
యూరకే శ్రీకృష్ణు — నుప్పతింపుచును[3]

---

1 దేవమ్మలు — దేమ్మలు — దేమ్మాలు — దెమ్మాలు — ఇది దీని రూప నిష్పత్తి క్రమము 'దేవమ్మలు' అనగా స్త్రీ దేవతలని శబ్దార్థము గొల్లవారు తమ యిండ్లయందొక గోడపై గంధము, పసుపు, కుంకుమల బొట్లతో గుండ్రని దేవతాకృతులను చిత్రించుకొని యుందురు ఆ దేవతాకృతులకు 'దేవమ్మ'లని, 'దేవు'ళ్లని, ఆ గోడకు 'దేవమ్మల గోడ' లేదా 'దేవుళ్ల గోడ' అని వ్యవహారము 'దేవమ్మలు' అనునది మహతీవాచకమేయైనను, అది సమస్త దేవతలకు సూచకముగా వాడబడుచుండును
2 'గోడదేవమ్మలకు' అని యర్థము
3 'కృష్ణునితనముచేత ఆడిపోసుకొను' అని యర్థము (చూ శ ర పుట 92).

అడర పిల్లలకు దే — హముల నొప్పించి
పడి తెల్వి లేకున్న — పడుచుల జూచి
గొబ్బున నాపిల్ల — కున్నల దో
తబ్బిబ్బుపడి తట్టి — తట్టి బిడ్డలను
కుదురుగా తామెత్తి — కూర్చుండ బెట్టి
'యిది యేమి వచ్చె ? మా — కెరిగింపు' డనిన
నిడిబడి నవ్వుచు — వెక్కిరింపుచును
పడుచు లందరు తడ — బడి తరిగొండ
హరిని బెంకొని యాట — లాడి సోలుచును
పరగ తల్లుల జూచి — పలికి రిట్లనుచు

ఆ.వె. పొసగ కృష్ణు డేమొ పాడిదెచ్చి పాలలో
తాను గలిపి మాకు ద్రావ నిచ్చె
నందుమీద మేను లెందుండు నెరుగరా
దెవరు నేము ? మీర లెవ్వరమ్మ ?

వ. అని పలికి(న) పడుచులకు బలాత్కారంబుగాచే లంబులు గట్టి, యిలు
వెడలనియ్యక వాకిండ్లు బిగించికట్టి తమలో దామిట్లనుచున్నారు

దరువు (జావిడి), ఆదితాళం

చిన్నావాడనుచు ముద్దు — జేసి గోపిదేవీసుతుని
మున్నా లాలించినది మనకు — మోసమాయెనే । 1
వెన్నా మెక్కి, పాలుపెరుగు — పన్నుగ త్రావి, కుండ
లన్ని పగలగొట్టె నేడా — చిన్ని బిడ్డడే । 2
యీ పడుచులాకు మందు — లేమి బెట్టి పోయినాడా ?
లేపినా బిడ్డా లిదేమె — లేవకున్నారే ? 3
యిప్పు డెంతాలేదనీ[1] యీ — తప్పుగాచి యుండరాదు
తెప్పనా గోపెమ్మా కిది — జెప్పివత్తామే । 4
తరిగొండా నారసింహుడు — తానని దేవళ్లమీద
నెరుగ కుమ్మేసుటాకు[2] స — హింతూ రటరే ? 5

---

1 'ఎంతో లేదు' అనగా 'ఎక్కువగాలేద' అని యర్థము

2 'ఉమ్మివేయుట'కు మాండలిక రూపము

గోపికల ఫిర్యాదు

ద్విపద అని గోపభామలు — నందరు బోయి
మొనసి యశోద ని — మ్ముగ జూచి యనిరి
ఈ పాప మేమమ్మ ? — యింతి గోపెమ్మ !
పాపడే ననుచు నీ — బాలుని మేము
ముద్దాడుచుంటిమి — మొనసి యిన్నాళ్లు
పద్దుతో దుడుకు ల — పారంబుగాను
తొడరి చేసినను నీ — తో జెప్పలేక
నడరార[1] నెంతలే — దనుచుంటి మిపుడు
మాకే యసాధ్యుడై — మాపాలు పెరుగు
వీకతో త్రావె — వెన్నంత మెక్కె
పరగ కుండలనెల్ల — పగుల నడంచె
సొరిదిగా మాపడు — చుల కేమొ మందు
పావనమ్మైనట్టి — పాలలో గలిపి
త్రావించినాడట ! — దానిచే వారు
సర్వంబు మరచి వ — స్త్రముల వర్జించి
నిర్వాణులై నేల — నిద్రింప జూచి
తగ వెన్నముద్ద లం — దరి శరీరముల
బెగడు నొందక మెత్తి — పిల్లి కున్నలను
వారిమీదికి దోలి — వచ్చినా డిటకు
మీరి పిల్లులు వారి — మేనుల నిండ
తిరిగియాడుచు వెన్న — దినుచున్నగాని
యెరుగరు దేహంబు — లీ వేళకైన
పెనుపొంద నీ బిడ్డ — బెట్టిన మందు
కనువంద విరుగుడే — మది నీవు దెల్పు

---

1 'అడరు + ఆరన్' అని విభజనము అడరు = ఒప్పు (చూ సూ రా ఆం నిఘంటువు, ప్రథమ సంపుటము, పుట 108)
'ఒప్పారగా' అని యర్థము

తరిగొండ హరియైన — తనకు వెన్నంత
విరివి నియ్యక గోడ — వేల్పుల కిచట
పెనుపొంద గారల — త్రెంచితి రనుచు
పనిబూని వేల్పుల — పైన తా నుమిసె
నిపుడు ప్రాయశ్చిత్త — మేమి జేయుదుము ?
నిపుణతతో దెల్పు — నీవు గోపెమ్మ ।

వ అనిన విని యశోద యిట్లనుచున్నది

జంపె

నాబిడ్డ ఓంటె యు — న్నాడు, మందులు దెచ్చి
యే బుడుత డటు వారి — కిచ్చినాడమ్మా ? 1
కడగి వేగమె యెర్ర — గడ్డల రసము, చల్ల
పడుచులకు ద్రావించ — బ్రదికించరమ్మా । 2
పనిబూని వేల్పుల — పై నెవ్వ డుమిసెనో
మొనసి గంజరము[1] ని — వుమ్మగ జల్లరమ్మా । 3
పాల గోడలు గడిగి — సోలి గంధపు బొట్లు
పూలతో హత్తించి — పూజించరమ్మా । 4
మీపాలు ద్రాగుటకు — మీవెన్నలను దినుట
కీ పాపనికి వుట్టు — లెట్లందునమ్మా ? 5
అలర మా తరిగొండ — వారి సాక్షిగానె మది
తెలియకను మీరుప్ప — తించవలదమ్మా । 6

ద్విపద అన విని కాంత లి — ట్లనిరి గోపెమ్మ ।
వినుము మాపుట్టులు — నీ దండగలదె ?
యని యంటి వది నిజ — మగు గాని, వీడు
మునిమురుచ్చువలె వచ్చి — మొనసి చేతులకు
వుట్టు లందకయున్న — నుపమగా రోళ్ళ

---

1 గోమూత్రము ఈ యర్థమున 'గంజర' మను పదము ఈ నాడును చిత్తూరు మండల మున వ్యవహారములో నున్నది

నుట్ల క్రిందికి — నూకించి త్రోసి
యా రోళ్లమీద తా — నవలీల నెక్కి
భోరున వెన్న తె — ప్పున మెక్కి, పాలు
ద్రావి కుండలనెల్ల — ధరణిపై గొట్టు
నా విధ మెరిగి యే — మన నోరురాక
యూరకే లాలింపు — చుంటి మిన్నాళ్లు
నేరుపుతో పీడు — నేడు వారింటి
తలుపు మెల్లనె తీసి — తా లోని కరిగి
వలనుగా నూచిన్న — వాండ్లకు తనకు
వుట్టి యందకయున్న — నొకగంప దెచ్చి
వుట్టి క్రిందికి ద్రోసి — యుపమగా గంప
పైన పీటలు బేర్చి — బాలుని దాని
పైనిల్చి తా వాని — పై నెక్కి, మీరి
కుండలో చేబెట్ట — గూడక పాల
కుండ రంధ్రము జేసి — గునిసి వాయూర
బట్టి త్రావుచు జొక్కి — పరవశత్వమున
గట్టిగా మొలనున్న — మంట వాయింప
గుట్టుగా పొంచి యా — కోమలి బోయి
పట్టబోయిన దాని — పై బడి దుమికి
కట్టల్క తో పాలు — కనులలో నుమిసి
కొట్టి, గట్టిగ దాని — కుచముల ఎచ్చి
యుచ్చటజేరి యే — మెరుగని గతిని
ముచ్చట జేసీని — ముచ్చు చూపులను
తరిగొండహరి యింత — దంటతనంబు
నెరవాదియై చాల — నేర్చినాడమ్మ!

వ అనిన విని యశోద గోపకాంతలతో నిట్లనుచున్నది

ఆ వె. నన్ను గన్న తండ్రి నిన్ని చందముల పీ
రుపుతింపవలవ దుద్దవిడిని[1]

1 'ఒక్కమ్మడిగా' అని యర్థము

మీరు పల్కినట్టి మెండుపనుల్ సేయ
బాలు డేగునటరే? భామలార!

వ అనిన విని గోపాంగన లిట్లనుచున్నారు

దరువు

బాలుడా? వీడూ బాలుడా? ॥పల్లవి॥

తేమాల గొనితెచ్చి — తెరవలా తొడలలో
నేలాగో గరిపించి — యెగురులాడించును ॥బాలుడా?॥అ.ప॥

సోడిమిగా స్త్రీలు — పురుషులాయి జతగూడి
వేడూక నుండిన — వేళ నక్కడ జేరి
వాడి జేయుచు పెద్ద — కోడే పాముల విసరి
యూడా వారల నడుమ — నవలీలగా నీచు ॥బాలుడా?॥ 1

చాలా నింద్రపుహేంద్ర — జాలాములను నేర్చి
బాలామణుల నెల్ల — లాలించి రతికేని
మేలిమిగా నత్ప — లీలాల జూపుచు
చీలల్లా![1] సిగ్గాలు — జెరుచుచుండును వీడు ॥బాలుడా?॥ 2

తరిగొండహరిని న — న్నెరుగిరా? యని వచ్చి
త్వరగా మాయిండ్లలో — జొరబాడి, పెద్దవాం
డ్లరసీ దించగలేని — బరువు కుండలు దెచ్చి
వెరువకా వెన్నంత — వేవేగ దినివచ్చు ॥బాలుడా?॥ 3

ద్విపద మరి యదియును గాక — వ్రూ పొరుగింటి
తరుణి మజ్జిగ చిల్కు — తరి గిని పోయి
వెనుక నుండగ, నది — వెన్నదీయుటకు
ఎనిబాని వంగగా — భళి! భళి! యనుచు

1 ఇది పెవగింతను సూచించెడి ధ్వన్యనుకరణశబ్దము

ఎగపోగానుముల జేయు — మల్లాడి దాని
దిగువటు బడద్రోసి — తినివచ్చె వెన్న,
కామిని యదిపూర్ణ — గర్భిణి దాని
పై మించిపడి యల్ల — పనికె నా జారగ
'చూలాల నన్నంట — జూడకు' మనిన
'బాలుడ నేను త — త్పద్ధతి యెరుగ,
చూ లెట్లు లైతివి ? — సూచింపు' మనుచు
కేలచే గరగించి — కెమ్మోవి గరచి
మాయమాటల బలు — మచ్చిక చేసి
పోయినా డిట్టి యు — ద్వృత మెందు గలదె ?
తరిగొండ హరియైన — దండశాకాద్రి
వరుడు మెచ్చునె యిట్టి — వగలు చేసినను ?

(వ అనిన విని యశోద వారితో నిట్లనుచున్నది)

ద్వి. ఇంతులార ! కృష్ణు నీ రీతి నిందించి
పలుకదగునె మీకు భయములేక ?
ఆటలాడు బుడుత డటకు వచ్చిన, వాని
తప్పుగాచి మీరు తాళుకోరె !

(వ అనగా విని గోపిక లిట్లు పల్కుచున్నారు)

దర్వు, రేగుప్తిరాగం

తరుణిరో ! మే మెట్లు — తాళుదుమమ్మా ?
యెట్లు తాళుదుమమ్మా ?
తామరసాక్షున కిది — తగునటే వోయమ్మా ? ॥పల్లవి॥

మురియూచు మురియూచు వచ్చి — మోహాంధకారమున హెచ్చి
పరగా మాగుట్లన్ని కృష్ణుడు — బట్టబయల్గా జేసి వచ్చె ॥తరుణిరో॥ఉ ప॥

సుదతిరో! చిన్నివాండ్ల — చూచినామమ్మా!
వేము చూచినామమ్మా!
యిదిగో! యింతా పుత్రాతుని — యెందూ గానమమ్మా?
మదమత్తుడై వీడు నేడు — మంద కరిగిన నాజోడు
ముదిత నేరినాడే! — ముచ్చువాడే! మోసకాడే! ॥తరుణిరో!॥ 1

మనువు బొయ్యెడి చిన్ని — మగువాల సొక్కించి
మనసిజాని కేళి దేల్చి — మర్మము భేదించి
వెనకసారి యాచందమ్ము,జనులు — వినవీన చాటించి
మనువు జెరిచినాడే! — మహిమవాడే! మచ్చరీడే! ॥తరుణిరో!॥ 2

నలినాక్షి! తరిగొండ — నారసింహుడైతే
కొలువుండి పూచే (మొక్కించు — కోవాలె దొరైతే
తులువాతనమున నింత — దొమ్మి జేసితే మాకెంత
యెలమి గలుగునమ్మా? — యేమె కొమ్మా? యెట్లనమ్మా?
॥తరుణిరో!॥ 3

ఆ వె గంప బోర్లవేసి, ఘనపీఠములు పైన
బర్చి,[1] దానిమీద పిన్నవాని
నిలిపి, వానిమీద నెరి నెక్కి యుట్లంది
పాలు(దావు వీడు బాలుడటవె?

వ ఆనిన విని యశోద నవ్వి కృష్ణునితో నిట్లనుచున్నది

జంపె*

వంచించి నన్ను లమ — రించి బుడుతనిపీద
మించి యెక్కినది నిజ — మేనటర కృష్ణా? 1

---

1 బెట్టి — అని యుండిన యతిభంగము కాకుండెడిది

* ఇందు యశోదాకృష్ణుల సంవాదము కలదు

పిలందలును వొత్తి — సోటు బుత్తించి యిప్పు
రూలికె జెప్పచు — న్నాలు గోపెమ్మా ! 2

దాని పాలే త్రావి — దాని కన్నులనింఢ
పూని యుమిసినది నిజ — మేనటర కృష్ణా ? 3

సలివితో తలిగొంద — చామితోరే ! వీటు
పలగ జెప్పినవి ద — బ్బలవె గోపెమ్మా ! 4

వ అని పలికిన బుడుత నెత్తి ముద్దాడి, యశోద గోపికలతో నిట్లనుచున్నది

ఆ వె నవ్వు లంతెగాని నాబొజ్జకందవా
దిన్నిపనులు జేయ నెరుగునటరె ?
విూర లుప్పతించ కూరకె, నాబిడ్డ
తప్పులన్నిగాచి తాళుకోరె !

(వ అనిన విని గోపవనితలు యశోదతో నిట్లనుచున్నారు)

దరువు, కేదారగౌళరాగం

ఎట్లు తాళుదుమో యమ్మా ? యశోదమ్మ !
(మే), మెట్లు తాళుదుమో యమ్మా ? ॥పల్లవి॥

యెట్ల తాళుదుమమ్మ ? మ — మ్మేమేమొ జేసి యీ
పట్ల గోపాలుడు — బలుదుండగీడయితే ॥ఎట్ల॥ఉ ప ॥

జలక మాడుచు నొక్క — జవరా లుండుట జూచి
చలమూన నచటికి — జని, గునియుచు దాని
విలసితాకృతి మెచ్చెనే ! నా భార్య వీ — వే నని వ్రాకుచ్చెనే ! మెల్లగా దాని
కలసే పనికి జొచ్చెనే ! అట కోపింప — గా కుచముల వ్రచ్చెనే ! యశోద !
॥ఎట॥ 1

ఆట్లాడవచ్చి మా — వుట్లపై కెగ్రబ్రాకి
చట్లలోపలి వెన్న — సంతోషమున మెక్కి

చట్లుండ పడవేసెనే। మా పడుచూల — జతగూడే నని డాసెనే
పూరకే వారి
గుట్టు బయలు జేసెనే। యిదే నుంటె — కొట్లాటలకు దీసెనే। యశోద।
॥ఎట్ల॥ 2

తరిగొండ నరహరి — తను జూడగా నూరి
తరుణాళ లట్టుట — తగదింక నిచ్చోట
దొరయై [యుండవున] వమ్మా। యిప్పుడు జేసే — దుడుకులు
సరిపోవమ్మా।
నీ కొడుకుకు
నరబుద్ధి నేర్పవమ్మా। మాతో నీవు — వాదింపవలదమ్మా। యశోద।
॥ఎట్ల॥ 3

ద్విపద ఎంనాగ వినవమ్మ। — యిది యొక వింత
తలకొన్న వేడ్కతో — దంపతుల్ గూడి
నిదురింపుచుండగా — నిన్నటి రాత్రి
పదరుచు దొడ్డిలో — పసుల నన్నిటిని
పైరులపై దోలి — పసు లార్పటింప
వారించుటకు మగ — వా డందు జనగ
తానింటిలో జేరి — తత్పతిరీతి
మీనాంకకేళి కా — మినితోడ బెనగి
యుట్కు వెల్వడ, నాల — నెల్ల మరల్చి
వల్లభు డచటికి — వచ్చిన, దాను
వానికి గనుపడి — వంచించి యురికె
నానాతి జారిణే — యని వాడు దిట్టె
వరతరిగొండ ని—వాసు డిట్లైన
నిరవుగా నిచట మే — మెట్లోర్తుమమ్మ ?

వ అనిన విని యశోద కృష్ణునితో నిట్లనుచున్నది

దర్వు,* ఆదితాళం

ఆ యింటికి చీకటిలో నీ వెటు — పోయినావురా కృష్ణా ?
 నీ, వెటు పోయినావురా కృష్ణా ? 1

వోయబ్బా ! చీకటిలో నే — బోవుదునటవే గోపెమ్మా ?
 నే, బోవుదునటవే గోపెమ్మా ? 2

ఆ యింటిల్లాలిని గూడితివట ! — యది యేమిర శ్రీకృష్ణా ?
 మరి, యది యేమిర శ్రీకృష్ణా ? 3

ఆ యింతిల్లాలిని గూరుతు పే[1] — రది యెత్తనె గోపెమ్మా ?
 మరి, అది యెత్తనె గోపెమ్మా ? 4

పేలిమి పైరులపై పొరుగావుల — తోలితివటరా కృష్ణా ?
 నీవు, తోలితివటరా కృష్ణా ? 5

వోలల్లా ! తరిగొంద చామితో — రుత్తమాత గోపెమ్మా !
 యిది, పుత్తమాత గోపెమ్మా ! 6

వ అనిన విని యశోద గోపికలతో నిట్లనుచున్నది

ద్విపద ఓ యమ్మలార ! యీ — పుత్త నిందలను
నాయన్నపై గట్ట — న్యాయంబుగాదు
నెలవుగా మాట్లాడ — నేరని బిడ్డ
బలవంతుడై యింత — పని జేయగలడె ?
పొరి చీకటిని జూచి — బూచని చాల
వెరచు నా బిడ్డడు — వింతగా రాత్రి
సమయమం దచటి కే — ఛందాన వచ్చు ?
భ్రమయక పశువుల — బట్టి తానెట్ల
పలువుల వదిలించి — పైరులమీద
నులుకక నెటుదోలు — మత్సాహ మెసగ ?

---

* ఇది సంవాద దరువు యశోదాకృష్ణుల సంవాద మిందు కూర్పబడినది

1 'కూరుతు పేరు'నకు వ్యావహారిక రూపము. 'కూర్చెడు దండ' అని యర్థము.

నా యింటి మగవాని — నవల జోనిచ్చి
యా యింటి యిల్లాలి — నపుడెట్ల గూడు ?
నిట్టి ముద్దుల పాప — డెందైన సతుల
బట్ట నేర్చునె ? వట్టి — పాపంబు గాక
జవ్వనులార ! మీ — సటమాట[1] విన్న
నవ్వడె తరిగొండ — నరమృగేశ్వరుడు ?
పోరి మ మ్మారడి — బొందింప వలదు
పోరె మీ యిండ్లకు — పూబోణులార !

(వ ఆనిన విని గోపకాంత లిట్లనుచున్నారు)

గీ అమ్మ గోపెమ్మ ! మామాటలన్ని నీవు
కల్లలంటివి, మంచిదిగాని, మేము
పోయెదము, నీవు కొడుకును మాయెడలకు
పరువు బారుచు రానీక[2] భద్రమింక

వ అని పలికి గోపకాంతలు తమ యిండ్లకు జేరి, రంత కృష్ణుండు యశోద చెంత వుండినట్లె వుండి గోపకాంతల యిండ్లకు బోయి అనేకంబులైన దుడుకులు జేసి, తనయాడు గోపకన్యలతో నిట్లనుచున్నాడు

దర్వు. ఆటతాళం

చిత్తబత్తికాయ — చేతగాం నారుచు
నాత్తారుదామె — అబ్బాచ్చులారా ![3] 1
కూచుంది గురుగూరు — గుంతమూరుచు, తల
లూచుదామా — వో చెలులారా ! 2

---

1 కపటపు మాట (మా శ ర. పుట 772)
2 'రానీకు' — అనుటకు వ్యావహారిక రూపము
3. 'అబ్బాక్కులారా !' — అను సంబోధనకు బాలభాష.

పత్యాగ తరిగొంద — పతి జార మీా రొమ్ము
లొత్యాదునా — నో చేరెలారా! 3

ద్విపద పెద్దవాం డొత్యారు — పెరటింటిలోను
చద్దు జాయక మీాల — జతగూరుకొని
ఆరుమొగుండాత — లాత్యారుదాను ?
మీారు నా పెందాలు — మీాకల్ల పనుల
నేరుపుచుంతాను — నే మీా మగరను
తరిగొందహరితోరె! — దాగిపోవద్దు
పెరిమెతో మిము ముద్దు — బెతు కుంతానె

దర్వు, ఆటతాళం

పరుచులారా! రారె — పండ్ల [గోయు] దాముా 1
ఉుక్కరక్కర బొమ్మ — రిందు గరదాముా 2
ము ద్యాగ చంచార — ములను జేతాముా 3
తరుచుగ ముద్దుబి — ద్దలను గందాముా 4
తరిగొందహరి పేరు — తగ బెత్తుదాముా 5

ద్విపద. అని చిన్నికన్నెల — నాదరింపుచును
మనసిజ కేళి స — మ్మతిని దేల్చుచును
పనిబూని యువతుల — బట్టి నవ్వుచున్న
చెనకి గారడములు[1] — జేసి చొక్కుచును
ఒక యింటిలో నాడి — యొక యింట బాడి
యొక యింటిలో నవ్వి — యొక యింట దిట్టి
యొక యింట మృగఘోష — మొనరింపుచుండి
యొక యింట పక్షి పుం — జోక్తుల దనరి

1 ఇది 'గారుడ' శబ్దము యొక్క వికృతి 'మాయ, కపటము' — అను అర్థములలో విధి రూఢి గాంచియున్నది 'గారడి' యను పదము దీనినుండి యేర్పడినదే.

పిల్ల చిల్లాడి[1] — భావుల గూడి
చేలంబులను జించి — చెలరేగి మించి
వెన్నముద్దలు మెక్కి — వేడ్కతో జొక్కి
వన్నుగా చట్లన్ని — పగుల నడంచి
లోగక హల్లక — ల్లోలంబు జేసి
యా గొల్ల గరితం — యందొక్కదాని
బట్టిన నది భయం — పడి తన యత్త
నట్టట్టు జానుగుచు — నపు డిట్లు బిలిచె

దర్వు, పంతువరాళి రాగం, ఆటతాళం

ఓ యత్తా రావమ్మా! వోహో — హో యత్తా రావమ్మా! ॥పల్లవి॥
వో యత్త రావమ్మ! — మాయగా నిచటికి
తోయజాక్షుడు వచ్చె — దొంగతనము సేయ ॥వో యత్తా॥ అ.ప॥
ముద్దియ్యమని వచ్చి — మోమెల్ల గరచూచు
హద్దు తప్పి కళ — లంటూచు నిందున్నా ॥ఓ యత్తా॥ 1
నీరి విడిచి పెద్ద — భూతాముపలె రెండు
చేతూలతో నన్ను — చిక్కించుకొనివున్నా ॥ఓ యత్తా॥ 2
వరతారిగొండ ని — వాసూడు నా సిగ్గు
మురియూచు చెరచాక — ముందె నీ విచటికి ॥ఓ యత్తా॥ 3

గొల్ల ముసలిది

ద్విపద. అనుచు కోడలు బిల్వ — నా యత్త వేగ
విని, తెల్లనగు చీర — వెంట్రుకల్[2] గదల
బోలు లిత్తులరీతి — తొడరి పాలిందు
తూలియాడగ, నోట — తుప్పరల్ గురియ

---

1. చిల్ల + అడి = చిల్లమని ధ్వనియగునట్లుం కలచివేసి — అని యర్థము.
2. చింపిరి వెంట్రుకలు (చూ ౹౭ పుట 268).

తల వణకింపుచు — తబ్బిబ్బు పడుచు
నులుకుచు, తనకోడ — లున్న చోటికిని
'తరిగొండ నరహరి — దాక్షిణ్యమేమి ?
తరిమికొట్టెద' నంచు — దలచి తా వచ్చె

దరువు (జావళి)

ముసిలిది వచ్చెనూ, గొల్లా — ముసిలిది వచ్చెనూ ॥పల్లవి॥
కసరుగొట్టాతనముతోను — విసరాలాడుచు[1] వేవేగ
॥ముసిలిది వచ్చెనూ॥అ.ప॥

కోడల ! యిచ్చోటి కె — వ్వాడు వచ్చి నీ సిగ్గెల్ల
నేడు బయలు జేసె ? నది — నిజముగ జెప్పుమనుచు ॥ముసిలిది॥ 1

గడగడ వణకుచు, నూత — కఱ్ఱ చేతబట్టుకొని
పొడిదగ్గు దగ్గుచు, పెద్ద — పొట్టల్లాడించూకుంటాను[2] ॥ముసిలిది॥ 2

తరిగొండావాసూడు శేష — గిరివాసూడు వచ్చెనంటి
విరవూగ వా డుండెందున్నా ? — డేడి ? యేడి ? చూపుమని ॥ముసిలిది॥ 3

ఏలలు*

గోపాలుడూ వచ్చెననుచూ — నాపోయి పిల్చితివి నన్నూ
చూపావే వాడిందెందున్నాడో ? వోహో కోడాలా !
— చులుకు[3] తీసి తెస్పా కొట్టేనూ 1

నీ ముందరానే వున్నాడూ — నిను వెక్కిరింపూచున్నాడూ
యేమి నన్నూ జూపామనేవూ ? వో యత్తాగారూ !
— యెదిగి పట్టి కొట్టువుూ నీవూ 2

---

1 'కోపమును, విసుగును సూచించు మాట లాడుచు' — అని తాత్పర్యము.
2 'పొట్టల్లాడించు కొనుచును' — అను శబ్దార్థకమునకు వ్యావహారిక రూపము
*॥ గోకులమున ఒకానొక అత్తకు, కోడలికి జరిగిన సంభాషణ ఇందు కలదు
3 'చురుకు' యొక్క రూపాంతరము 'చురుకు పుట్టించెడు శైత్యమునంటి సాధన'మని భావము.

నా చెంతానె యున్నాడని — యనుచు జెప్పే వంతెగానీ
చూచితే వా డిందెందూ లేడే! వోహో కోడాలా!
— సుళ్లుమాట లనెదే జాణే! 3

తరిగొండావాసుడూ శేషా — గిరివాసుడూ నవ్వుచూ, నీ
కురులు బట్టి వంచూచున్నాడే! వో యత్తాగారూ!
— కొట్టు కొట్టు కొట్టూ మిప్పుడూ 4

(వ. అనిన గొల్ల ముసలిది కోడలితో నిట్లనుచున్నది)

ఆ వె. గోపబాలు నిచట కొట్టుమంటివి, వాడు
కానుపించలేదు గాని, నీవు
పెరుగు జిలుకుచుండు, మరల వా డిచటికి
వచ్చినపుడు జెప్పు వారిజాక్షి!

(వ అనిన విని కోడలు అత్తతో నిట్లనుచున్నది)

క. నీ వీ వాకిటి ముందర
కావలిగా నుండు, వాడు క్రమ్మర వచ్చున్
వేవేగ బట్టి కొట్టుచు
నావల బోదరుముచుండు మత్తమగారూ!

వ. అని పలికి, యత్తను వాకిట కావలిగా నుంచి, గోపకాంత పెరుగు జిలుకుచు, తన తోడ చిలుకుచున్న చెలులతో నిట నుచున్నది:

దరువు

పెరుగూ బిరబిరా జిలుకారమ్మ వోయమ్మాలారా! ॥పల్లవి॥
అరమరలే కిపు డరిమురి కవ్వము
లురువడి మరిమరి — గిరిగిరి[1] దిరుగగ ॥పెరుగూ॥ఉ ప॥

---

1. ఈ శబ్దము 'గిరిగిరిగోలు' అనుదానిలోని 'గిరిగిరి' వంటిది 'గిరగిర' — అని యర్థము

కలకంఠులారా! గోపాలుడూ, నేతొలుతా పెరుగు
చిలుకా సన్నాహమైనప్పుడూ, తా నిచ్చోటికి
మొలకానవ్వూతో వచ్చినాడూ, పాలిండ్లు బట్టి
యుంకావ ద్దిందు నన్నూ గూడు
కులుకులాడి! యని పలుకుచు నన్నిపు
డలికించినవా డావల నుండగ ॥పెరుగా॥ 1

సందూగొందూల డాగినాడూ, వచ్చితే వెనుక
ముందూ ఎనులూ చేయనీడూ, వాడేమొకాని
మందూ మంత్రములు నేర్చినాడూ, వాని జూచితె
పొందూ కోర్కె బుట్టూ నెప్పుడు
సుందరమందల కందర్పుడు[1] వా
డిందు రాకముం దందరు గుముంభుగ ॥పెరుగా॥ 2

తరిగొండ నారసింహుడైనా శేషాద్రివిభుడిం
దరి మానముల నెట్లనైనా దక్కించితేనె
ఎరిగాని, లేకయుంటె శానా మోసాము ఏమ్ర
నరవిందాక్షుల కట్లగానా
పరువిడి కృష్ణుం డురువడి నిచటికి
చొరబడి వచ్చిన తరువుద మాపల ॥పెరుగా॥ 3

ద్విపద అనుచు నొండొరుల నం — దవసరింపుచును
గొనకొని పెరుగు జ — ల్కుచు నున్నవేళ
వచ్చి గోపాలుండు — వాకిటి చెంత
నచ్చుగా కాపున్న — యా ముసిల్దాన్ని
వెక్కిరింపుచు, తల — వెండ్రుకల్ బట్టి
తక్కక సీడ్చుచు — దాని కన్నులకు
కనుపడకుండ లో — గా (ప్ర) వేశించి

---

2 'సుందరతకు మేర యగు మన్మథుడు' అని యర్థము
(మందల = మేర, చూ శ ర పుట 596)

తనుమధ్యలను బట్టి — తగ గుట్లు చెరిచి
పెరుగు పాల్ చిల్కాడి — బెదరించి, చాల
మురిపి గ్రక్కున వెన్న — ముద్దలు మెక్కి
యంతట [తరిగొండ] — హరి గోపిదేవి
చెంత ముద్దులు జూపి - చిరుత చందమున
నాట్లాడుచుండగా — నా గోపసతులు
కొట్లాడ నత్తను — కోరి దోడుకొని
పోయి, నందుని గృహం — బును ప్రవేశించి
యాయశోదను బిల్చి — యంద రిట్లనిరి

గోపికల ఫిర్యాదు

దర్వు, అటతాళం

పొలతి! కృష్ణుని వలన[1] — పొయ్యేదనుమ్మా! ॥పల్లవి॥
యెలనాగ! నిను జూచి — యెందు పోజాలక
యున్నాళ్ల తాళితి — మిక తాళవమ్మా! ॥పొలతి॥ ఉ ప॥

పండ్లు గొనే చిన్న — వాండ్లను బెదరించి
పండ్లన్ని మెక్కి, మా — యిండ్లకో జొచ్చి, జవ
రాండ్లను జూచి తా — పెండ్లాడే ననగ, వూ
బోండ్లు దిట్టితే పుట్ట — చెండ్లను, గజనిమ్మ
ఎండ్లను, బంగారు — గిండ్లను వాండ్ల పా
లిండ్లపై కేసి, సా — క్కించె గదవమ్మా! ॥పొలతి॥ 1

కొట్లాడు కొనుచు మా — తోట్లలో జొరబడి, పొన్న
చెట్లెక్కి పూల్గోసి — పొట్లాలుగా దెచ్చి
యాట్లాగే చినచిన్న — బొట్ల[2]వక్షలో నించి
నోట్లోనె విడెమిచ్చి — రెట్లు బట్టుక వేలు

1 కృష్ణుని ఉద్దేశించిన (కృష్ణుడు కారణమైన) వలన,
2 బొట్టెలు=చిన్న పిల్లలు

కట్కు మేడ జేరి — యెట్కునో జేసింత
గుట్టు జెరిచె నిం — కెట్లా నో యమ్మా ! ॥పాలతి !॥ 2

*బాలునివలె వచ్చి — స్త్రీలను జూచి, కు
చాలమీదను పెద్ద — తేలుల బడవైచి
చాలగ గరిపింప, — నోలల్లా ! యని వార
లాలో భీతిల, తాను — మేలు మంత్రజ్ఞుడై
తేలుమంత్రములు మం — త్రించె గదమ్మా ! ॥పాలతి !॥ 3

దిట్టడై వచ్చి మా — పుట్టిపై పాలన్ని
పొట్టనిండా ద్రావి — చట్టి పడవైచితే
కొట్టెద ననుచు మా — కోడ లప్పుడు తన
జుట్టుపట్టిడ్చితే — నట్టె యప్పుడె దాని
ఎట్టుగా కౌగిట — గట్టిగా బిగబట్టి
వొట్టిగా బరజేసి — పురికె గదమ్మా ! ॥పాలతి !॥ 4

చుక్కలరాయని — పెక్కున మాయింటి
కొక్కడే వచ్చితే — చక్కని బిడ్డాని[1]
యెక్కువగాను నే — నక్కున జేర్చితే
చక్కెరకెమ్మోవి — నొక్కి తేలింపుచు
నెక్కడెక్కడనో బల్ — చక్కిలింతలు జేసి
చిక్కించుకొని చాల — సొక్కించెనమ్మా ! ॥పాలతి !॥ 5

అండబాయక తరి — గొండలో నెంకోని
దండిగ నంతట — నిండియున్నా డఖి
లాండకోటి బ్ర — హ్మాండ నాయకుడాని
పండితు లెన్నుచు — నుండగా నితడింత

* తక్కిన చరణము లన్నిటిలో ఆరేసి పాదను లుండగా ఈ మూడవ చరణమున మాత్రము ఐదు పాదములే యున్నవి ప్రతిలేఖకుడు ఏమరుపాటున నొకపాదమును వ్రాయక విడిచి యుండును

1. 'బిడ్డ+అని' — ఇది వ్యావహారిక భాషయందలి సంధి రూపము

మెండుగ మాయిండ్ల — దుండగములు జేసి
దిండీడై[1] విహరించే — తీరేమో యమ్మా ? ॥పొలతి॥ 6

ద్విపద మానినీ ! యివిగాక — మరియొక వింత
నేను జెప్పెద విను — నిన్నటి దినము
మిక్కిలి నొకరింట — మీగడ తాను
మెక్కి, కోడలిమూతి — మీదట కొంత
మొత్తి తా నరుగగా — మీగడ లేక
అత్త కోడలి జూచి — యాగ్రహింపుచును
తత్తరింపుచు మహా — దండంబు బూని
మొత్తె 'మీగడ కిదె — ముచ్చురా !' యనుచు
వీరింటి బానల — వెన్న తా మెక్కి
వారింట నా ఘటా — వళులన్ని బెట్టి
చనగ, నంతట వీరు — జాడ బట్టుకొని
పెనగొని సిగపట్ల — బేరంబుగాను
వారు వీరును పెద్ద — వాదాడ, నందు
జేరి ధర్మంబులు — జెప్పె నీసుతుడు
సుతులు లేరని యొక్క — సుదతి చింతింప
'మతిశాలివై నన్ను — మగనిగా గొనిన
సుతుని బుట్టించెద — సుందరీ !' యనుచు
హితము జెయదలంచె — నిది యెందు గలదు ?
వెరగైనదిప్పు డు — ర్విని తరిగొండ
పురనాయకుం డెంత — పోకిళ్లవారె !

(వ అనిన విని యశోద గోపికలతో నిట్లు పల్కుచున్నది)

దర్వు (జావిళి), మధ్యమావతి రాగం

నా బిడ్డ నెందు కిట్లనేరే ? వోయమ్మలారా !
నా బిడ్డ నెందు కిట్లనేరే ? ॥పల్లవి॥

1 'దిండు+ఈడు' = కాసె కట్టినవాడు (చూ శ ర పుట 389) కట్టినచో సన్నద్ధుడైనవాడని భావము

శౌభా సమ్మైతే బాగైనది యీ బాలుడు మీ
యిండ్లకు వచ్చున ? ॥నా బిడ్డ నెందు కిట్లనేరే?॥ఉ.ఎ॥

తొట్లలో పవ్వళించేవాడూ నాతోనైనాను
మాట్లాడగానైతేనే రాడూ, మీ యిండ్లలోని
కెట్లా చొరవగ వచ్చినాడూ ? బళువైన వెన్న
చట్లా నేరీతి దించు వీడూ ?
గుట్టల్లను బలు రట్లా[1] డెరుగక
మట్లుమీరి నగుబాట్లకు వెరువక ॥నా బిడ్డ॥ 1

యిదివరకు దొగ్గాడినాడూ, మూణ్ణెల్లనాడూ
ముదముతో లేచి నిలిచినాడూ, తప్పడుగే గాని
పదిలాముగానూ నడవాలేడూ, బలభద్రుతో మా
సదనాములో నాట్లాడు వీడూ
తుదమొద లెరుగక పదరుచు నందరు
మది జెడి పలుమరు కొదవల నెన్నుచు ॥నా బిడ్డ॥ 2

మెల్లా లాలించి, మంచి చల్లా ద్రావింపబోతే
వొల్లాక కనుమూసు, నాపై నెల్లా యిట్లావాడు మీ
చల్లా పాలును నెయ్యి కొల్లాబెట్టానేమమ్మా ?
జెల్లా ! మీమాట లెంత కల్లా ?
యిల్లాం డ్లను భయమెల్ల విడిచి బలు
పొల్లుమాట లనజెల్లదు సారెకు ॥నా బిడ్డ॥ 3

కోరీ యాట్లాడియాడి సొలసూ, ముకురము చెంత
జేరీ తన నీడ జూచే జడుసూ, నాబాలుడు మీ
నారీమణుల నెట్లాగలసూ ? అద్భుతమేకాని
నూరూకే యెట్లా నీసికి దెలుసూ ?
కూరిమి దలచక నారడిజేయుచు
దూరకురే ! మీ పో రిక జాలును ॥నా బిడ్డ॥ 4

---

1 రట్ల+ఆట = రట్లాట ఇది 'కొట్లాట' వంటిది రట్టు = నింద (చూ శ.ర. పుట 660) 'నిందలపాలగుట' యని తాత్పర్యము

తరిగొండహరిపై నెనరూ లేదా ? యిటువంటి వదరు
తనయుల గన్నారు లేదా[1] ? మీబిడ్డలవలెనే
పరబిడ్డలను జూడరాదా ? తెల్లవారేది
త్వరగా నాతో మీకింత వాదా ?
సరిసరి యందరు నరిమురి బాలుని
వరిమరి దూరుట[2] మర్యాదగునా ? ॥నా బిడ్డ॥ 5

(వ అనిన విని గోపికలు యశోదతో నిట్లనుచున్నారు)

దరువు, రేగుప్తిరాగం, మట్టెతాళం

చిన్ని గోపాలు డేమెరుగ డంటేను — చెలియ మే మేమందుమే ? ॥పల్లవి॥
ఎన్నాళ్లోర్తుము ! గన్నతల్లి ? మీ — చిన్నవాడు మా
వెన్నకుండలు — భిన్నములు జేసే మొన్న
పన్నుగా బెదరించి — పట్టుదామని యంటె
యెన్నెన్నో వన్నెలను, వింతా చిన్నె — లరుదుగా ఒన్నె ॥చిన్ని గోపాలు॥ 1
కచ్చా[3] లాడుచు వచ్చా, మాయిండ్ల — జొచ్చా, కానుకలు
దెచ్చా, కన్యల కిచ్చా — ఘనముగా మెచ్చా
పచ్చవిల్తుని కేళి — పణతుల దేల్చా
దనుజుల గెల్చా — తానింత హెచ్చా ॥చిన్ని గోపాలు॥ 2
బాలామణులైన స్త్రీలా జూచి, కు — చాలా మర్దించి
లీలా బెంచి ఏ — శాలాముదమొం దీ వేళా
యేలా గోపాలకు — డిండ్లిండ్ల జొరబాడి
పాలా వెన్నల — పూలవర్ణాలా చిల్లాడె చాలా ? ॥చిన్ని గోపాలు॥ 3

---

1 'కన్నారా, లేదా ?' — అని భావము 'చూచినావు లేదా ?', 'చెప్పినాను లేదా ?', 'ఉన్నారు లేదా ?' — మున్నగు ఇట్టి వాక్యప్రయోగములు తరిగొండప్రాంతమున నేటికిని నిత్యవ్యవహారమున నిలిచియున్నవి

2 'నిందించుట' అని యర్థము

3 కలహములు (కలహపు మాటలు)

ఆడావారుండే జాడా కని తాను — జాడావలెనని
మేడాపై కెక్కి జాడా పూల్ జుట్టి — మాడా లోనగూచు, క్రీడ
వేడూక మీరగా — వింతవింతగ నల్పి
వాడొకమేడా — వనితలతోడా దిగ మేము జాడా ॥చిన్ని గోపాలు॥ 4

పట్లా చినవాండ్ల జుట్లా ముడివేసి — మొట్లా మొట్టుచు
కొట్లా కొట్టుచు — నాట్లా[1] నాడుచు, నుట్లా
యెత్తైట్లనో యెక్కి — యింపుతో నెయి ద్రాగి
యిట్లనె చట్లా — నందుంచి గుట్లా కనివచ్చె నిట్లా ॥చిన్ని గోపాలు॥ 5

అమ్మా! వినవే గో — పెమ్మా! నీకొడు
కమ్మా! బహుదుడు — కమ్మా! ఘుమ్మనకవమ్మా!
యిమ్మహిలోపల నిటువంటి బాలకు డెందుతే
డమ్మా! యిత డొకరి — సొమ్మా? మాయకాడమ్మా ॥చిన్ని గోపాలు॥ 6

పుండరీకాక్షు డండాయె, తరి — గొండా పాలింపు
చుండాడని జనులు — నిండా పొగడుచునుండా
దుండగీడైనాడు — లోలగకాజాండ
తతులు పిండాండములు — (తన) కుక్షినుండ ॥చిన్ని గోపాలు॥ 7

ద్విపద. ఏమమ్మ గోపెమ్మ! — యీచిన్నిబిడ్డ
దేమెరుగ డటంచు — నిపుడు బల్కితివి
ఎరుగనివాడైన — నింటింట వెన్న
తిరముగా ముచ్చిలి — తిన నెట్ల నేర్చె?
పాలు ద్రావుచు — చట్లు పగులగొట్టుచును
చేలముల్ జించుచు — చెలగి దొంతులను
పడద్రోసి నవ్వుచు — బాలామణులను
విడిబడి కూడుచు — వింతగా నుట్ల
పై కెగ్రాకుచు — పల్మారు పెరుగు
జోకగా ద్రావుచు — జొచ్చి మాయింద

1 ఆటలు

ధనము పోజల్లుచు — 'తరిగొండవాసు
డను వాడు నేనె, నా — కన్యుడె ?' యనుచు
నిన్ని మాయలు బన్ను — టేరీతి నేర్చె ?
పన్నుగా గన వీడు — బాలుడేమమ్మ ?

(వ. అనిన విని యశోద శ్రీకృష్ణునితో నిట్లనుచున్నది)

దర్వు* (ఆవిడి)

వీరి మాటలన్ని దెలియ — వింటివటరా కృష్ణా ?
నీవు, వింటివటరా కృష్ణా ?
వారి నోత నబద్దాలు — వత్తావె గోపెమ్మా ! 1

చెలగీ వారి వెన్నాలూ క్రము — చ్చిలితివటరా కృష్ణా ?
(నీవు,) క్రముచ్చిలితివటరా కృష్ణా ?
యుల వెన్నా మన యింటిలో లే — దంతావే గోపెమ్మా ? 2

వెలలేని పాలెత్తుకొని ద్రా — వితివటరా కృష్ణా ?
నీవు, త్రావితివటరా, కృష్ణా ?
యులరాగ నా కరుపంతా గొ — ప్పంతావే గోపెమ్మా ? 3

తులువావై దొంతూలు పడ — ద్రోసితివటరా కృష్ణా ?
(నీవు,) పడద్రోసితివటరా కృష్ణా ?
యుల దొంతూలూ ద్రోచే బలముం — దంతావే గోపెమ్మా ? 4

చేరి వారీ చీరలు నీవు — చించితివటరా కృష్ణా ?
నీవు, చించితివటరా కృష్ణా ?
వూరికే జెప్పె రీ మాత — లూలక్కే గోపెమ్మా ! 5

గెంటాకా వారి వుట్లా — కెక్కితివటరా కృష్ణా ?
(నీవు,) యెక్కితివటరా కృష్ణా ?
యంటే వుత్తూలూ నా — కందునంతావే గోపెమ్మా ? 6

---

* యశోదాకృష్ణుల సంవాదమును వివరించు దరువులలో ఇది యొకటి

భామాలా తేలించి నీవు — పట్టితివటరా కృష్ణా ?
నీవు, పట్టితివటరా కృష్ణా ?
భామాలా పట్టేతందుకు — పని యేమే గోపెమ్మా ? 7

ధనమూ వెదచల్లినాది — తథ్యమేనటరా కృష్ణా ?
అది, తథ్యమేనటరా కృష్ణా ?
ధనమున్నా చోతూ నాకెలుగా — తరమంతే గోపెమ్మా ? 8

తరిగొండాహరితోడూ నీ వే — మెరుగావటరా కృష్ణా ?
నీ, వే మెరుగావటరా కృష్ణా ?
తరిగొండాహరితోడె ! నే నే — మెరుగానే గోపెమ్మా ! 9

ద్విపద. అనుచు బల్కిన సుతు — నాదరింపుచును
దనర నా గోపసుం — దరుల నీక్షించి
ఆ యశోదాదేవి — యప్పు డిట్లనియె
*నాయమ్మలార ! మీ — రూరకె లేని
పోని మాటలు దెచ్చి — బుడుతని మీద
నానావిధంబుల — నాతోను చాడి
జెప్పెటె కాని, నా — చిన్నారి కంద[1]
డిప్పు డా పనులు తా — నెటు చేయగలడు ?
తరిగొండహరితోడె ! — దాక్షిణ్యముంచి
యరపి నా బిడ్డ నే — మనవద్దు పోరె !

(వ అనిన విని గోపసుందరులు యశోదతో నిట్లు పల్కుచున్నారు)

ఆ వె గోపదేవి ! నీవు కొడుకు జేసిన తప్పు
తెరుగలేవు, మమ్మ నిట్లనేవు
మంచి, దైన నీ కుమారుని మాయిండ్ల
జేరనీక బుద్ధి జెప్పవమ్మ !

★ 'ఓయమ్మలార !' అని యుండదగును అట్లైనచో యతిమైత్రి కుదురుచున్నది

1 'కందు' అను దేశ్య శబ్దముయొక్క మహద్వాచక రూపము 'కందదు' అనగా పసివాడని భావము

వ అని నప్పజెప్పి, గోపకాంతలు యశోదచేత సెలవు తీసుకొని తమయిండ్లకు
బోయి పెరుగు జిలుకుచు వొక్కొరిజూచి వొక్కొరిట్లనుచున్నారు

దర్వు (జావళి)

దధి మధియింపుదమమ్మా !
ధేను, దధి మధియింపుదమమ్మా ! ॥పల్లవి॥

దధి మధియింతను — దధి దేవాసురు
లదికోద్ధతులయి — యన్నాడు దరచినట్లు ॥ఉ.వ ॥

ప్రొద్దున మేల్కొని నేడు, తన
హద్దున నిల్వక వాడు
ముద్దుల కృష్ణుడు — రద్దులు[1] జేయుచు
పద్దులతో మన — వద్దకి రాకమున్నె ॥దధి॥ 1

సుడియతనంబున[2] వచ్చి, తుం
దుడుకులు జేయుచు హెచ్చి
విడిబడి నల్లవాడు — దుడదుడమని పరు
విడి యడయడ[3] చ — ట్లుడవకమున్నె మన ॥దధి॥ 2

ఆడుచు పాడుచు చెలగీ, చిన్ని
చేడెల పొందుల మెలగీ
వేడుకలర మన — వాడల నెయ్యి పాల్
పీడక గొని చి — ల్లాడకమున్నె మన ॥దధి॥ 3

సకలము తానని పలికీ, బా
లికెల కుచంబులు చెనకీ
కకవికపడ వికి — విక నవ్వుచు, తక
ముక[4] పడజేయుట — కిక వాడు రాకమున్నె ॥దధి॥ 4

---

1. అల్లరులు (చూ శ ర పుట 661)
2. 'తులువతనమున' అని యర్థము (చూ, శ,ర, పుట, 792),
3. 'అడ, అద (అక్కడక్కడ)' అని యర్థము
4. 'లికమక'కు వ్యావహారిక రూపము

మురియుచు నుట్టుల కెక్కి, వెన్న
ముద్దలు మెక్కుచు జొక్కి
వర తరిగొండ ని — వాసుడు పన్నగ
గిరి నిలయుడు తాం - దరణేయకమున్న ॥దరి॥ 5

౨ అని యిట్లు పెరుగు జిలుకుచుండ, రంత కృష్ణుండు తల్లిచెంత నుండినట్లనె యుండి గోపసతుల యిండ్లకు బోయి అనేక జారచోర వినోదంబులు జూపుచు తనయీడు బుడుతలతో నిట్లనుచున్నాడు

దరువు, అటతాళం

అప్పాలంతా తిప్పాలంతా — నారుకుందామే ! ॥పల్లవి॥
వెన్నెల, కుప్పాలు బోత్తాను జోరు — గూరుకుందామే ! ॥అప్పాలంతా॥ఉ ౨ ॥
లిలలీలా గిలిగిట్లందు — లిలుగుచుందామే !
మీ, కల లేకుంతే కన్నామచ్చి — ల్లాలుకుందామే,! ॥అప్పా॥ 1
కరువాపున్వ్వాల దందాలు — కత్తుకుందామే !
మనసు, మెరా నిండా — వేచుకుందామే ! ॥అప్పా॥ 2
పూని, తారిగొండా చామిని —పూజా జేతావే !
యిందు నేను మీాలల్లా[1] పనూలు — నేర్చుకుందామే ! ॥అప్పా॥ 3

ద్విపద అనుచు కన్యలతోడ — నాట్లాడుచుండి
మొనసి యింటింటి కి — మ్ముగ పోయి పోయి
తేలుపిల్లల బట్టి — తిన్నగా సతుల
పాలిండ్లపైన నే — ర్పుడ గరిపించి
పాముల గొనిపోయి — బావులమీద
వేసరు వేయుచు — వెరపించి నగుచు
తొడరి కుర్రల జుట్లు — దూడల తోక
లడర గూరిచి కట్టి — యపుడు ధూడలను
పరువు లెత్తించి యూ — బాలకు లరువ
గరిమతో తాను వి — కాపిక నగుచు

1. 'మీారల్లా' అనగా 'మీారందరు' అని యర్థము.

తుదమొదల్ గనరాని — దుడుకులు జేసి
చెదరక తన తల్లి -- చెంగట జేరి
తరిగొండవారి యున్న - తరి గోపసతులు
॥ వెరచి తనత్త[1]తో — వేగ నిట్లనిరి

దరువు

అత్త వింటివా ? నో — యత్త వింటివా ? ॥పల్లవి॥

వేమరు, తత్తరింప వెర్రినల్ల — తాపూల గరిపించె కృష్ణు
॥అత్త వింటివా ?॥అ.ప॥

నసుకు[2]నాడి నిప్పులాకు — కలుకమాని యొక్క
నలుకలాలెక దిగమంత్రించే — నంటా వాడు చేతులు సాచె ॥అత్త॥ 1

యాదవ బుడుతాల జాట్లాలు — దూడల తోకాల గిట్టి
జోడు జోడుగా నే దెగురు — లాడించి నవ్వాడు సురికె ॥అత్త॥ 2

పాములాను దెచ్చి, చిలికే — భామాల పాలిండ్ల మీద
వేమారు విసరివేసి — వెరపించి గేలించి యురికె ॥అత్త॥ 3

అప్పుడు వాడందు మమ్మూ — కొప్పరించి[3] చేసినట్టి
తప్పులనాలన్ని నీతో — చెప్పటాకు సిగ్గౌతుంది ॥యత్త॥ 4

కుండ అడిచి యడిచి, తారి — గొండవాసుడైన పైడి
కొండవాడు తానే నాని — కూతాలు బెట్టాడు సురికె ॥అత్త॥ 5

వ అని సళుకుచేత నెగురుచున్న కోడండ్రఁ నూరడించి, అత్త యిట్లనుచున్నది.

---

1 'తను+అత్తతో' అని విభజనము ఇది వ్యావహారిక సంధిరూపము

2 'సళుపు'యొక్క వ్యావహారిక రూపము, తీవ్రమైన బాధ, పోటు — అని యర్థము. (చూ శ.ర. పుట 784)

3 విజృంభించి (చూ శ.ర. పుట. 200).

దరువు, అటతాళము

మంత్రింతునటరే ? నే — మంత్రింతునటరే ? ॥పల్లవి॥
మంత్రముగా నల్ల — తావూల భూతితో ॥మంత్రింతునటరే ?॥ఉ ప ॥

మాయల మల్లిని — మలయాళ భగవతి
నీ యెడ దలచి, నే — నీ వళుకులు దిగ ॥మంత్రింతు॥ 1

పచ్చి మిరియపు ముద్ద — లచ్చోట్ల పత్తించి
హెచ్చు మంటలు దిగ — నిపుడు నీకెల్ల నే ॥మంత్రింతు॥ 2

వరశేషశైల ని — వాసూని తరిగొండ
పుర నారసింహాని — స్మరణజేయుచు నీకు ॥మంత్రింతు॥ 3

తేలు మంత్రము

అని పలికి, సళుకుచేత నళుకుచున్న తళుకులాడుల బెళుకు జూచి విభూతి చేతబట్టి 'భూ మాయల మల్లి మళయాళ భగవతీ ! నందవర చౌడేశ్వరీ ! నారాయణవనం ఆమ్నాయాక్షి పరమేశ్వరీ ! శివకంచి యేకామ్రేశ్వరీ ! జంబుకేశ్వరాఖిలాండేశ్వరీ ! అరుణాచలేశ్వర వున్నామలేశ్వరీ ! కాళహస్తీశ్వరాజ్ఞానాంబ ! భక్తజనావలంబ ! సద్గుణకదంబ ! మదంబ ! చిదంబరేశ్వర శివశంకరి ! శ్రీశైల భ్రమరాంబ ! కాలభైరవ ! గణేశ్వరా ! కోళాలమ్మా ! కొల్లాపురెమ్మా ![1] తాళపాక గంగమ్మా ! తాతయ్యగుంట గంగమ్మా ! మీకు మ్రొక్కెద యీ కులుకులాడు(ల)' సళుకు దించుడు తరిగొండ నారసింహుని తోడే ! నాకు జెప్పిన గురుపాదమానే ![2] దిగు, దిగూ !

శ్రీరంగనాయక ! శ్రీజగన్నాయకా !
వర యహోబలవాస ! వరదరాజ !
తిరుపతిపురవాస ! తిల్లగోవింద ! కో
దండ రామోద్దండ దనుజభీమ !

---

1 "కొల్లాపురి + అమ్మా !" అని విభజనము ఇది వ్యావహారిక సంధిరూపము
2 'గురుపాదము + అన + నీ !' — గురుపాదముయొక్క ఆజ్ఞ సుమా !
(ఓ సళుకూ ! త్వరగా దిగిపొమ్ము) అని భావము

శ్రీవరాహస్వామి! శ్రీశేషగిరివర!
శ్రీనివాసానంత చిద్విలాస!
చండప్రతాపమార్తాండ స్వరూప! శ్రీ
తరిగొండ నరసింహ! సురసుతాఖ్య!

గీ. కలికికృష్ణుండు వచ్చి యీ కులుకు చెలుల
నళుకజేయుచు వారి రహస్యాంగములను
తేల్చ గిరిపించెనట సళ్కు దించు' ననుచు
పలిక పంత్రించి ముసలాపె సరకు దించె

క. అటు నళుకు దిగిన తరి సతు
లటునిటు బో కంద రతిగి యగ్గోపెమ్మన్
బటుంగ్రొగమతిని కనుగొని
పటుకోపము మీర నిట్లు పలికిరి వరుసన్

గోపెమ్మ, గోపికల వాగ్వాదము

దర్బ్యు, ఆటతాళం

ఏమమ్మా గోపెమ్మా! — యేమమ్మా గోపెమ్మా!
యేమమ్మా గోపెమ్మా! — యేమె గోపెమ్మా! ॥పల్లవి॥

కాపురములా జేయ — గానీదు మమ్మిక
నీపాప లీ మాట — నిజమె గోపెమ్మా! ॥ఏమమ్మా॥ 1

బెరసి యీ పల్లె కా — పురముమాను జాలించి
పొరుగూళ్ళకైనాను — పొయ్యేం గోపెమ్మా! ॥ఏమమ్మా॥ 2

తరిగొండా హరితోడే! — పరగ నీ కొడుకు మ
మ్మిరవుగా నిందుండ — నియడె గోపెమ్మా! ॥ఏమమ్మా॥ 3

(వ. అనిన విని యశోద వారితో నిట్లనుచున్నది.)

ఆ వె చేడెలార! యిచట చిన్నికృష్ణుండు నా
యొద్ద నుండగానె, దద్దిలుచును[1]
వచ్చి వీనికొరకు వట్టి పోరు మటంచు
నెచట నున్న బిడ్డ రౌలు సేన?

(వ అనిన విని యా గోపసతు లిట్లు పలుకుచున్నారు)

ద్విపద వినవె యశోద! బల్ — వింత యింకొకటి
యిసువంత నీ బాలు — డాడుచు వచ్చి
తులువయ్యె మా కోడె — దూడ తోకలకు
వడనొప్ప మా చిన్న — వాండ్ల జుట్లకును
చికతో ముడివేసి — పిడితో దోలె
నా కోడె తెగురగా — నా చిన్నవాండ్లు
అదరి కుయ్యోమొర్రో! — యని కూత లిడగ
పదపడి తా నంటు — పకపక నవ్వి
పరువెత్తి వచ్చె నీ — బాలు డప్పటికి
వెరచి తోకలు, జుట్లు — విడిపించలేక
ఎనిబాని కోడెల — బట్టి మెల్లగను
చినవాండ్ల జుట్లు వీ — డ్చితి[2] మింత తడవు
శ్రీతరిగొండ నృ — సింహుని తోడె!
నీ తనూజుడు బహు — నిర్మోహకుండె[3]

---

1 'దద్దరిల్లు' అనునది దీని మొదటి రూపము ఇది యుచ్చారణవశమున క్రమముగా — దద్దిర్లు — దద్దిల్లు — దద్దిలు — అని మార్పు నొందినది

2 'వీడజేసితిమి' అని యర్థము విడుచు = వీడజేయు (చూ శ ర పుట 726)

3 'నిర్వాహకుండె' అని యుండదగును అప్పుడైన అర్థము చక్కగా సమన్వయించును అట్లుగాక, 'నిర్మోహకుండె' అనునది జానపదుల వ్యవహారములో ('నిర్వాహకుండె' అను అర్థమిచ్చెడి) కృతక ప్రామాణిక రూపముగా మారియుండవచ్చును గోపికలు జానపదులు గావున కవయిత్రి వారినోట ఆ రూపమును యథాతథముగా పల్కించెనని తలపదగును

దర్వు* (జావిడి)

ఈ మాటలు కల్లలని — యెంచుకోకవమ్మా !
నీవు, యెంచుకోకవమ్మా !
యీ ముద్దుగా డందురాలే — రెట్ల నిజములమ్మా ?
మేమో వీని మాయలు — యెరుగగూడదమ్మా !
మా కెరుగగూడదమ్మా
రామరామ ! బిడ్డ నేల — రవ్వజేసేరమ్మా ? 1

మమ్మిట్లా రవ్వజేసేది — మంచిదటానమ్మా ?
యిది, మంచిదటానమ్మా ?
మిమ్మెవ్వారు రచ్చలా — కీడ్చెయి బిలిచీరమ్మా ?
మమ్మా రచ్చకు దీసెది — మాధవుడేనమ్మా !
యీ మాధవుడేనమ్మా !
యిన్నాహి న్యాయము లి — క్లెందు[క] నేరమ్మా ? 2

ధ ఘ యశోద ! యిది — బాగాయ నో యమ్మా !
యిది, బాగాయ నోయమ్మా !
పళపళాగా మీరిచ్చోట — నదరవల దోయమ్మా !
కళవాళముగా నీవు మమ్ము — గదిమేదేల నమ్మా ?
నివు, గదిమేదేల నమ్మా ?
ఫెళఫెళాగా మీరైతే సా — ఎంపవచ్చునమ్మా ? 3

మాకు నీ కొడుకుమీద — మచ్చరమటమ్మా ?
మాకు, మచ్చరమటమ్మా ?
లేక వీనిలో ఒప్పులు — లేవుగదరమ్మా !
యీ కుచోద్యపు మాట లి — క్లెందు కనేరమ్మా ?
యిక్లెందు కనేరమ్మా ?
మీ కుచోద్యములే కాని — మేమే మెరుగామమ్మా ! 4

★ గోపికలకు, యశోదకు జరిగిన సంభాషణ మిందు గలదు ఈ సంవాదము దీని తరువాతి కందర దరువులోను కొనసాగినది

మగువాల వీడు బట్టేది — మంచిదటవమ్మా ?
 యిది, మంచిదటనమ్మా ?
మగువాలు యిటా బగుతావి కే — మాడ్కి జిక్కిరమ్మా ?
వగకా డేనో మాయజేసి — వంచించినాడమ్మా !
 వీడు, వంచించినాడమ్మా !
తగని నింద లిట్ల గట్టా — తగదింకా పోరమ్మా ! 5

నిందలుగా వీ మాటలు — నిక్కములే నమ్మా !
 యివి, నిక్కములే నమ్మా !
కందదెట్లా లరుణలాను — కనగూడదూ నోయమ్మా !
సందేహములేదు వీడు — జారుడె నోయమ్మా !
 వీడు, జారుడే నోయమ్మా !
మంచెమోసముగా[1] నిట్ల — మాట లనకురమ్మా ! 6

యింకా నీ కొడుకూ దుడుకు — లెన్నో గదవమ్మా !
 లవి, యెన్నో గదవమ్మా !
కొంక కన్ని దెలుపు డింక — కొదవలేల నమ్మా ?
పొంకముగా నొక్క సతిని — పొరలించినాడమ్మా !
 వీడు, పొరలించినాడమ్మా !
ఎంకిఖవాభాని కంత — బల మెక్కాడిదమ్మా ? 7

బంమలేకనే యింతుల — బట్టునటవమ్మా ?
 వీడు, పట్టునటవమ్మా ?
యెల శిశువూ కింతలుం — వెట్లా వచ్చునమ్మా ?
పలుమారు శిశువనుచు — పలుకావలదోయమ్మా !
 నిన్ను, పలుకావలదోయమ్మా !
యెలమిని పికండ్లకు వీ — డెంతావాడోయమ్మా ? 8

వనిత ! సి బాలుడు పూర్ణ — వయసువాడోయమ్మా !
 వీడు, పూర్ణవయసువాడోయమ్మా !

---

1. 'చనువుగా' (చూ శ ర పుట 696)
'అతి పరిచయము వలని పరిహాసముగా' నని తాత్పర్యము

పెనసి మీ కా రీతి గాని — పించునటావమ్మా ?
పనులన్ని పెద్దవి, వీడు — బాలుడేనోయమ్మా ?[1]
వీడు, బాలుడేనోయమ్మా ?
చెనకి బలువను లేమి — జేసి వున్నాడమ్మా ? 9

చ పాము సొక్కి దరపతూల — పైన వేసెనమ్మా !
వీడు, పైన వేసెనమ్మా !
పాము నెట్ల బాలుడు — బట్ట నేర్చెనమ్మా ?
నేమమూన వాకట్టే మె — నేర్చుకున్నాడమ్మా !
వీడు, నేర్చుకున్నాడమ్మా !
యామహిమా తరిగొండ ల — క్ష్మీశు డెరుగునమ్మా ! 10

కందర దర్వు*

క మగువల గూడుచు వారల
మగవారిని జేరి యట్టె మర్మములెల న్
నగినగ చెప్పుచు, నీధిని
తగవుల బెట్టించు నిదియు ——

ద తగునటవమ్మా ? నినితో బోర — తరమటవమ్మా ?
వగ లప్పు డటు జేసి — చిగురుబాణుల డాసి
మగుడి రచ్చకు దీసి — యుగడు బొంధించేది
తగునటవమ్మా ? 1

---

1 'బాలుడేనా + ఓయమ్మా ?' అని విభజనము

* కందర దరు వనగా కందపద్యముతో సంధింపబడిన దరువని యర్థము దీనినే కందార్థ దరువని, కందార్థమని యందురు ఇందు కంద పద్యముయొక్క నాల్గవ పాదమందలి నాల్గవ గణముతో దరువు ప్రారంభమగును అనగా కందము నాల్గవ పాదము యొక్క చివరి రెండు గణములు దరువులో విలీనములై యుండునని భావింపవలెను ఆ రెండు గణములు అటు కందమునకు పూరకములుగను, ఇటు దరువునకు ప్రారంభకములుగను యుండి, ఆ రెంటిని ఒకటిగా సంధింపజేయుచుండును

క తగ సిగ్గెరుగని బాలుడు
మగువల కనగూడె ననుచు మాటికి నాతో
తెగువగ జెప్పెద రిల, బలు
నగుబాటిది విన్నవారు ——

ద నగుదురు గదరే! యీ యిండ్లకై — నను వేగ పదరే!
దిగులు లేకను నాతో — జగడమునకు వచ్చి
పగటు పల్కులు[1] వీరు — పల్కితే, విను వారు
నగుదురు గదరే! 2

క పేరు గాక సుందరి జిలుకగ
మెరసెడి సర్పమును దాని మెడ నేసిన, తాం
దర నది యురుకగ, తా నట
పరువడి నావెన్న నెక్కె ——

ద పరువిడెనమ్మా! ఏ బిడ్డడు — త్రాటు ద్రోయమ్మా!
యిరుగు పొరుగుల నుండే — తరుణి లక్ష్యము దాకి
తిరిగి పట్టగ, వారి — నొరసి కరిచి ఎరికి
ఎరువిడెనమ్మా! 3

క. ధర పామును గని పెద్దలు
పరువెత్తుదు, రింత చిన్నిపాపడు దానిన్
కరమున నెట్టునె వెరువక?
నిరవుగ నిటువంటి ఎంత ——

ద తెరుగము పోరే! మ మ్మగడు మీ — రేల జేసేరే?
సరిసరి మేల్మేలు — చాలించు మీ మాట
అరయగ డబ్బర — అమ్మమ్మ జెల్ల! మే
మెరుగము పోరే! 4

---

1 'పగతో కూడిన మాటలు' అనగా ద్వేషముతో గూడిన పరుషవాక్యములని భావము (చూ ఆంధ్ర వాచస్పత్యము, ద్వితీయ సంపుటము పుట 1655)

క తెరవల తొడదొడలందును
కరములలో నెల్తి మంద్రగట్టుల నెప్పుడో
గొరదొలుచు కరిపింపగ
నురిమంటచేత[1] కాంత ——

ద పొరలుదురమ్మా! తా శాబ న — వ్యథ నుండునమ్మా!
ఎరవశత్వముచే నం — దరములు విడిచి, పి
గ్గరుగక పలుమారు — నురికి సలుకుచేత
పొరలుదురమ్మా! 5

క వెరువక యీ ప్పాలుడు తన
కరములతో నెట్లు మంచగిట్టల నంటున్?
పరువడి నంటెక ఎనిని
గరువక యీ తల్లుల తొడలు ——

ద గరచినదేమే?[2] యీమాట లె — క్కడనైన నిజమే?
ఒరపి కానక తొల్లి — నంటిన బిడ్డను
గరువ కూరకె యుండి — కాంతల తొడలలో
గరచినదేమే? 6

క ధరణిని నీ సుతు మాయల
నెరుగవు నీవైన, మేము నెరుగ విచేవో?
మరి మరి యెంచిన దింతయు
తరిగొండాధీశు డెరుగు ——

ద తరుణి యశోదా! నీకొడుకును — దండించరాదా?
మురిసి మురిసి, పి డె — మెరుగడనుచు, మమ్ము
తరుమసెచ్చుట నీకు — ధర్మము గాదమ్మ!
తరుణి యశోదా! 7

---

1 'ఉరియునట్టి మంటలు' ఉరియు — కాలు, చలించు (చూ సూ రా ఆం నిఘంటువు, ప్రథమ సంపుటము పుట 691)
అనగా మండుచున్న మంటలవలె చలించుచు అతిశయించు బాధలని భావము
2 'కరచిన విషయ మెట్లు?' అనగా 'ఏలాగున కరచును?' అని యర్థము

క అను వారల నదలింపుచు
తనయుని దగ్గరికి బిలిచి దయ దళుకొత్తన్
ఘన మురగ లాలింపుచు
నెనలేని మోదంబున మీర నిట్లని పలికెన్

యశోదా కృష్ణుల సంవాదము

ద్విపద ఇది యేమిరా కృష్ణ! — యీ వూరి సతులు
కొదుకక నీ మీద — కొదన లెంచెదరు ?
దబ్బరో, నిక్కమో — తథ్యంబుగాను
తప్పుబు నొందక — తగి దెల్పు మిపుడు
శ్రీ అరిగొండ న్ృ — సింహుని తోడె
ని తప్ప జెప్పరా — నేడు శ్రీకృష్ణ!

(వ అని పల్కిన గోపెమ్మతో శ్రీకృష్ణు డిట్లనుచున్నాడు)

దరువు, ఆదితాళం

అమ్మా! నావూల నిజమె గోపెమ్మా! నారి మాతలు దబ్బరలమ్మా!
నే నింటె వుంటిగదమ్మా! నారిం డ్లేమెరుగుదునమ్మా ?
తేరకు నను దిత్తేరమ్మా! అరిగొందాధిపుతోరమ్మా!
నే దురుకుశాయులేదమ్మా! నను కొత్తవొద్దు గోపెమ్మా!
నను కొత్తవద్దు గోపెమ్మా! 1

నేనూ నిన్ను గొడ్డుమీరి కన్నానూ, యెంతో నిక్షేపముగానూ
నిన్నింటు జూచుకున్నానూ, నిను ఎరులంటే పినలేనూ
పొరుగిండ్లకు నిక బోలేనూ, నిను బూచికి పట్టిచ్చేనూ
అరిగొండాధిప! యింట్లోనూ, నీవుంటె నిన్నేమననూ
నీవుంటె నిన్నేమననూ 2

నేనూ యెవరింటికి చాలపు బోనూ, యింటోనే రామునితోనూ
నే నాట్లాడుతు వుంటానూ, బూచిక్కర వచ్చితేనూ

* ఈ దరువులో యశోదాకృష్ణుల సంవాదము ఆప్యాయకమగు రీతిని మనోజ్ఞముగా కూర్చబడినది

నన్ను దాచిపెట్టవె ! రాధా, తరిగొండెశిఖరన్నై నేనూ
బూచికి నిండా వెరచేనూ, నను నీవు గావు దయతోనూ
నను నీవు గావు దయతోనూ 3

పేరూపెంపైనట్టి యూవూరూ, లోనుండె గొల్లావారూ
బూచిని దాచినారూ, నిను బట్టిచ్చేమన్నారూ
నీకై పొంచుచున్నారూ, తరిగొండాధీశా ! పోరా
బెట్టాకుంటె యెవ్వారూ, నిన్ను బట్టియ్యలేరూ
నిన్ను బట్టియ్యలేరూ 4

అమ్మా ! బూ చెత్తా వుండూనమ్మా ? అ[రి]టి చెప్పవమ్మా !
తెలిసితే మంచిదమ్మా ! వాని రూ పెత్తిదమ్మా ?
చేసినా మానిటమ్మా ?[1] లేకా పెద్ద గంగమ్మా ?
తరిగొండా హరితోరమ్మా ! దాచకా చెప్పవమ్మా !
దాచకా చెప్పవమ్మా ! 5

చూడు కృష్ణా ! యూ బూచివాడూ, పండ్లిగిలింపుచున్నాడూ
బలు వాకి నోటివాడూ, గోరులు బెంచినాడూ
మించినా గారడీడూ, తరిగొండాధీశా ! వాడూ
నీ కొరకే పొంచినాడూ, నిను బట్టుకోకపోడూ
నిను బట్టుకోకపోడూ 6

యిత్తా బూచివారంతా మత్తామీరి యింటె వున్నత్తా
చెప్పేవు, నన్ను గుత్తాగా నింతో దాచిపెత్తా
తరిగొందాధిపు డేతత్తా జనెనో తే రిందన్నత్తా
వెదకింతో వాంద దిత్తా[2], బూచీని వెళ్లగొత్తా
బూచీని వెళ్లగొత్తా 7

1 'వేపవంటి పెద్ద మ్రానితో తయారు చేసిన బొమ్మయా ?' అని యర్థము తిరుపతి గంగజాతరలో వేపమ్రాని కాండముతో గంగమ్మ ఆకారమును గొప్పగా తీర్చుట ప్రసిద్ధము

2 'వెదకింట్లో వాండ్లు దిట్టా' అనగా బూచికి పట్టియ్యదలచి వచ్చిన వారినిగాంచి, యశోద వారి యెదుట కృష్ణుని కొరకు ఇంట్లో వెదకినట్లు నటించి, యింట్లో లేడని చెప్పి, ఆ వచ్చిన వారిని తిట్టిపంపవలసినదని కృష్ణుని అభ్యర్థనము

నేనూ నీవెందు బోకుంటేనూ చల్లని లాలా బోసేనూ
బంగారు వల్లె గట్టేనూ, సొమ్ములు శానా బెట్టేనూ
కొండెకు పువ్వులు జుట్టేనూ, తరిగొండాధిప! నీవేనూ
నిండా గంధము బూసేనూ, నీకు పాల్‌బువ్వ బెట్టేనూ 8

నేనూ యొక నెవ్వారింటికి పోనూ, బహుభీతి నొందుచున్నానూ
యింతోనే రామునితోనూ నెవ్వలు దాచె యింతోనూ
నేదొడిగి[1] దాగివుంటానూ, దాచివెతికి వొచ్చితేనూ
తరిగొండగిల్లు డింతోనూ తే రావు బోపొమ్మానూ
తే రావల బోపొమ్మానూ 9

పూనూ ధైర్యము నా కొడుకా! మేనూ వణకించే దింకా మానూ
నే నిందె యుండగానూ భయమేమి రా యింటెల్లినూ?
తరిగొండాధీశా! నేనూ బంగారు తొట్లాలోనూ
నిన్నుంచి ముద్దుగానూ జోలాపాటా బాడేనూ
జోలాపాటా బాడేనూ 10

† చూరగా మనవూరి యారావారగా, తేరకు నన్ను
వారుధంతా నిందించినారగా

నే నింతో వుంతె పోరుబెత్తెట్ల గిచ్చినారగా[2]
నిను గానకుండా వారూ, నన్నెత్తుక పోయినారూ
పాలూ[3] తెచ్చినారూ, రామరసమూ[4] చేసినారూ

---

1 'నేదొడిగి' (వేడు + ఒడిగి) అని గ్రామ్యము

† ఈ గుర్తుగల చరణములలో నాలుగుకన్న ఎక్కువగా పాదము లుండుట గమనింపదగినది

2. 'పోరుబెట్టెట్ల గిచ్చినారు' అనగా పోరు బెట్టునట్టుల గిచ్చినారని భావము

3 'పాలు' అనుటకు బాలభాష

4 ఇది యొక రకమగు పానీయము బాదాము పప్పు, సారెపప్పు, గసగసాలు, గులాబిపూలు, ఎండు ద్రాక్ష, ఏలకులు, లవంగములు, చక్కెర, గంజాయి పూలు మొదలగు దినుసులను పన్నీరంటిపై నూరి ఆవుపాలలో కలిపి, అందుండి సారమును వడియగట్టుదురు ఆ సారమునకు 'రామ రస'మని పేరు రమింప జేయునది — అనగా, పరవశింపజేయునది — అను అర్థమున ఈ పేరు దీనికి సార్థకము

Contd

నాకూ దాగించినారూ తానదే తాగినారూ
చాలా మత్తిల్లినారూ, 'తరిగొండాధీశా! మూరూ
కే' పల్కుచున్నారూ, తానేమో జేచినారూ
తా మేమో జేచినారూ 11

నోరీ నురు కృష్ణా! యీవూరి గరితాలు నిన్ను దూరీ
ఎక్కుచు బల్ వెసారీ నిందించి రింగా వారీ
పడుచూ లుంండనా దారీ పోయెద్ది వెన్నా గోరీ
పోతె కొట్టే నీసారీ తరిగొండా నరహారీ!
తరిగొండా నరహారీ! 12

† నతూ్తా బుత్తించి నన్ను బతూ్తాకోసి తాను నాచుతూ్తా
సిర్ఫి గందాము బూతూ్తా, మెల్నో పూసరులు వేతూ్తా
నెత్తినా పూలు బోతూ్తా, వెన్నా నోతి కందితూ్తా
వేరిపాలు దాగితూ్తా, నాకు వక్కాకు తీతూ్తా
నా చెక్కిళ్ళ గరుతూ్తా, నాగుత్తు బట్టి చూతూ్తా
సన్నారకె నవ్వితూ్తా, తరిగొండాహరి నూ పాతూ్తా
కురాని[1] నన్నా పతూ్తాకోవాత్తే నే వెరుతూ్తా
కూగూతాలు నే గూతూ్తా, లేచి నే పరిగెతూ్తా
కో రాబోతే నాజాతూ్తా బత్తిర్చమేమో తేతూ్తా

వుంతె నే నురికెత్తుకుంతా యింతికీ వాతూ్తా
నావెంబరీ నరుతూ్తావ చ్చిందు నన్ను రతూ్తా
చేచినా సతుల బతూ్తా, చెంపా లదరగొతూ్తా
చెంపా లదరగొతూ్తా 13

సాధువులు, సన్న్యాసులు, బైరాగులు, మహంతులు, యోగులు మున్నగువారు తాత్కాలికము గా ప్రాపంచిక విషయముల కతీతులై తన్మయీ భావముతో నుండు స్థితత్వము రాను రసమును సేవించెడివారు

1 'నూపాత్తుకురా+అని' అని విభజనము

ఓరా! నాముద్దుతండ్రీ! తేరా[1] యిట్లా మాట్లాడకూరా!
ని న్నుప్పతించేరూరా! పోకళ్ళ నేర్వకూరా!
నీకు దృష్టి తాకిరా! నేనేమి సేయుదురా?
తలగొండాడీశా రారా! మంగళారతిచ్చేరా!
మంగళారతిచ్చేరా! 14

ఆ వె అని యశోద మంగళార తిచ్చిన, కృష్ణు
డనియె నిట్లు గొల్లవనితలెల్ల
నన్ను నుప్పతించినారు గావున పత్తి
కొత్తు కొత్తు కొత్తు గోపిదేవి!

క అని గోపాలుడు తల్లికి
వినిపింపగ, గోపసతులు వెరగందుచు ని
తనయుని మాటల కిప్పుడు
కొనమొద లేదమ్మ[2] నందగోపాలసతీ?

(వ అనిన విని యశోద వారి కిట్లనుచున్నది)

క నా కొడు కుండిన చోటను
మీ కూతుల జేరనిక మెలుపుగ మీ మీ
వాకిండ్లందును (భద్రము)
గా కావలిబెట్టు, డేల కలహించెదరే?

వ అని పలికి యశోద గోపసతుల సముదాయించి పంపించె, నంత మరునాడు గోపసతులు గుమిగూడి పెరుగు చిలుకుచు తమలో దా మిట్లనుచున్నారు

దరువు (జావళి)

చిలుకరమ్మా! చిరచిర పెరుగగా చిలుకరమ్మా! ||పల్లవి||
చిలుకరమ్మా! ము — ద్దుల గోపాలుడు

---

1 'తేరా' అనగా 'తేరకు' (ఊరక) అని యర్థము

2 'కొన మొదలు+ఏదమ్మ' అని విభజనము అనగా 'చివరలేదు; మొదలు లేదు' అని భావము

తులువై కుండలు — ద్రోయక మునుపే ॥చిలుకరమ్మా ॥ఉ ప॥

సందుల గొందుల — యందుఁ పొంచుచు
ముందర కృష్ణుఁడు — మొనయక మునుపే ॥చిలుకరమ్మా ॥ 1

దాగుచు మూగుచు — నాగడపరుచుచు
మీగడ గొని వాఁడు — మెక్కక మునుపే ॥చిలుకరమ్మా ॥ 2

కిలకిల నవ్వుచు — కేలుఁ జూపుచు
బలు కష్టంబులు — బట్టక మునుపే ॥చిలుకరమ్మా ॥ 3

గిరగిర కవ్వము — లరిమురి దిరుగగ
నొరసిన మెరుగుల — నురుగులు గిరగా ॥చిలుకరమ్మా ॥ 4

తరిగొండాధీ — శ్వరుఁడగు వేంకట
గిరి నిలయుండగు — కృష్ణుఁడు వచ్చీ[1] ॥చిలుకరమ్మా ॥ 5

వ అని యిట్లు పెరుగు చిలుకుచున్న సమయంబున కృష్ణుండు క్రమ్మర గోపసతులమీద దాడివెడలి, యాడుచు పాడుచు, చల్ల చిల్లాడ నుల్లాసంబున కొల్లకాడై రాగా, నల్లనయ్యను జూచి వల్లవపల్లవాధరలు చెల్లరే! యని తమలో దా మిట్లనుచున్నారు

దరువు, ఆదితాళం

తిరుగా వచ్చెనే! కృష్ణుఁడు — తెరవలారా! వాకిండ్లకు
కరుకు[2] బిగములాలు వేసి — కావిళ్లుంచాదామే! 1
సుట్టుపట్ల పొంచి విని — పట్టి కట్టివేసి, పూని
గుట్టుగా యశోదకడకు — గొంచుపోదామే! 2
తన వెంటా శ్రీతరిగొండా — ధాము డున్నాడను గోపెమ్మా
కనువందాగా వీని మాయ — లపుడూ దెలుసూనే! 3

---

1 'వచ్చిని' అనగా 'రాగలడు' అని యర్థము

2 'కరకు' యొక్క వ్యావహారిక రూపము 'కఠినమైన, గట్టి' అని యర్థములు (చూ. శ.ర. పుట 166)

3 'కావడి'కి వ్యావహారిక రూపము 'కావిడి' దానికి బహువచనము 'కావిళ్లు'.

వ అని పలికి, వాకిండ్లు వేసి కృష్ణునిచుట్టు పరివేష్టించిన గోపికలతో కృష్ణుం డిట్లనుచున్నాడు

దర్వు (ధ్రువం)*

పత్తుతారా ? (మీరు) నన్ను పత్తుతారా ? ॥పల్లవి॥

గుత్తు గుత్తుగా వూత్తారు — కుంతా వున్నారీర మీరు॥పత్తుతారా ?॥ఉ ప ॥

మీ కందలికిని నేను — మిండగారనై వొత్తినీ
నాకు[1] వేలుపిక లేదు — నంగనాచి తొత్తులాల । ॥పత్తుతారా ?॥ 1

పెద్దపెద్ద వాకిండాకు — బీగములాలు బాగా వైచి
పద్దపత్తి మీలు నన్ను — పత్తుతావంతీ రత్తైతె ॥పత్తుతారా ?॥ 2

తరిగొండా నారాచిమ్మని — దాచ్చిన్యాము మీకు లేక
పరగా మాయమ్మ చెంతాకు — పత్తూకొపోతావంతారు ॥పత్తుతారా ?॥ 3

వ అని కలహించినట్టుండి అంతరిక్ష మార్గంబున వారిండ్లలో జొరబడి దధిక్షీర నవనీతంబులు మెక్కి, కొల్లబెట్టి, నానా విచిత్రంబులైన దుడుకులు జేసి, యొక్క ముద్దుపాపని బొజ్జనిండ వెన్నగూరి, వాడు గ్రుడ్లు వెలి కురికి యూపిరి ద్రిప్పలేకున్న సమయంబున కృష్ణుండు అంతర్ధానంబున వచ్చి యశోదచెంత నుండె, నంత గోపసతులు కృష్ణుని గానక, పోయెనని[2] బీగంబులు దీసిపోయి, తమ యిండ్లలో నడిచిన విచిత్రంబులకు వెరగుపడి, యూపిరి ద్రిప్పలేకున్న బిడ్డను గొనివచ్చి యశోద ముందర బెట్టి యిట్లను చున్నారు

---

* ఈ 'ధ్రువ' మనునది 'జావిడి'వలె దరువులలో నొకరకమని తెలియదగును 'ధ్రువపద' మని దీని నామాంతరము

చూ 1) నృత్తరత్నావళి 7వ అధ్యా, 65 శ్లో
11) భరత కోశః, పుట 299

1 'నాకంటె' అని యర్థము

2 'అచటినుండి వెళ్లిపోయెనని' అని యర్థము.

గోపికల ఫిర్యాదు

ద్విపద. ఈ పాప మేమమ్మ — యింతి గోపెమ్మ ?
నీ పాప డిప్పుడు — నీ చెంత నిలిచి
యున్నాడనుచు జెప్ప — చున్నావు నీవు
వెన్న డిప్పుడు నిన్న — విడిచిరా జూచి
వెరచి నాకిండ్లకు — వేవేగ మేము
కరుకు బీగంబులు — గదియింప, జూచి
మాతోను కలహించి — మమ్ము బొంకించి
యే తీరుగానొ తా — నిండ్లలో జొచ్చి
పాలు ద్రావియు చట్ల — పగుల నడంచి
బాలామణుల గూడి — బాలుని సొట్ట
విరియ కుత్తుకబంటి — వెన్న దా గూరె
నరయగా నాబాలు — డప్పుడు గ్రుడ్లు
చాల వెల్కురుకగా[1] — సంకటపడుచు
లీల నూపిరి ద్రిప్ప — లేకయున్నాడు
ఈపాప డేమైన — నిధి నీకె సెలవు ![2]
నీ పట్టిచేతను — నేడు మా పటి
యా తెరువాయె — నింకేమనవచ్చు ?
శ్రీ తరిగొండ నృ — సింహుని తోడె!
కాపురములు జేయ — గాజాల మిచట
మీ పల్లె జాలించి — మేము బోవలసె

(వ అనిన విని యశోద గోపసతులతో నిట్లు పల్కుచున్నది)

క నాపాపడు నా చెంగట
నీ పగిదిని బలునితోడ నిందాట్లాడున్
మా పిన్నవాని కొరకై
యా పల్లెను మీరు విడువనెందుకు ? బోరే !

1 'వెల్కు (వెలికి) + ఉరుకగా' అని విభజనము.

2. అనగా 'ఆ పాపపుణ్యములు మీవే సుమా !' యని భావము.

[వ అనిన విని గోపికలు యశోదతో నిట్లనుచున్నారు]

ద్వరు, ఆటతాళం

గోపెమ్మా! యేమె గోపెమ్మా! ॥పల్లవి॥

గోపెమ్మా! మావల్ల — పాపములేదు నీ
వీ పట్ల మామీద — కోపము జేయకు ॥గోపెమ్మా॥అ ప॥

యిట్టి లోకాతీతు — డీవూరిలో బుట్ట
బట్టి మా బ్రతుకులు — బంగారమై పోయనే! ॥గోపెమ్మా॥ 1

బాలకుడని నీవు — భావింపుచున్నావు
బాలుడు గాడు నీ — పాదములాన వో ॥గోపెమ్మా॥ 2

చిన్నికుర్రలను — జూచితిమమ్మ! భూమిలో
నిన్ని నేర్చిన కుర్ర — నెరుగ మెచ్చోటను ॥గోపెమ్మా॥ 3

రమణిరో! యివి మత్స — రంపు మాటలుగావు
క్రమముగా నడుగు మి — క్కడివారి నెల్లను ॥గోపెమ్మా॥ 4

పొద్దైనా[1] తరిగొండ — పతితోడె! నీ బిడ్డ
మీద దబ్బరచాడి — మేము జెప్పలేదే! ॥గోపెమ్మా॥ 5

ద్విపద వెలది! నీ కడుపులో — వ్రేలెడు బిడ్డ
కలుగునా? యని మేము — కన్నదేవళ్ళ
నురుభక్తితో వేడు — చుంటి మీవరకు
తరిగొండహరి మీకు — తనయు నిచ్చుటకు
ముదమందుచుండగా — మొనసి నీ కొడుకు
విదితంబుగా జూడ — విపరీతుడయ్యె
నీడు జేసిన పనుల్ — వివరంబుగాను
చేడె! నీతో మేము — చెప్పనేలేదు

---

1. 'నిలుకడయైన' అనగా 'శాశ్వతుడైన' యని భావము.

కొడికొడిగా నిందు – కొన్ని జెప్పితిమి
కడముట్ట నీతని – కార్యంబులన్ని
జెప్పితిమైన[1] బల్ – సిగ్గులచేటు
జెప్పనేటికి ? మాకు – సెలవియ్యవమ్మ।

(వ అనిన విని నందసతి వారితో నిట్లనుచున్నది)

క ఇక్కడ నుండెను బాలకు.
డిక్కడి కెవ్వాడు వచ్చె ? నా పనులెల్లన్
తక్కక నెవ్వడు జేసెను ?
దిక్కే దీమాయ మాకు తెలియదుగదరె।

(వ. అనిన విని యాగోపిక లిట్లనుచున్నారు)

దరువు

ఇక్కడా వీడుండె నంటివమ్మా।
మా యిండ్లాకు వే, రొక్కా డేడనుండి వచ్చెనమ్మా ? 1
సత్యాముగా వీడె వచ్చెనమ్మా।
వగలెన్నో జేసి, సతుల కుచములా బ్రచ్చెనమ్మా। 2
అందారిండ్లపాలు ద్రావెనమ్మా।
యింటింటి కుండ, లడచియడచి పారవైచెనమ్మా। 3
బాలామణులాను బట్టెనమ్మా।
పసిబిడ్డలాకు, భావజునికేళి నేర్పెనమ్మా। 4
వీ డెక్కాడి చిన్నవాడోయమ్మా ?
తరిగొండహరికి వీని, వింతాలన్ని దెలుసునమ్మా। 5

క తక్కక కృష్ణనిరుడుకులు
వెక్కసమై తోచె గనుక, వీనివలన మే
మెక్కడనైనను పోయెద
మిక్కడ నిక నుండవెరతు మిదె సెలవు సఖీ।

---

1 'చెప్పినకైన' అని యర్థము

ంద అని వారు బల్కగా — నపుడా యశోద
విని యిట్టులనియె నో — విరిబోణులార !
హెక్కసుచే[1] మాట — లని యూరు విడిచి
యెక్కడ బోను మీ — కేల ? నాసుతుని
ఏయెడనైన నే — నేమరకుందు
మీయిండ్ల కెటు నన్ను — మించి రానచ్చు ?
వచ్చెబో సతుల నె — వ్వరి నేల వ్రచ్చు ?
వ్రచ్చుబో మీ పాలు — వాడెన్ని ద్రాగు ?
త్రాగెబో కుండ లెం — దరివని నీగు ?[2]
నీగెబో మీరన్న — నేర్పు లే మెరుగు ?
ఎరిగెబో స్మరకేళి — నేరీతి మరుగు ?
మరిగెబో సతుల నె — మ్మామిడ్కని బట్టు ?
పట్టెబో రతి నల్ప — బుమెట్టు బుట్టు ?
పుట్టెబో యిట్టి య — ద్భుతము లిక్కడను
ఇలువెళ్లి నా కొడు — కెందు రాలేదు
తెలియక మీ రుప్ప — తించకురమ్మ !
పుట్టి పుట్టక మున్నె — బుడుతని రచ్చ
బెట్టిన ఫలమేమి — ప్రియమేల మాని ?
తప్పు గల్గిన నేనె — దండింతు సుతుని
ఇప్పు డెక్కడ బోకు — డిండ్లకు జనుడి !
తరిగొండహరితోడ ! — దాక్షిణ్య ముంచి
పొరుగాళ్లకును మీరు — పోకుండరమ్మ ![3]

అనిన విని గోపిక లిట్లనుచున్నారు)

నెలత యశోద ! నీ కొడుకుమీదను సారెకు నిందమాటలన్
వలనుగ జెప్ప నిందు పగవారముగాము. నిజంబు జూచితే

---

[1] 'అక్కసు'కు పూర్వరూపము 'ఆగ్రహము, కోపము' — అని యర్థములు

[2] నీగు = నివర్తించు (తొలగించు) — అని యర్థము (చూ శ.ర, పుట 438)

[3] 'పోక + ఉండరమ్మ !' అని విభజనము.

నలరగ మీరు మాదొరలు, నాప్తులు గావున మామనంబులన్
కలుగునె యెంతకైన పగ కంజదళాక్షునిమీద భామినీ ?

[వ అనిన విని యశోద యిట్లు పల్కుచున్నది]

సీ మీ చిన్నవానికి మా చిన్నిపాపడు
వెన్నగూరెనటంచు వెక్కసముగ
పలికితి రా మాట పాటింప దబ్బర
మరి యిది యక్షిణి మాయగాను
తోచుచున్నది. మంచి నీచిన్ని పాపని
కడుపెల్ల నివురుచు నుడుకునీళు
బోయుము. కరిగి తెప్పున వెన్న డిగిపోవు
పాపని కట ప్రాణభయములేదు

గీ వసుధ యక్షిణి యనెడు దేవతకు మీరు
శాంతిగా జాతరలు జేయు డంత నిచట
పుట్టి పెట్టి విచిత్రముల్ పొలతులార !
వెగ బోరమ్మ ! యిండ్లకు నెలదులార !

ఆ వె అని యశోద బల్క నాకొమ్మ లిట్లని
రమ్మ ! కృష్ణు డిచట నెమ్మదిగను
మమ్ము నల్పసేడు. మా కింక సెలవియ్యు
డనుచు నడుగుచుండి రబ్జముఖులు

గొల్ల గౌడు

ద్విపద ఆ లోన ముసలివా — డగు గొల్లగౌడు[1]
పాల కావడి మూపు — పైన నుంచికొని
గొంగడి ముసుగుతో — గూను వంచికొని
యుంగరపుఁ గట్టె — యూతజేసికొని

1 'గౌడు' అనునది ఒక పట్టపుపేరు కొంత స్థితిమంతులైన గొల్లవారిపేళ్ల చివర 'గౌడు' పదమును చేర్చుట నేటికిని రాయలసీమ ప్రాంతమున వ్యవహారములో నున్నది అట్లే 'గౌడు'లు గొల్లవారిలో కులపెద్దలుగా వ్యవహరించుటయు గలదు

కసరుచు రెండు కు — క్కలు వెంట రాగ -
ముసలిది యున్నట్టి — ముంగిటి కవుడు
పోయి, తా దాన న — ప్పుడు గాన కలిగి
యాయెడ తరిగొంగ — వారి సేయు పనుల
కొరకు గొల్లెమ్మతో — కొట్లాడుచోటి
కరిగి యుట్లయి కో — పావేశమునను

దర్వు, ఆటతాళం

హోశోశి ముసిలాపె! — హోశోశి ముసిలాపె!
హోశోశి ముసిలాపె! — హో ముసిలాపె! ॥పల్లవి॥

కూశికూశి మన — గోపెమ్మతోడ నా
క్రోశముతో నీవు — కొట్లాడేదెమే? ॥హోశోశి॥ 1

కమ్మగా నంబిలి[1] — గాశే కోడండ్లతో
నెమ్మెలు శేసూత — నిందుండావేమే? ॥హోశోశి॥ 2

నాకు కడుపులోన — నాకిలొ[2]తుండాది
నీకు భయము లేక — నే యుండావేమే? ॥హోశోశి॥ 3

సక్కగ తరిగొండ — సామిపూజ శెయ్య
కిక్కడనే వుండా — రీ పాపమేమే? ॥హోశోశి॥ 4

గీ. అనిన విని గౌడసాని యుట్లనియె ముసలి
వాడ! కృష్ణుడు రేపల్లె వాడలోన
పుట్టినప్పుడె కాపురంబులు మునింగె
నావిధం బెట్టు లన్నను నీవు వినుము

దర్వు, ఆటతాళం

ఇంకేటి కాపురమురా? వో ముసిలోడ!
యింకేటి కాపురమురా? ॥పల్లవి॥

1 'అంబిలి' ఇది 'అంబలి'కి వ్యావహారిక రూపము
2 'ఆకిలి' ఇది 'ఆకలి'కి వ్యావహారిక రూపము.

యింకేటి కాపుర ? — మీవూళ్లో క్రిష్ణుడు
మంకువాడై నాతో — మల్లాడవచ్చినా

॥ ఊంకేటి కాపురమురా ? ॥ ॥ఉ ప ॥

పాలాకుండలు గొట్టి — బాలామణుల బట్టి
చీలల్ల ! శిగ్గాలు — జెరచి గాబరజేశి ॥నింకేటి॥ 1

యెరనాగి న్నలనాగి[1] — న్నిరుకువానికాడ
కరిచి బరికి ఆట్ల — గా[2] జేశినాడంట ॥యింకేటి॥ 2

తరిగొండ నరహరి — దాడి మెండైనాది
సారుగూళ్ల కైనాను — పోదాము వలసగా ॥నింకేటి॥ 3

వ అనిన విని ముసలివాడు గోపిదేవితో నిట్లనుచున్నాడు

గీ అమ్మ ! గోపెమ్మ ! మీకు నే(ం) మన్నుపన్ను[3]
నిచ్చి కాపుర మిందుంటి, మింక నుండ
వెరతు, మాపులతోడ వేవేగ కృష్ణ
వంప బోయెదమమ్మ ! యీ వాదులేల ?

వ అనిన విని యశోద యిట్లనుచున్నది

ఆ వె గౌడ ! నీకు ఇంత కోపమేటికి ? (మీరు)
వలస బోవనేల ? వలదు నిలువు.
డర్భకుండు మీ గృహంబుల కిక రాడు
పొందు ! వీనివలస బోవనేల ?

వ అని పలికి, గౌనితోడ నందరికి వీడెంబు లిప్పించి యాదరించి గోపకాంతల నిండ్లకు పంపించి, తదనంతరంబున

---

1 'ఎఱ్రనాగి, నల్లనాగి — అను పేళ్లుగల గోపికలను' అని భావము

2 'ఆటలుగా' అని యర్థము

3 'నేలపన్ను (నివాస శుల్కము)' అనగా ఒకరి స్థలమున వసించుచున్నందులకుగాను ఆ స్థలము స్వంతదారునకు చెల్లించెడి పన్ను నందగోపుడు వ్రేపల్లె కధిపతి గనుక అందు నివసించు గొల్ల లెల్లరు యథోచితముగా ఆతనికి మన్నుపన్ను చెల్లించుచుండిరి,

నందసతి సందియము

ద్విపద అనుమానమున బొంది — యపుడా యశోద
తనయుని తొడమీద — తగ నుంచి, చుంచు
చేతుల దువ్వుచు — చెక్కిళ్ళు నిమిరి
'నాతండ్రి! యీ చిన్న — నాడు నీకింత
యారడి వచ్చె, నే — మందు నావిధిని?
యూరివారెల్ల ని — న్నుప్పతించినను
నే వినవలసె, నీ — నెత్తిన బ్రహ్మ
దేవు డీరీతి వో — దింపుచు[1] వ్రాసె'
నని యిట్లు తరిగొండ — హరి నాదరించి
చనుబాలు ద్రావించి — జాలితో ననియె

దరువు, నీలాంబరిరాగం, ఆదితాళం

నాతండ్రి! యిందరికి వెరచి, భూ — తాలిత! నే నిన్నెందు దాతురా?
॥హా॥ యేమిసేతురా? 1

మెచ్చుతున్న సతులాకు సి — మీద నింత మాత్సర్యము హెచ్చెరా!
॥హా॥ యింత వచ్చెరా! 2

శ్రీకర తరిగొండ నార — సింహుతోడే నీ వింకెందు బోకరా!
॥హా॥ దూరు దేకరా! 3

గీ. అనుచు కృష్ణుని నీరీతి నాదరించి
కన్నులను నీరు నించ, ముఖంబు నిమిరి
యేమి దోచక రోహిణిన్ బిలిచి (మిగుల)
జాలితో నిటుబల్కె నాశ్చర్యముగను

సీ. ఓ రోహిణీదేవి! యొకవారుగాకుండ
పలుమారు నా గొల్లభామలెల్ల

---

1. 'మోదుచు (కొట్టుచు)' అని యర్థము

పలికిన పల్కు లేర్పడ దబ్బరనరాదు
     బుడుత డాయిండ్లకు బోనులేదు
కావున నిజమేది ? కల్లయే ? దీమాయ
     తెలియ దెవ్వారికి, దేవు డెరుగు
ఎన్నాళ్లకో నేను కన్న బిడ్డకు లేని
     నింద వచ్చుటకు నా డెందమెల్ల

గీ వెన్నకై వడి గరగుచు నున్నదిపుడు
   గోపికల నేరమందునా ? కొడుకు నేర
   మందునా ? రెండు దెలియలేదమ్మ ! నాకు
   తెలుపు నీవైన నొకమాట తేటగాను

(వ అనిన విని రోహిణీదేవి యశోదతో నిట్లనుచున్నది)

ఏలలు*

దబ్బారా లాడారు గోప — తరుణాలూ, నీ డెందుబోలే
దబ్బబ్బా ! యిదేమో తెలి — యానే వోహో యశోదా !
                    యద్భూతమై తోచుచున్నాదే ! 1

యీముద్దూ కృష్ణునివలెనే — యేభూతామో యీవూరిలో
తా మహిమా జూపూచు — న్నారే వోహో రోహిణీ !
                    తథ్యామిది దబ్బారా గాదే ! 2

ఆ మాయా నివారాణా మిం — దయ్యేటందూ కందారామూ
గ్రామాజాతర జేయిం — తామే వోహో యశోదా !
                    గంగాకు బోనామూ లిత్తామే ! 3

ఉరగాశైలాధీశుడైనా — తరిగొండా హరికీ మ్రొక్కి
త్వరగా నట్లానే జేయిం — తామే వోహో రోహిణీ !
                    తనయునీ నిందా దప్పింతామే ! 4

---

* ఇందు రోహిణీయశోదల సంభాషణ కలదు

వ అని నిశ్చయించి యా యశోద కృష్ణుని యెమరక నాదరింపుచుండగా, అందొక్కనాడు కృష్ణుడు వ్రేపల్లెలోకి దాడివెడలి పోవుచున్న జూచి యశోద యిట్లనుచున్నది

దరువు

ముద్దుకృష్ణా రారా! వెన్న — ముద్ద లిచ్చే కోరా! ॥పల్లవి॥
హద్దు విడిచి నీవెందు బో — వద్దు వద్దు రారా! ॥అ.ప.॥
పొరుగిండ్లకు బోయి లేసి — పోరు దేక రారా!
యిప్పు, డరసి యింట్లో రామునితో — నాట్లాడుదు రారా!
॥ముద్దుకృష్ణా!॥ 1

పొరుగిండ్లలో పొంచి పెద్ద — బూచి వుంది రారా!
గోర్ల, బరికీ బరికీని బొజ్జంతా — కరిచిపొయ్యా[1] రారా!
॥ముద్దుకృష్ణా!॥ 2

బొజ్జా వాడను, పచాలు — బువ్వా బెట్టే రారా!
ఘెుల, గజ్జాలు వదలీనావి — గట్టిగ గట్టే రారా!
॥ముద్దు కృష్ణా!॥ 3

పరువు లెత్తితెను నిన్ను — పట్టలేను రారా!
గొల్ల, గరితాలు గొట్టేరు, బొజ్జ — కందవాడా రారా!
॥ముద్దుకృష్ణా!॥ 4

తరిగొండహరితోడే కడప — దాటిపోక రారా!
వోరి, దురుసూగా పరువులెత్తక — తులువాబిడ్డా రారా!
॥ముద్దుకృష్ణా!॥ 5

వ అని పలికి కొడుకు నొడిసి పట్టికొని, బలభద్రునితో నాట్లాడుమని నియమించిన, రాముణ్ని జూచి కృష్ణుం డిట్లనుచున్నాడు

---

1 'కరిచిపోవును సుమా!' అని బెదరింపుతో కూడిన హెచ్చరిక

దర్వు*

లన్నా! యింతో కన్నాముచ్చి — లాలుదాము లాలా! ||పల్లవి||
వొరీ, చిన్ని తమ్ముఁరా! — కండ్లామూశే నిందు లాలా!
||అన్నా! యింతో||ఉ ప.||

ఆడరగా నిచ్చోట చిడుగూ — డోరుకుందాము రారా!
గుడుగుడుగుంతా మూరుకుంటా — కూచుందాము రారా! ||అన్నా!|| 1

చిట్లబట్లా కాయూరాను[1] — చేతులు జాచీ రారా!
గిరి, గిట్లాడుద మిందూ — గిరగిర ధిరుగా రారా! ||అన్నా!|| 2

కుందికుంది యూట లారు — కుందా మిందు రారా!
మన, మందమైన గచ్చకాయ — లారుదాము రారా! ||అన్నా!|| 3

పరువూ రెత్తి వొకరీ వొకరు[2] — పత్తుదాము రారా!
ఏన, తరిగొండా నారదిమ్ముని — తాకుదాము రారా! ||అన్నా!|| 4

మృద్భక్షణము

వ. లని యివ్విధంబున రామకృష్ణు లాట్లాడుచు ముద్దులు జూపుచుండి రంత నొక్కనాడు కృష్ణుండు మృద్భక్షణంబు జేయుచున్నం జూచి, రాముడు యశోదతో నిట్లనుచున్నాడు

ఉ తల్లి యశోద! కృష్ణు డల తావుల తావున జేరి ముదంబుమీరగా
నల్లని మంటిపెళ్లలను నవ్వుచు మెక్కుచునుండె నిప్పడే
కల్లని నన్ను దిట్టకుము, కంజదళాక్షుడు వెన్నదిన్న నో
రెల్లను మన్ను మెత్తికొనె, నీడకు బిల్వవె! నీవు జూడవే!

వ అనిన విని యశోద కృష్ణుని చేరబిల్చి యిట్లనుచున్నది

---

* ఇందు శ్రీకృష్ణబలరాముల ముచ్చట (సల్లాపము) కలదు

1 'చిట్లబట్లాకాయూడాను' — అనగా 'చిట్లబట్లకాయ' అను ఆట ఆడుటకు,

2 'ఒకరి నొకరు' అని యర్థము

ఏలలు*

మన్నూ నీవూ దిన్నావాని — మన రాముడూ జెప్పినాడూ
నన్నూగా నిక్కామేనేమిరా ? నా ముద్దూకృష్ణా !
— భయపడాకా నాతో జెప్పారా ! 1

జున్నూ పాలూ నెయ్యి వెన్నా — తిన్నా నోతా చీ ! పీర[1] నే
మన్నూ కోరి తిందూనంటావే ? నా యశోదమ్మా !
— అన్నా వూరి క్కన్నాలు పోవే ! 2

నోరీ ! రామూడన్నామాట — వుత్తామాటంటి వల్లైతే
భోరూనా నీ నోరు దెరువారా ! నాముద్దూకృష్ణా !
— పాలువూవిూరా నేనే చూచేరా ! 3

శ్రీ తరిగొండా వరానారా — చిమ్మచ్చావిూతోడే ! మన్నూ
నే తినాలేదూ, తిత్తానావే ?[2] నా యశోదమ్మా !
— నీవూ నానోరంతా చూరావే ! 4

వ. అని కృష్ణుండు నోరు దెరచి అనేక కోటి బ్రహ్మాండంబులు తన నోట జూపిన, యశోద భయభ్రాంతయై రోహిణితో నిట్లనుచున్నది

ద్విపద ఇది యేమొ రోహిణి ! — యీా చిన్ని శిశువు
వదనంబులో ధర — వన వహ్ని పవను
లాకసంబును, మహ — త్త్వాహంకృతులును
లోకపాలకులును — లోకముల్, నదులు
వనధులు, దీవులు — వన పర్వతములు
ఘన సూర్య సోమ న — క్షత్ర పంక్తులను
పొసగి చరాచర — భూత జాలములు
పసమీర గలిగిన — బ్రహ్మాండ తతులు
చూచితి, నటుగాన — సుతుడు వీడనుచు

* యశోదాకృష్ణుల సంవాద మిందు వర్ణింపబడినది
1 'ఛీ ! పీడ' అని యర్థము
2 'తింటానావే ?' — అనగా 'తిననే తిన' నని భావము

చూచుట దోష, మ — చ్చుగ వీడు పరమ
పురుషుం డనుచు నెంచి —పూజించి మ్రొక్కి
పరమ పదంబున — బ్రాపింపవచ్చు
పర్చుకుడని వీని — నల్లిబిల్లిగను
నిర్చయంబున నెత్తి — నే సాకుచుంటి
నాపాలి తరిగొండ — నరసింహు డితడు
పాపడుగాడన్న, — బలభద్రు తల్లి
తనలోనె తా నద్బు — తంబు నొందుచును
దనరార నాయశో — దకు నిట్టు లనియె

ఆ వె భ్రాంతిపడితివేమొ బాలుని వదనమం
దిన్ని గలిగియుండు టెందు గలదు ?
పరమ పురుషు డేడ ? పసిబిడ్డ డేడ ? నీ
వుప్పతింపవలవ దో యశోద !

వ అని పలుకుచున్న తల్లులమీద వైష్ణవమాయ గప్పి, పూర్వ నిశ్చయంబును
మరపించి, కృష్ణుం డాట్లాడుచుండె. నంత నొక్కనాడు యశోద పెరుగు
జిలుకుచుండగా కృష్ణుం డిట్లనుచున్నాడు

దర్వు (కాపిరి)

అమ్మయ్యా చాచీవే ! నా టా — జ్జంతా వారెనూ[1] ॥పల్లవి॥
పెరుగు, గుమ్మ గుమ్మమంతా చిలుకు — కుంతావుంతే యెత్తనే ?
॥ వా యమ్మయ్యా ॥ఉ పే ॥

మజ్జిగా చిరాకవద్దు — మంచాముమీదా గూచుంది[2] ॥యమ్మయ్యా॥ 1
వులులుక్కి పానూలు ణేత్తా — వుంతే కోపాము వత్తుంది॥యమ్మయ్యా॥ 2
తరిగొందాచామీతోరే ! నే — తాళలే నాకాటిచాత ॥నమ్మయ్యా॥ 3

---

1 'వాడెను' అని యర్థము

2 'గూర్చుండి' అని యర్థము

వెన్న దొంగ

వ అని కవ్వంబు బట్టి చిలుకనియ్యక చలంబుజేసిన, కొడుకును తొడపై నిడికొని చన్నిచ్చు సమయంబున పాలు పొంగిన చల్లార్చుటకు కొడుకు నందుంచి యశోద లేచిపోయిన, కృష్ణుండు దధికుంభంబులో వెన్నమెక్కి తత్కుంభంబు పగుల నడంచి, పొరుగింటి కురికి వారి వెన్నముద్దలు మెక్కుచు కోతి కిచ్చుచున్న సమయంబున పోయిచూచి యశోద యిట్లను చున్నది

ద్విపద ఓరి ముద్దులవాడ ! — యోదుండగీడ !
యోరోరి ! తరిబాన — యొప్పులు[1] జేసి
వచ్చి నవ్వుచు నూరి — వారింటి వెన్న
నుచ్చిలింపుచు కోతి — మూతి కిచ్చెదవు
చిన్నవాడని కొట్ట — చెయ్యాడ దేను
నిన్ను మన్నింపగా — నీ వింత మించి
తలకొని గోపకాం — తలు జెప్పినటుల
చెలరేగి దుడుకులు — జేయుచున్నావు
సహజ బాలుడ వీవు — సర్వదా గావు
మహిమల పోకిళ్ల — మారి వైనావు
గుణము చేపట్టక — కొడికెక్కినావు[2]
గుణశాలివో లికె — గునిసియాడెదవు
గుణవియు గావు, ని—ర్గుణుడవు గావు
గుణహీన ! నిన్నెట్ల — గురిసేయవచ్చు ?
గణుతించి యేవేళ — గాచుకయుండి
క్షణ మేమరితినైన — జరిగిపోయెదవు

---

1 'వ్రప్పులు' అను దానియొక్క వ్యావహారిక రూపము 'వప్పులు' అనియు నందురు ఉదా టెంకాయ వప్పులు

2 'కొడి' యనగా 'అగ్రము, పై భాగము' అని యర్థములు (చూ శబ్దార్థ్య నిఘంటువు ప్రథమ ముద్రణ, పుట 272)
'కొడికెక్కుట' యనగా 'పరాకాష్ఠ నందుట' యని తాత్పర్యము.

చిక్కించుకొనను పొంచిన వారికెల్ల
చిక్కుదువా నీవు ? — చిక్కులమారి !
చిక్కితి విపుడు నా — చేత బొంకించి
యెక్కడ బోయెద — వింక మీదటను ?
పెట్టు సంజీవియో — బిడ్డలకెల్ల
పెట్టు(న) గాని చె — ప్పినమాట వినరు
తాళుతాళుర ! నిన్ను — తాటించునట్టి
వేళ వచ్చునటంచు — వెరపించి పలికి
తనచేతి సెలగోల — తగ ఝళిపించి
పనిబూని కృష్ణుని — పట్టబోయినను
తరిగొండహరి యశో — దకు చాల వెరచి
పరువు బారుచు, బగ్గ — పడుచు[1] నిట్లనియె

దరువు

అమ్మా ! నన్నూ కొత్తారాకవే ! ॥పల్లవి॥
అమ్మమ్మ యశోదమ్మా ! నన్ను కొత్తరాకవే !
నేను, సమ్మతముగా యింతోనే చాచి దాగుచుంతాగాని
॥అమ్మా ! నన్నూ ॥ఉ ప ॥

పొందుగా పాచాలులువ్వా — బొజ్జనిండా బెత్తితే నే
నెందు బోకా యింతో వుంతా — నే ! అమ్మ యశోదమ్మా !
॥అమ్మా ! నన్నూ॥ 1

'చిన్నావారా ! ర'మ్మనుచు — చేతిలో నీవు బెత్తినా
వెన్నాముద్దా దింతావుంతా — నే ! అమ్మ యశోదమ్మా !
॥అమ్మా ! నన్నూ॥ 2

వూరివారి యింతికి నే — నోలల్లా ! పోలేదుగాని
వూరికె యింతోనే వుంతా — నే ! అమ్మ యశోదమ్మా !
॥అమ్మా ! నన్నూ॥ 3

---

1 'ప్రలిమాలుచు' అని యర్థము ఈ యర్థమున 'బంగపోవు' అను వ్యవహారము నేడును కలదు

మార్తాఋతా లన్నతోను — చిర్తాబత్తా కాయూరూచు
తొత్తాలోనే నూగుచుంతా — నే! అమ్మ యశోదమ్మా!
॥అమ్మా! నమ్మా॥ 4

నా తోరే! శీతరిగొండ — నారదిమ్మచ్చాని తోరే!
౨ తోరే! నే దురుకు చాయ - నే! అమ్మ యశోదమ్మా!
॥అమ్మా! నమ్మా॥ 5

వ అని వెరచి యురుకుచున్న కొడుకును తరిమిపట్టి, కొట్ట[1] చెయ్యాడక రోటికి కట్టివేసిపోయి, గృహంబులో పనులు చేయుచున్న సమయంబున

నలకూబర మణిగ్రీవులు

ద్విపద హరి రోట బద్ధుడై — యందిందు జూచి
వెరచినట్లనె యుండి — నేగ రో లీడ్చి
మును నారదు శాప — మున మణిగ్రీవు
డనువాడు, నలకూబ — రాభిధానుండు
సంగడి సుద్ధులై — జనియించియున్న
సంగజగురు డప్పు — డా రెంటి నడుమ
దూరి రోలీడ్వ, మ — ద్దులు గూలె నందు
నేరుగా నమ్మహా — వృక్షరాజముల
లోనుండి సిద్ధు లా — లో వచ్చి మ్రొక్కి
యా నీరజాక్షున — కప్పు డిట్లనిరి

దరువు

దండమూ స్వామి! దండమూ ॥పల్లవి॥
పుండరీకాక్ష! బ్రహ్మాండ భాండోదర! ॥దండమూ॥అ.ప॥

నీపాదములు సోక — గా పాప మణగె మా
శాపము దీరె నో — గోపాల విగ్రహ! ॥దండమూ॥ 1

1 'కొట్టలో' అని యర్థము

మునుపు నారదు శాప — మున వృక్షరూపము
లను బూనియున్న మ — మ్మెనసి ప్రోచిన స్వామి! ॥దండము॥ 2
తరిగొండాధిప! శేష — గిరివాస! నీపాద
స్మరణ మా కొసగు భా — స్వర సచ్చిదానంద! ॥దండము॥ 3

వ. అనిన విని హరి సిద్ధులతో నిట్లనుచున్నాడు

ద్విపద వినుడు గుహ్యకులార! — విశదంబుగాను
మనుజులు దుర్మదో — న్మత్తులుగాక
తమ తమ ధర్మముల్ — దప్పక సర్వ
సముడౌచు నను నమ్మి — శాంతచిత్తులకు
అలర సాక్షాత్కార — మై కర్మబంధ
ముల ద్రెంచి, యీపుడు — మోక్షంబు, నన్ను
తలచనివారి కై — దలచ నెన్నటికి
ఎలరిత హృదయుడై — చరియించు దేవ
మునివాక్యమున జేసి — మొనసి నన్ దలచు
మనమును మీకబ్బె, ని — ర్మలులైతి రింక
జనుడన్న, తరిగొండ — స్వామికి మ్రొక్కి
చనిరి వారలు ధనే — శ్వరుని దిక్కునకు

వ. అప్పుడు వృక్షంబులు పడిన చప్పుడు విని వచ్చిన సందాదులు అందున్న వారితో నిట్లనుచున్నారు

ఆ వె గాలి వీచలేదు, ఖండింపగా లేదు,
నేల వృక్షయుగము నేడు పడుట
కేమి హేతు? విప్పు డిచ్చట జూచిన
బాలులార! తెలియబల్కు డిపుడు

వ అనిన విని అందున్న బాలకు లిట్లనుచున్నారు

ఆ వె బాలకృష్ణు డిపుడు రో లీడ్చుకొని చెట్ల
నడుమ దూరి రాగ, పుడమిమీద
గూలె మద్దు లన్న కుర్రల వాక్యముల్
దబ్బరనుచు నవ్వి తడయ కపుడు

ద్విపద అ నందగోపకు — దబ్జాక్షు జేరి
పూనిన జాలితో — పొసగ నిట్లనియె
చక్కని తండ్రి ! యి — చ్చట నీవు చెలగి
చిక్కవం డ్రెవ్వరి — చే, తల్లిచేత
చిక్కితివే నేడు — చిన్నారి కృష్ణ !
ఇక్కడ రమ్మంచు — నెదను జేర్చికొని
నెనరు రెట్టింపగా — నెమ్మోము నిమిరి
తనయుని కట్టు న — త్తరి తాను విడ్చి
ప్రియము దీపింప నా — బిడ్డ నెత్తికొని
దయమీర నా యశో — దాదేవి కిచ్చి
జిగిమీర కృష్ణుని — చెక్కిళ్లు నిమిరి
నగుమోము దీపింప— నందు డిట్లనియె

దరువు*

దిట్టాతనమున ముద్దు — పట్టి మొలకు తాడు గట్టి
కట్టాడి ![1] నీవెందు కిట్లా — కట్టిస్తివేవే ? 1

వారివీరి యిండ్ల జేరి — దూరు దెచ్చితే నే ఏని
గారావింపక నీ రోట — కట్టిపెడితివి 2

తాడూ గట్టిన బొజ్జంత — దద్దు గట్టె నిందూ జూడు
చేరే ! యింత బిగ్గ గట్ట — చెయ్యొట్లాడెనే ? 3

దుండాగీడై పొరుగిండ్లలో — దొంగిలించితే యీ సారి
గంగరాజీవు లుండే మాన — కట్టివేతునా ?[2] 4

నన్ను గన్నతండ్రి ముద్దు — చిన్ని బొజ్జ నాడీవుంది
మన్నించి నీ వింకనైన — వెన్న బెట్టవే ! 5

* ఇది నందయశోదా సంవాదాత్మకము

1 'కట్టడి !' — 'కఠినురాలా !' అని యర్థము

2 ఈ ప్రశ్నార్థకమునకు 'తప్పక కట్టివేయుదును' అని భావము

నవ్వుగ యెవ్వారిండ్లకు — నన్ను విడిచిపోకవ్వుంచె
వెన్న పెట్టెగాని, పోతే — వెన్న బెట్టవా 6
నా పాలి శ్రీ తరిగొండ — నరహరి వరముచేత
నీ పాపడు పుట్ట - నా డిట్లెంచుకనేవే ? 7

ద్విపద అనుచు నెందుకు బల్క — నా గోపదేవి
కనుగీటి నగి, పలి — గాంచి యుట్లనియె
ఎదు దుష్టై మన — వెన్న బానంత
నేడు పవ్వలు వేసి — నిగుడుచు పొరుగు
వారి యింటికి బోయి — వైపుగా చేతి
కూరటగా వెన్న - యుట్టందకున్న[1]
రోలు పెరుగవేసి — రూఢిగా నెక్కి
మేలుమేలని యుట్టి — మీదటి వెన్న
ముద్దలు మర్కట — మున కిచ్చి, దాని
ముద్దు జూచుచు నెందు — మురియుచుండగను
వెనువెంట నే బోయి — వేగ జూచితిని
పొరుగువారి గరితలు — మాటి మాటికిని
క్రమముగా నీని దొం — గతనంబు నాకు
గూర జెప్పుచునుందు — రదియెల్ల కల్ల
యనుచు నిన్నాళ్ళు కో — ప్పాడుచునుంటి
కనుగొంటి నీని దొం — గతనంబు నేడు
కావున బూచి కే — క్రమమునసైన
నే నీని పట్టిత్తు — నిశ్చయంబుగను
హెచ్చరికెన్ జెప్ప — డింక మీరనుచు
ముచ్చటగా బల్కు — ముదితను గాంచి
తనలోన నగుచు మో — దమున నందుండు
నమునకు తరిగొండ — హరి కిట్టు లనియె

1 'ఉట్టి+అందకున్న' అని విభజనము

బూచివాడు

సీ. ఓ చిన్ని కృష్ణ! యీ యూరిలోనికి బూచి
 వాడు నిన్ వెదకుచు వచ్చినాడు
పెరుగిండ్లలో నీకు[1] పొంచుచున్నాడు
 చూడరా! నిన్ ఎట్టు చూచిపోడు
మెయిమెత్తి చెంతనె మెలగుచు నీవుండు
 పొరుగిండ్లకు బోకు పొంచునట
పోయితె నను బట్టుకొనుచు నీ మీద
 తెగబడి కరిపిస్తె యొలికెదవు

గీ. పొరుగునున్న కృష్ణుని బుజ్జగించి
ప్రియ[ము]గూర యశోద గోపించి[2] యుండ
దరిగె, పటు మీద ప్రక్కనున్న గుమ్మచెంత
మూసర నాడుచుండి యుండ దాక్కినాడు

ప్రవర చిన్నారి కృష్ణుండు — సింగోలచేత
 ఎన్నగా ... యుండ — ... యుండ
 వెలుగుచు కోటి సూర్యుల — సరిగ వచ్చేట
 జల కార్ణమగు కల — ... వంగి
 తన ప్రతిబింబము — తా జూచి వెరచి
 తన తల్లి కంపించ — తబ్బిబ్బుపడుచు
 తనతల్లి చెంతకు — తడయక వచ్చి
 కనుచు బూచివాడు ... — గా నిట్టు లనియె

దరువు (జావిడి)

బూచివాడు వచ్చెనమ్మా!
యశోదా! నన్ను, దాచిపెట్టు దాగియుంటనమ్మా!

1 'నీకొరకు' అని యర్థము

2 'యశోదను కోపపడి' అని యర్థము

నే నవ్వితే తా నవ్వుతారమ్మా!
నే కొత్తబోతె, తాను నన్ను కొత్తవత్తారమ్మా! 2
నే నొంగితే తా నొంగుతారమ్మా!
నేను లేత్తేను, తాను లేచి నిలువబరతారమ్మా! 3
నేను చూత్తే తానూ జూత్తారమ్మా!
నే వెక్కిరిత్తె, తాను నన్ను వెక్కిరిత్తారమ్మా! 4
తరిగొండ నారసిమ్మ రాయనమ్మా!
యా బాలవాని, తరిమి తరిమి కొత్తవాలెనమ్మా! 5

ద్విపద అమ్మయ్య! బాలివా — రా నీళ్లలోను
నెమ్మదితో నేరు — నిలిచియున్నారు
అల నీలాయబాలిని — అనం బోగొత్తి
సెలవిక యానీళ్లు — జూసవే నాకు
లందు వారుందక — నావల ఒసిన
నిందు నే నుందు, వా — రిందుందెనైన
నిక్కంబుగా నిందు — నే నుంద వెరతు
తక్కక తరిగొండ — దాముతోరమ్మ!

దర్వు

అబ్బబ్బా బాలికి వెరతునమ్మా!—యచోదమ్మా! వో యబ్బబ్బా! ॥పల్లవి॥
ఊ బాలివా రింతా వుంతే — యారానైనా సొంచి వచ్చి
నా బొల్లంతా కరిచిపోయ్యా — నమ్మా! యచోదమ్మా! వో
॥యబ్బబ్బా॥ 1

నాపొదానే కన్ను బెత్తె — నన్ను వారు చూచుతారు
నా మేనంతా ఎనుకూచున్న — దమ్మా! యచోదమ్మా! వో
॥యబ్బబ్బా॥ 2

నాపాలి తరిగొండ — నారసిమ్మచ్చామీ వాని
చూపురానే కానిపిత్తా — రమ్మా! యచోదమ్మా! వో ॥యబ్బబ్బా॥ 3

అనె అనుచు భీతి నొందినట్టి కృష్ణుని జూచి
నవ్వి యా యశోద 'నన్ను గన్న

వాడ! నిన్ను గొట్టవచ్చిన బూచివా
డెట్టివాడు? వెరవ కిపుడు జెపుము'

ద్విపద అని గోపిదేవి అ — న్నంగిని, కృష్ణు
డనుకంద నిట్లనె — నా బూచివాడు
అచ్చమై సటువంటి — యాణిముత్యముల
కుచ్చులు, బంగరు — కుచ్చులు మెరయు
కరమొప్ప నొక కొండె[1] — గట్టుకున్నాడు
తరుణముగా వెల్గు మ — కరకుండలంబు
ధళధళ్యముమీర — ధరియించినాడు
జాళువా తళుకుల — నందిదండలును
దొరార నాగబం — ధము, కంకణము
లును, మణిముద్రిక — లును దాల్చినాడు
ఎరదివ్య మణిహార — హారంబు తోడ
సరిపెణ పులిగోరు[2] — సవరించ, బొట్టు
వెలిగింప[3] మెరనింద — వేసుకున్నాడు
తిలకంబు చొగసుగా — దిద్దుకున్నాడు
బంగారు నడికట్టు[4] — బంధించి, దాని
చెంగుల పూలకు — చ్చులు గట్టినాడు
తోచక యుగళి వి — లొంటర టన్ను
చూపువారిని తాను — చూచుచున్నాడు

1. రాణులు తోసగువారు మొగముతట్టు వేసకొనెడు వెంట్రుకల ముడి (చూ శ.ర, పుట 197)
చిన్నపిల్లలకు ముఖమువైపు వేసి చుట్టెడి జడను 'కొండె' యందురు 'కొండెజడ, కొండెసిగ' మొదలగునవి దీని పర్యాయపదములు

2 'పులిగోరు పొదిగిన సరిపెణ (బంగారు గొలుసు)' దీనినె పులిగోరు పతకమనియు నందురు

3 ఇచ్చట 'వెలిగింపగ' ప్రేరణార్థకము కాదు ఇది 'మేలిల్లు, రంచిల్లు' అనువానివలె స్వార్థకము 'ప్రకాశింపగా' అని యర్థము

4 'నడికట్టు'

నన్నెవి మోయువాడు — నవ్వుచున్నాడు
చల్లగా చెలగాల — చేయుత్తవాడు
కట్టబోయినవారి — మొత్తుచున్నాడు
ఎట్టబోయినవారి — ఎత్తుచున్నాడు
నా రెప్పు రెండుండు ? — నా రెమి శేయు ?
నా చెంత యుండుటకి — వచ్చియున్నారు ?
మొనసి తెల్పుమటంచు — ముద్దుగా నడుగ
విని, పల్క నగి నాతుక్ — సీక్షించ పలికె

దరువు, కాంభోది(జి) రాగం, అట తాళం

సర్వాంతరాత్మై యుండు — నిలిచి యుండ[రీక] ముద్దుకృష్ణా !
వాడు, పూర్వమందే మాయ — బూచని గన్నాడు ముద్దుకృష్ణా !

నాసి . చిని మేను — వరించినందున ముద్దుకృష్ణా !
ప్రాణ మన్మో ప్రేమింగి — పోవచ్చినారా ముద్దుకృష్ణా !

. ఎర . . రిగొంట — నారి వా . మైయుంది ముద్దుకృష్ణా !
నా ప్రాణ ! నీ వెందు నను వీడిపోవద్దు ముద్దుకృష్ణా !

ద్విపద అని బూచివృత్తాంత — మవ్వు డా యశోద
తనయుని చెరిగించ — తగ నిట్టు లనియె
నా యన్న ! వినుమింక — నను నీవు విడిచి
. యుతెవ్వైన ని — వ్వాడు నీళ్లకడవ
తోవల నీవు వ — లోకించుచుట్టి
గోపాలబాల నిన్ — గొట్టకపోదు
తరిగొండహరి తోడె — దబ్బరగాదు
పెరుగిండ్లకిక నీవు — పోకురా కృష్ణా !

(ఏ అనిన తల్లితో కృష్ణు డిట్లనుచున్నాడు)

ఆ వె నీళ్ల కడవలోను నేడున్న బూచిని
చూచి వెళ్లగొట్టి, బూచి లేని

పిల్ల వలె నావు, నిజముగా నందాక
నన్ను యిచట నుంగనమ్మ! నేను

(ఏడ్చి ఏడ్చి యశోద యిట్లనుచున్నది)

ఆవె పిల్లకడవ నూరు లవ్వు చూచిన, బాల
వాడు పిల్లి కనుచున్న నీకు
గాన పిల్ల కడవకో లవ్వు జూడక
యింతవైన బాల యురుకు కృష్ణ!

— అని ఏలిక కొడుకు పాదరింపుచుండె నంత ఆ కృష్ణుడు యశోదతో కృష్ణుడు
ట్లనుచున్నాడు

దరువు (జావిళి)

నివూ నన్నూ పెలువంటివే — పావట్టంట వూ
యింలో, నేనోగాడు పెదూగూక — దేమి యింతాన్నూ? 1
నెప్పంటి వూకుడుకత[1] — నాకు చెప్పవె!
పు, నివ్వురంచు కంక లవ - యిందె వుంటానే! 2
పరిగొంద ధనుని కత — తగ చెప్పవే!
వింటు, పరతెరా యశోదమ్మా న — న్నాదరింపవే! 3

ఊకొడుడు కత

ద్విపద వల వఘ బవ్వ — అని కృష్ణు డడుగ
అని యశోదాదేవి — వేడ్క నిట్లనియె
నవర పుత్రక! వూర్వ — వృత్తాంత మొకటి
యినువంద ఘవ దము — డను మహారాజు
నరుతెన్ను దశరథు — నకు పుత్రుడగుచు
ధరణాస్త్ర ఒనియుంచి — తా బాల్యమందె

1 'ఊకుడు కథ' ఊ కొట్టుచు వినెడు కథకు 'ఊకుడుకథ'లను వ్యవహారము చిత్తూరు మండలమున ఈనాటికిని కలదు

యురురాక్షసాంగన — నొక్క భాణమున
పరిగొన్న లగ్నగాధి — పుత్రుడు చేయు
గసంబు రక్షించి - జనకుని యింట
శివుని చాపము ద్రుంచి — సీతఁ జేకొనియె
నని(న) కృష్ణాగు ముద — మంది యూకొనియె
ఎనకుడు ఎంటగా — ఒని నూర్గమందు
పరశురాముని వాహు — ఎలమార్చి, యాత్మ
పురిచేర ఆగగాడి — పోయి యచ్చోట
జనకాజ్ఞ గైకొని — జనక నందనయు
ంజడు గొల్వ — హరిణ్యమునకు
తరిగెను చన్నమే — ననుచు నూకొనియె
తరుమునలకు 'దైత్య — వరుల నందరిని
ల ద్రుంచి మీను బ్రోతు — నొనుమానవటకు'
మనుచు క్రమించుగా — నభయం బొసంగి
సంవసటి నివా — నము జెసియుండె
నని పక్క రిబరి — యనుచు నూకొనియె
టు రావణుడు — హరిణామై పంచ
వటికి మారీచుండు — వచ్చిన, సీత
మృగము గావలెనన్న — మేలు గ్రహించి
తగ ధనుర్ధారియై — తమ్ముని నచట
కావలి పెట్టి, న్ని — గంబు వెన్వెంట
పోవుచుండెను రఘు — పుంగవుం డనుచు
చెప్పిన ని న్వి — చెంగి యూకొనియె
ఱ్ఱడు ఎవిధ ప్ర — యత్నముల్ జేసి
ఎట్టపోయిన, పట్టు — వడినట్టెయుండె
నట్టాడి మాయ — ప్రకటించికొనుచు
ఘోరశైలములకు — గొనిపోవ, నతడు
మూర్ఛిల్లె, యది యెందు — చారగల రె టనుచు
వటులరాంబకముచే — ప్రాణముల్ గొనగ
కుటిలాసురుడు నేల — గూలుచు నొరలి

'హా లక్ష్మణా! సీత!' — యని పిల్వ, సీత
యా లక్ష్మణుని జూచి — 'యన్న! యిదియన్న
యడకేగు' మన, భ్రాత — కాంతాజ్ఞ బూని
యడవిలో జనుచుండె — నప్పకై యనుచు
తెలిపిన, మదిని చిం — తించు యీకానియెడ
వెలయుగా సన్న్యాసి — వేషంబు బూని
దశకంఠు డరుదెంచి — తన శతభాగ్య
ఫలగూర్ప వంచించు — అరమిడి[1] ధరణి
తనయను బట్టి ర — థంబుపై బెట్టి
కొనిపోయె. నవిని ఖగా — కుటి కుటిలంబు
గాజేసి, రోషసం — కలిత రక్తాక్షి
తేజ పరంపరల్ — దిక్కులు నిండ
గా మించి రేచ సం — గరంబుజేసి
'సౌమిత్రి! లె ంర — చపలుటు[1] లనుము
సత్వర సముపేసె, - యప్పుడా యశోద
పవ్వెల నిల్వక — వాయి పెట్లనియె

దరువు, ఆది తాళం

తేరా లక్ష్మణ! — తే విల్లమ్ములు ॥పల్లవి॥
ధారుణిసుత గాని - దనుజుల పనె నిటు ॥తేరా లక్ష్మణ! ॥ అ ప ॥
దశకంధరు ని — ధ్వరపై గూల్చెద
శశిముఖయగు — జానకి దెచ్చెద ॥తేరా లక్ష్మణ! ॥ 1
అదె వచుచున్నా — డదిగో! దనుజుడు
కొదుకక ధరపై — గూల్చెద నిప్పుడు ॥తేరా లక్ష్మణ! ॥ 2
తిరిగొండన్నకే — వరి నేనైనను[2]
సురరిపు నిక్కడ — నూటిగ గూల్తును ॥తేరా లక్ష్మణ! ॥ 3

'వరుసబెట్టి' అని యర్థము (చూ ఆంధ్రక్రియాస్వరూపమణి దీపిక, పుట 479)
'క్రమముగా' నని భావము
ఇది ప్రతిజ్ఞార్థకము

ద్విపద అని యిట్లు బాలకు — డార్భటించుచును
మొనసి పిరాచే — ముని సెంచుచును
ట్టిపోసముచేయు — పట్టి యందు యని
ఎట్లు హాంక భీతి ఎడి యదా యశో ద
యిట్టు ఎరావే — పితని పే వేళ
ము క్క్యు ఎంపట్లను — బుట్టు చింటించు,
బంజొప్తకుడు నంత — సంజప్త యతుని
అమృత ంభోధి యందు ంచినా యా
ంక పట్టబెట్టు -- ఒకి ధానపుని
నుంచు రక్ష యును — పుంచు గూలవె
ప్రెం త్ సదట ు — ప ఱు పుంచు
గామజ గ్రేడ న — సాను ంకేల
ఎన్నాడముస చేరి -- బరతు చుల్లు
ఎ వ్వుడిపెక్కుదె — ప్రాణ పాలించె
ఎు ల్ల ఎు రంటు -- గుచు కృష్ణుండు
తన తల్లి పడిద - తాను వార్చుండె

వ ఇట్లు పోర్చున్న ముద్దుకృష్ణుని జూచి యశోద యిట్ల నుచున్నది

ఎలలు*

రవాణు డాపహరించె — నా పైడసా ననగానే నీ
వానెవనూటీరవెలారా నా ముద్దుకృష్ణా!
— సిన్న రాముడ వెనేమిరా 1

లంకజాపు గొంపోయెనూ — చవలాచురూ ఉంతా నిన్నూ
ననునూకు నాకూ లగ్గాయ నే! నా యుచాదమ్మా!
— అపుడె రాముడు చిమ్ముా వచ్చెనే! 2

-

* ఈ ఎలలు యశోదాకృష్ణ సంవాదాత్మకములు

ఎరగా నేను వచ్చినప్పుడె — బాగా మాటలాడిరి
తెలుగా ముద్దూమాటా లేమిరా? నో బాలకృష్ణా!
— తెలుగానె మాటాడరా! 3
ఆ రాము లాచెనుకొని — కత్తా గా ఆటాడారూ
నోరూ నా చెప్పారూ ఎలగనే! నో యశోదమ్మా!
— ఆరి నీవూ బాగా చెప్పవే! 4
నే నెంతా చెప్పినగని — నీకూ నోరూ తిరుగాలెదూ
పూని ముందూ శేలానెమిరా? నో బాలకృష్ణ!
— పోగ చెప్పా వినిపించా? 5
నను జెనే పండూపేరూ — సుమూగా నాతో చెప్పితె
నే వెలవాకడి[1] లంతానే! నో యశోదమ్మా!
— నీతో చెప్ప నూత్తాయించానే! 6
పెరయూ తారిగొండా నృహరి — మీదనే భారాము వే
మరువా కె నుంచైన జేసేరా! నో బాలకృష్ణా!
— మందు పెరూ చెప్పరాదురా! 7
ఇవ 'నీవు మందుపేరు నిజముగా చెప్పక
మందు తినను నాకు మనసు రాదు
కనుక చెప్పు' మనుచు కమలాక్షు డడుగగా
నా యశోద యిట్టులనియె నగుచు

దరువు*

నా యన్న! ఎప్పు ఏజైనా — నములెవటరా కృష్ణా?
నీవు, నములేవటరా కృష్ణా?
నా యబ్బా! కంపు వగ నే — నల్లానే గోపెమ్మా! 1
తెచ్చే[2] సరస్వతియాకు — తినేవటరా కృష్ణా?
నీవు, తినేవటరా కృష్ణా!
వప్పి యాకు తింటే చేదు — బాగుండ దోయమ్మా! 2

---

1 'వెరువక + ఆది' అని విభజనము

* ఇది యశోదాకృష్ణుల సంవాదముగల దరువు

2 'తెచ్చేను' (తేగలను) అని యర్థము

త॥ చింతమాని తేనైన — త్రాగేవటరా కృష్ణా ?
నీవు, త్రాగేవటరా కృష్ణా ?
తియగా తేనే, వెన్నైత్తే — తింటానే గొపెమ్మా ! 3

వెన్నా వద్దు, తేనియు త్రా — వించే రార కృష్ణా !
త్రా, వించే రార కృష్ణా !
యన్నా ! వొత్తి తేనె దాగే — దెత్తానె గోపెమ్మా ? 4

పిప్పళ్లతోటి తనె దిని — పించే రారా కృష్ణా !
(తిని, పించు రారా కృష్ణా !)
అప్పప్పా ! కారము దిందు — రంతానే గోపెమ్మా ? 5

గురుతూగా పిగట, పాలు — గ్రోలేవటరా కృష్ణా ?
పాలు, గ్రోలేవటరా కృష్ణా ?
తరిగొండహరితో రేనది[1] — తాగేనే గొపెమ్మా ! 6

కాళీయుడు

వ. అనిన విని నవ్వుకొనుచు యశోద గారవింపుచుండె, నంత కృష్ణుం డట్లనేక వాలలీలయు జూపుచు, బృందావనంబున లేగల మేపుచు, వత్సబకాసుర ప్రముఖ రాక్షసులం జంపుచు విహరింపుచుండి, యొక్కనాడు గోగణంబుల దోలుకొని కాళింది మడుగునకు బోయి, కాళియ విషకలితతోయంబులం ద్రావి సొలిపడియున్న గొవ్వుల, బాలకుల మరల బ్రతికించుకొని నుండకు వచ్చునం జూచి, తద్వృత్తాంతంబు విచారించుకొని భీతిల్లి యశోద కృష్ణునితో నిట్లనుచున్నది

ఏలలు*

మాతండ్రీ కృష్ణా ! కాళింది — మడుగూదిక్కూ పొవద్దందూ
పాతాకాసర్పా మున్నాదిరా ! వో ముద్దూకృష్ణా !
— పైకి బుస్సూమాని యగసీరా ! 1

1 'హరితోరు+ఏను+అది' అని విభజనము

★ ఈ యేలలు యశోదాకృష్ణ సంవాదాత్మకములు

నమ్మాలేరా వినాగానే — భయమూ సిందుచుందూగానా
నే మింటి యుండేలా పొంగ్నేనే ఓ యశోదమ్మా ।
— నీ బొజ్జలో జగతిం గంటినే । 2
సిరికీవాడవూ నాలంక్రీ । — పరగ పసుల మేపే నంటా
పరువూబారుచూ పోవద్దు రా । నా ముద్దు కృష్ణా ।
— పట్టుగా నా చెంతా నుండారా । 3
తరిగొండా నారసింహుల — పరుగానా నే నుంతా గానీ
పెరుగూటన్నా తానా వెట్టానే । నా యశోదమ్మా ।
— పెద్దవాణ్ణిగా నే పెరిగెనే । 4

ద్విపద అనుచు మాయలమాట — లాడి, గోపెమ్మ
మనము రంజిలజేసి — మదుసూదనుండు
పరువాటు వేడ్క ని — మ్మడువున కరిగి,
నెరచి బాలకులు ని — ర్విణ్ణులై చూడ
సరిలేని బంగరు — వలడంబు దొడిగి
నరిగ కుచ్చులతోడ — చాల వెల్గుచును
దట్టమై తగ ఎట్టు — ధట్టు బిగించి
దిట్టదై మించి త — త్తరంబునందు
ప్రబలిన ఘన కదం — బక భూజమెక్కి
ఎబల కంఠీరవ — మపమున నెగసి
క్రోధంబుతో మహా — కుధరం బసూరెక్కి
మాధవు డప్పుడ మ్మడువులో దుమికె

ఇట్లు దుమికిన బాలకృష్ణుని కాళియోరగుండు గరచి యతని దివ్యదేహం బునకు చుట్టుక నియుండె, నంద యశోదాదులు అచటికి వచ్చి, పాముచేత చిక్కి కదలకున్న హరిని జూచి, అందు గోపగోపికావ్రాతంబులు వాపోవుచున్నం జూచి రోహిణీయశోదలు తత్తరంపడుచు నిట్లనుచున్నారు

దరువు

పాముచేత చిక్కినాడు — బాలుడూ, మెదల డింక
ఏమి సేతామమ్మా ? మన — మేమి సేతామే ? 1

కట్లకట్లాపాము నేను — చుట్టగ చుట్టినాది, బిడ్డ
నాకా[1] యుండగాను ప్రాట — కెట్లా లేనావే ? 2
తరిగొండస్వామి ! ఏని — దయతోను రక్షించు' మని
మరువాప్పా కరములెత్తి — మొక్కుకొందావే ! 3

[illegible] అని పల్కి మరియు దుః — ఖాక్రాంతయగుచు
కనుమూసి మెదలని — కమలలోచనుని
గనుగొని పల్కెనర — క్కట ! కృష్ణ ! నీకు
మునుపు వచ్చిన గండ — ములు దప్పిపోయె
ఈపట్టి కీ పాము — గాచుకయుండె
నగర నేటికి భవ — మైన లేదయ్యె
బాలక ! నిన్నిది — ఒట్టిన వేళ
చాల ఓర్చితివి ? — సంకటపడితె ?
తామరసాదర ! — తలచితె మమ్ము ?
ఏమిసేయుదుము ? నే — మెట్లు తరించుదుము ?
పాలంపు పెనుబాము — పట్టు నన్నైన
కాసించు కరువక — కృష్ణ ! నిన్నేల
గరచె ? నీవుండినా — క్రమ్మర మమ్ము
కరుణచే బ్రతికింప — గలవు మేముండ
నిను బ్రదికింపగా — నేర మో తండ్రి !
యనఘాత్మ ! తరిగొండ — హరియైన శేష
శైలనాయకుడు మా — జాలి తా దెలిసి
బాలక ! నిన్నిందు — బ్రదికించవలెను !

న అని పల్కి రంత గిరిప్పి యశోద యుల్లనుచున్నది

దరువు, ఆదితాళం

నా చిన్ని కృష్ణ ! — నా యన్న ! ॥పల్లవి॥
మా చందంబున — నీ నేరముతో
ఏ నెపమున — కెటు జిక్కితివో ?
॥ నా చిన్ని కృష్ణ ! ॥ ॥ఉ.ప॥

1 'నట్ల' అని యుండిన అర్థము మరింత సుగమ మయ్యెడిది

కటకట! నిన్నీ — కాకోదర ముపు
డిటు చుట్టెను, నే — నెటు విడిపింతుర ?
॥ నా చిన్ని కృష్ణా! ॥ 1

నీ ముద్దులు, మరి — నీ జిగి సుద్దులు
నీ మురిపెంబులు — నే నెటు మరతుర ?
॥ నా చిన్ని కృష్ణా! ॥ 2

తరిగొండ నృకే — సరి కరుణను పూ
వెరపు దీర్చి నిను — విడిపింపగలె
॥ నా చిన్ని కృష్ణా! ॥ 3

ద్విపద అని యివ్విధంబున — నపుడా యశోద
యును నెందు తా సుతు — నొయ్యన గాంచి
'హా వంశ భూషణ! — హా నోముఫలమ!
హా వీర! హా ధీర! — హా సత్కుమార!
మున్ను రాక్షసి వచ్చి — మోసంబు జేసి
చన్ను బాలనుచు వి — షంబిచ్చినపుడు
విష విజయుండవై — వెరవని నీకు
విషధిశయన! సర్ప — విషమెక్కె నకట!
నీ మంజు భాషలు — నీ వినోదములు
నీ మన్ననలు జూడ — నే డెందు బోదు ?
మా జోలి లేక ని — మ్మాముడ్కి మైమరచి
ఇయ్యా జల మధ్యమం — దిట్లున్న నిన్ను
కనుగొనుచుండియు — కాయముల్ విడువ
మనఘ! మాయంత క్రూ — రాత్ములు గలరె ?
బిడ్డలు లేకనే — పృథ్వీతలమున
గొడ్డాల[1] మనిపించు — కొనియుండి, తుదకు
నీవంటి సత్కృపా — నిధిని పుత్రకుని

1. 'గొడ్డు + ఆలము' అని విభజనము ఇది ఉత్తమ పురుష బహువచనము 'ఆలు' శబ్దము పరమైనను, రుగాగమును రాకుండట ఇందలి ప్రత్యేకత

గా వేడ్కతో మేము — గన్నంత కేమి
గట్టు కొంటిమి ? యుందు — గలిగి నీవేమి
గట్టుకొంటివి ? కట్ట — కదా కట్టులయ్యె
మా ముద్దులయ్య ! వా — మన్నారు కృష్ణ !
ఏమి సేయుదము ? ని — న్నీ చిన్నవాడె
పాపాత్ములము మేము — పశువుల వెంట
నేప నంపితివి నీ — చే పోర్వలెక,
మాకేల పశువులు ? — మాకేల బ్రతుకు ?
మాకేల తనువులు ? — మాకేల సుఖము ?
†కదలక వెంటనే — గనిపోవు మమ్ము'
అని పల్కి యిరువురు — హా ! యని యేడ్చి
మనములు పరియుండె — మగ్నముల్ జేసి
'పదపద మడువులో — బడుద' మటంచు
పదరి పోవుట జూచి — బలు డిట్లు లనియె

ఆ వె. తల్లిదండ్రులార ! తత్తరము గ వీరు
మడువులోన బడుట మంచిదగునె ?
పాము నదరదట్టి పద్మాక్షుడిక వచ్చు
చూచుచుండు డింక శోకపడక

దివ్య నాట్యము

ద్విపద అని పల్కుచుండగా — నంబుజాక్షుండు
తన దేహమును బెంచి — దండశూకంబు
చుట్టిన చుట్లు వీ — డ్పుచును, తత్పుచ్ఛ
మట్టహాసంబుతో — నదరి చెఫట్టి

† ఈ పంక్తికి ముందుండ వలసిన పాదమొకటి లేఖకుని ఏమరుపాటువలన లుప్తమైనట్లు వ్రాసినబట్టి స్పష్టపడుచున్నది

గిట్టడై గిరగిర — ద్రిప్పి యచ్చోట్ట
గట్టిగా బడవైచి - మునతర యమున
లోపల నించు క — ర్ణోల ఘోషంబు
లాలితమగు మర్ద — ళ ధ్వనిగాగ
బృందావనములోని — భృంగాళిమోత
క్రొంపైన గాయక — గానంబుగాగ
కలహంస శుక పిక — కలకల ధ్వనులు
సలలితమగు తాళ — శబ్దముల్ గాగ
నాకమందుండీ యా — నంద మింపొంద
జోకతో జూచెడి — సుత్రామముఖులు
సరసులై వీక్షించ — సభ్యులుగాగ
సురుదివ్యమణిపట — లోజ్జ్వల కాంతి
మహిత కాళీయఫణి — మంటపమందు
బహువిచిత్రంబుగా — ఎటునటుభంగి
నటయించె వేల్పు లా — నంద మింపొంద
తటుకున భేరికా — ధ్వనులు మ్రోయించి
కుసుమముల్ వర్షించి — కోలాహలముల
వెస ఘటించిరి తాళ — విధి దప్పకుండ,
వర తరిగొండ ని — వాసుడై శేష
గిరివాసుడగు బాల — కృష్ణుడు సల్పు
వింత నాట్యమునకు — వెరగు నొందుచును
సంతోష మొందిరి — సకల యాదవులు

దర్బు, ఆదితాళం

ఆడెనే! కృష్ణ — డాడెనే! ॥పల్లవి॥

పాడుచు నా గో — పకు లందరు తన
వేడుక జూడగ — వింతగ నగుచూ ఆడెనే ॥అ ప.॥

తతకిటు తకఝుం — తదిగిణ ధిమితయని
గతులు[1], చొల్లు[2] లతు — లతముగ మెరయా ॥ఆడెనే॥ 1

చెరుచు చిరుగ — జ్జెలు, నూపురములు
ఘలు ఘలు ఘలు ఘలు — ఘల్లని మ్రోయా ॥ఆడెనే॥ 2

ధాధా ధణంధణ — ధగిత యనుచు గీ
ర్వాణులు నభమున — వరుసగ బొగడ ॥ఆడెనే॥ 3

మణిభూషణములు — మరి మరి కదలగ
ఘణ ఘణ యని మ్రోల — ఘంటలు మొరయా ॥ఆడెనే॥ 4

తారి తకిణఝుం — తకతకిణ తకఝుం
తారి తకిటతక — తాతై యనుచూ ॥ఆడెనే॥ 5

వర తరిగొండ ని — వాసుడు వేంకట
గిరి నిలయుండగు — కృష్ణుడు చెలగ ॥ఆడెనే॥ 6

శరణాగతి

ఉ. అప్పుడు కాళియోరగుని యంగన లా విధమెల్ల జూచి, బల్
తప్పెన కార్యమంచు పరితాపము నొందుచు కృష్ణుపాలికిన్
జెప్పున వచ్చి మ్రొక్కి, బహుదీనత నొందుచు పల్కిరిట్లు మా
తప్పు సహించి, కృష్ణ! యిక తాండవమాడక నిల్పి ప్రోవవే!

వ. అని మరియిట్లనుచున్నారు

---

1 నాట్యమున తాళానుగుణముగా అడుగు వేయుటకు 'గతి'యని పేరు ఇది I ఏకసరగతి II ద్విసరగతి III త్రిసరగతి యని ప్రధానముగా మూడు విధములు ఈ త్రివిధగతుల లక్షణములకు చూ నృత్తరత్నావళి, VIవ అధ్యా, 181–184 శ్లోకములు

2 'శొల్' అను ద్రావిడ శబ్దము దీనికి మూలము 'చొల్లు' అనగా 'తతకిట, తధిగిణ' వంటి వాద్యజతులు (Rhythm-syllables) నాట్యసందర్భమున వీటిని ఉచ్చరించుట (Oral recitation)ను నృత్తరత్నావళికారుడు 'వక్త్రవాద్య' మని పేర్కొనెను (చూ నృత్తరత్నావళి, VIIవ అధ్యా, 12 శ్లో)

దరువు (జావళి)

శరణు శరణా నందాకుమారా!
శరణు శరణా ॥పల్లవి॥

శ్రీకర! దుర్జన — భీకర! వర వై
శ్వాకర! పూర్ణ ని — శాకర వదనా! ॥శరణు॥ 1

సుందర విగ్రహ! — మందరధర! మచు
కుందవరద! గో — విందా! ముకుందా! ॥శరణు॥ 2

వరతరిగొండ ని — వాస! పరాత్పర!
గురుతర వేంకట — కవివరసేవయా! ॥శరణు॥ 3

ద్విపద శ్రీరమాహృదయేశ! — శితగానవేశ!
నారాయణాచ్యుత! — నందకుమార!
నిగమాంత సంచార! — నిరుపమాకార!
భగవంతుడగు నీదు — పదముల క్రింద
వాడయుపై యితనికి — పంచెది, మాకు
కడలేని శోకంబు — గల్గెను గన
మము జూచి బ్రతికించు — మా ప్రాణవిభుని
కమలేశ! నీ పద — ఘట్టనచేత
కడు డస్సి రక్తంబు — గ్రక్కుచున్నాడు
తడవాయె నిప్పు నీ — తాండవ మింక
నాడు చేసిన పెండ్లి — నిజంబుగాదు
నేడు చేయుము తండ్రి! — నీవు మా పెండ్లి
సింగారమొప్పగ — నిన్ బట్టెడింక
నీయాజ్ఞలో నుండు — నేడటగాను
మా మొర లాలించి — మము బ్రోదలించి
ప్రేమతో నిక పతి — భిక్ష మా కొసగు
మని శరణార్థులై — యందరు పద
వనజాతములమీద — వ్రాలిన జూచి

కరుణించి, లెమ్మని — కాళియోరగుని
ఫణములపైనుండి — చెచ్చెర దుమికి
యలఘుశాంతి వహించి — యాత్మ మోదించ
కలికికృష్ణుం డొక్క — కడ నిల్చియుండె

వ అంత కాళియోరగుండు హరికి మ్రొక్కి అపచారక్షమ జేసికొని తన కాంతలతో నిజస్థానంబు జేరె. నంత రామకృష్ణులం దోడ్కొని నంద యశోదాదులు గోష్ఠంబునకు జని సుఖస్థుల నుండి, రందొక్కనాడు హరి బృందావనంబులో నిల్చి వేణుగానంబు జేయుచుండగా విని గోపకాంతలు వారి కెదురుగా బోయి తమలో దా మిట్లనుచున్నారు

మురళీగానము - గోపికల ఆరాటము

ద్విపద సుందరీమణులార ! — చూడు డీ దిక్కు
బృందావనంబులో — ప్రియుడైన నంద
నందను డిప్పు డా - నందించి, ముకుట
కందర్పుడై పూర్ణ — కళలతో వామ
భాగానతానన — పద్మంబు గదుర
బాగుగా డాకాలి — పై సాచినట్టి
చరణనఖద్యుతుల్ — జగతిపై నిండ
శిరమున నవరించు — శిఖిపింఛమూల
అల్లాడ, ఘనకంఠ — హారంబుతోడ
మల్లాడు[1] నవమాన — మాలికల్ వీడ[2]
చెలగి కర్ణావతం — సిత కర్ణికార
కళ దివ్యగండభా — గ ప్రభ మెరయ
కరపంకజాంగుళీ — క్రమనటనంబు

---

1 'మల్ల+ఆడు' అని విభజనము 'పెనగాడుచున్న' అని యర్థము (చూ. శ.ర. పుట 609)

2 'విచ్చుకొనగా' అని యర్థము

సరస స్వరౌఘ భా — స్వర నిర్మలరాగ
జూప, భ్రూయుగళంబు — శోభిల్ల, వార
చూపులతో[1] లోక — సుందరమూర్తి
యాదవపై తగ వేణు — వధరంబునందు
పొందించి యూదుచు — శృంగార
రస ముప్పొంగ, నవ్య — రాగానుసరణ
నెమరు నటియించి — బహు విధగతుల
మనమీది సత్కృప — మానసమందు
పెనగొన కన్నులు — బెళికించ[2] నగుచు
చూచుచున్న దన్న — సొగసు చూచితిరే ?
చాలి వదినెరే — సుందరులార !
శ్రీ తరిగొండ నృ — సింహుని మోవి
నీ తీరుగా నంట — నెడబాయకుండ
మురళి యామునతట — మ్మున నిల్చి మున్ను
చిరముగా తపమేమి — చేసెనో యమ్మ ?

దరువు*

ఏమి తపము చేసెనమ్మా ? — యీ మురళి పూర్వ
మేమి తపము చేసెనమ్మా ? ||పల్లవి||

సోమాంబరు నెపు — డెడబాయక తగ
వేమరు హరిమో — విని బొందెదనని ||యేమి తపము||ఉప|| 1

మునులకైనను బొంద — రాని ఘనతరపదవి
మురళి కెక్కెఁ వచ్చె పూని ?
వనధి సుతకై — నను గలుగుట లరు
దని జను లెన్నుదు — రసురగ ధరపై ||ఏమి తపము|| 2

---

1 'ప్రక్క (ఓర) చూపులతో' అనగా 'కడగంటి చూపులతో'నని యర్థము.
2 'తళతళమని ప్రకాశింపజేయుచు' అని భావము
* ఈ దరువులో ప్రథమ చరణమందలి తొలి రెండు పాదములు పల్లవిగను, మలి రెండు పాదములు ఉపపల్లవిగను పేర్కొనబడియుండుట గమనింప దగినది

తరిగొండ నారసింహు — డైనా శేషాద్రి విభుని
కరుణ దానికి గల్గగానా
హరి యధరామృత — మిగవుగ గ్రోలెడి
గురుతర భాగ్యము — దొరికెను నిజముగ ॥నేమి తపము॥3

ద్విపద ఓయమ్మలార! యిం — కొకమాట వినుడి
మాయా ప్రపంచ ధ — ర్మముల బోనాడి
సారంబులేని సం — సారముల్ విడచి,
శ్రీరమాధిపు జేరి — సిగ్గులు విడిచి
'యేలుమి పద్మాక్ష! మ — మ్మెనయు ర' న్ననుచు
పిలుతమా సఖులార! — ప్రియభాషణముల,
కామమార్గణముల — కనులతో నుంచి
తామరసాక్షుచి — త్తము గరిగించి
చూతమా సఖులార! — సొగసుల మించ,
నూతనమైన వ — నోదంబు కొంత
జేతమా సఖులార! — చిత్తానం దలర
ప్రీతితో కృష్ణుని — బింబాధరంబు
గిరుతమా సఖులార! — కౌగిలిమ్మనుచు
కరములుసాచి యా — ఘనుని చేపట్టి
మురుతమా సఖులార! — ముద్దులుబెట్ట,
సరసంబు లాడుచు — జలజాక్షు వెంట
పోదమా సఖులార! — భూధరంబులకు
నేడియు వెలియక — ట్టమ్మహామహుని[1]
చెనకిన, మనల మ — చ్చిక గనునట్టు
తనవారమని చాల — దయజేసెనేని
సరి దయలేక ర — చ్చల బెట్టెనేని
వరుసగా మన మగ — వారు ప్రాణములు
ఆశింతురా? మన — మటు జేయదగునె?

---

1 'ట్టిమ్మహామహుని' అని యుండిన యతిమైత్రి కుదురును.

యాశయు మెరిగి ప — ద్మాక్షుడు దానె
మనల మోహించి ఎ — న్నినించుదనుక
మన మూరకుండుట — మర్యాద నిజము.
తమకముల్ మానుడీ! — తాళిన గోపు
లమరంగి తెట నీ — శ్లావు గ్రాలు
నంబుజాననలార! — పరిమధ్యలార!
బింబోష్ఠులార! యా — పీతకౌశేయు
డాను బొందుట సుస — వరలబ్ధటములు
ప్రాపయియుండకపోడు — ఎన్నడు ంబవుడు
తకున్న నీకేల — గలుగు నిచ్చోట
మీకు సంశయము చే — మిచ్చె నెమ్మనము
కొందరు బల్కగా — కొందర నంద
ంశలితాత్మలై — క్రమముగా నట్టి
మగువలు తమ తమ — మానసాబ్జముల
నగధరు నాలింగ — నంబు గావించి
ధ్యానించి తత్పర — తంత్రలై చొక్కి
మానిసుల్ తమతమ — మందిరంబులకు
బోయి శ్రీకృష్ణుని — బొందెడికోరకు
పాయని నిష్ఠతో — పార్వతీ వ్రతము
తాము సంకల్పించి తగ నాదరించ
యా పదవతు లస్తు — దగజ కిట్లనిరి

పార్వతీవ్రతము

దర్వు, ఆదితాళం

శైలజాతా! దేవి శైలజాతా! ॥పల్లవి॥

శైలజాతా! నిన్ను సేవమూ — సతతామూ కొలిచేము
బాల గోపాలూని మాకు — పతిని జేసి రక్షంపవె!
॥శైలజాతా॥

శౌరిని మోహించినావుగా — జాలితె రాశెము
పంకజాక్షుడు నా పాల — నిలిచే యంత మోహింపవే!

॥ శైలజాతా ! ॥ 2

శ్రీకర తరిగొండా — శ్రీ నరహరి యుండా
మాకు సిరి గలుగజేసి — మన్నించు ప్రేమ్మము నీకు

॥ శైలజాతా ! ॥ 3

ద్విపద ఓ తల్లి ! శర్వాణి ! — యుర్వీధరేంద్ర
బాల ! జగన్మాత ! — సద్గుణోపేత !
భగవతి ! మా వల్ల — పద్మలోచనుని
మగనిగా వేడియుము — మధుసూదనుండు
యుగమున వెనుక ని — న్నిరవు పూజించి
అగ నేతితో నసం — లంబు లొసగుచును
వెలగి జాతర[1] నీకు — జేసెద ననుచు
ఎతికి, హవిష్యంబు[2] — భక్షించి యుట్లు
మరువ నొప్పరి — మాసవ్రతంబు
నరనాథ ! యుందొక్క — నాడు ప్రొద్దునవె
క్రమమొప్పగ — గోపకామినులెల్ల
యమునా తరంగిణి — కరిగి యొక్కెడను
ఏకాంతమున పెద్ద — నెనసి చేలములు
ప్రకటంబుగ తీర — భాగంబునందు
రాశిగా నుంచి ని — ర్వాణులై, వారి
డపె యన్యోన్య ని — లంబనంబులను

---

1 ఇది 'యాత్రా' శబ్దభవము 'శక్త్యుత్సవము' అను నర్థమున ప్రధానముగ రూఢి గాంచియున్నది (చూ. శ.ర. పుట 312)

2 'నేతితో గలిపి దేవతలకు నివేదించిన అన్నము' 'దేవతాప్రసాద'మని తాత్పర్యము

3 ఇచట 'యన్యోన్య విలంబనంబులను' అని యుండదగును 'గృహీతాన్యోన్య హస్తాబ్జలై' అను పోతన ప్రయోగ మిందుల కాధారము (చూ. ఆంధ్రమహాభాగవతము Xవ స్కం, 813 ప)

రభసంబుచే సోన — రజ గ్రిక్కటం
గుహలు గుభుల్లన — క'రి యుంకుచును
పరతరిగొండ ని — వాసుడై కృష్ణ
గిరిపనుడగు బాల — కృష్ణుని హితు
పాటలు బాడుచు — ఎరగ వొంగారులు
మాటలాడుచును స — ఖ్యాల నిట్లు లనిరి

జలక్రీడలు

దర్వు (ధ్రువం), ఆదితాళం

వేడెలంద రీడ జల — క్రీడ లాడరే! ॥పల్లవి॥
కృష్ణ, దయాలు నీడకు వచ్చు — వాడ ఆడరే!
॥ చేడెలంద రీడ ॥ ఉ ॥

పిలతులార! యామెంగిల్య — పూలు గోయిరే!
యుందు, కలుకూచు నాడ తుమ్మెద — సుమ్ము దోలరే!
॥చేడెలంద రీడ॥ 1

కమలనాళముల మెల్ల — గ గ్రహించరే!
పెద్ద, కమలమూలు గోసి కోసి — గట్టు నుంచరే! [1]
॥చేడెలంద రీడ॥ 2

నల్లకలువా లందు గోసి — నాకందియ్యరే!
ఉల్ల, తెల్లకలువాలన్ని ఎట్టు — తీసి యొసగరే!
॥చేడెలంద రీడ॥ 3

దురుసాగ తరంగములు — ద్రయయున్నారే!
మిరు, పెరువ కొక్కు రొక్కరీని — విడువకుండరే!
॥చేడెలంద రీడ॥ 4

యిపుడు కృష్ణ డిటకు వచ్చె — యెట్లు వుండునే?
మన, తపములన్ని వరుసగా ని — ధరను పండునే!
॥చేడెలంద రీడ॥ 5

---

1. 'గట్టున+ఉంచరే!' అని విభజనము.

తరిగొండ నారసింహుని — శరణు బొందరే!
మనకు, సారిదీగ కృష్ణుని దెప్ప — చూపుమనరే!
॥వెదెలంద ఛల॥

దరువు (కోలాట), అటతాళం

హరికృష్ణ! హరికృష్ణ! హరికృష్ణ! శరణని
యిలరుచు కోలాట లాడుదామా? ॥పల్లవి॥

ఝుమ్మని మన చికు — రమ్ములవలె — కుంచె
ఉమ్మెద కొదముల — తోలుదామా? 1

మన వదనాబ్జము కన్నను — మించేమని యుండే
వనజములను గెళ్ళ — వచ్చుదమా? 2

కళలచే మనగ్రే — ముల ధిక్కరించు ని
కలువరేకుల వట్టి — పులుముదామా? 3

పావనమగు మన — మోవితేనెలవంటి
తావిమకరందము[1] — ద్రావుదామా? 4

మురిపెపు మన భ — హువులను హసించు త
మరనాళముల ద్రెంచి — మరలుదామా? 5

గురుతరముగ మన — కుచముల గెలించి[2]
నెరయు చక్కవలను — అరుముదామా? 6

మదమొప్ప మనపల్ల — ములవలె దగు కొక
నదములా గదలించి — చిందుముదమా? 7

ధర మన పెక్కుళ్ల — కరణ ఎత్తువగాను
తిరుగు నళ్ల సుళ్ల — నోరయుదామా? 8

---

1. తావిగల మకరందము
2. 'పరిహసించి' అని యర్థము

పట్టుగ మన నితం — బమున వెలికె నుండు
నట్టి సైకతములం — దాడుదామా ? 9
లలరాగ మనపాద — ములవెంట నిచ్చోట
కురికె కమఠకులాను — గొట్టుదామా ? 10
రంగుగ [పొం]గు త — రంగమాలికలపై
పొంగి వుయ్యాల లూగు — చుండుదామా ? 11
సమ్మతిగా నలి — లమ్ము నొండొరులపై
చిమ్మన గ్రోవుల — జిమ్ముదామా ? 12
పోడిమి యాలలు - బాడుచు జోడుగా
వేడుకగా నీదు — లాడుదామా ? 13
ఉల్లాసమలర యా — చల్లని జలమెత్తి
చిల్లాపొల్లుగ[1] సగ — జల్లుదామా ? 14
దిట్టముగ నీ — నది నీరు పై కుట్టు
నట్టుగ సేతువ — గట్టుదామా ? 15
శేషాద్రి పతియైన — శ్రీ తరిగొండ నృ
సింహుని కృష్ణుని - జేరుదామా ? 16

ద్విపద అనుచు నొండొరులు గో — పాంగనామణులు
గొనకొని చిమ్మన — గ్రోవుల నిండ
సలిలంబు నించి యా — శ్చర్యంబుగాను
చెలగి యొండొరులపై — జిమ్మి నవ్వుచును
శ్రీకృష్ణు బాడుచు — చెలరేగి మురిసి
ఏకతో విహరించు — నేళ కృష్ణుండు
వారిజనేత్రలు — వారి వేడుకే
వారి మధ్యమున ని — ర్వాణులై యున్న
సరణి నాలించి యు — క్కడికేగి[2], వారు
చరియించు టీక్షించి — సరితరి[3] యనుచు

---

1 'సంక్షోభమగునట్లుగా' అని యర్థము (చూ శర పుట 270)
2 'యచ్చటి కేగి' అని యుండిన యతిమైత్రి కుదురును
3 సరియైన సమయము.

చలికాం(ద్ర కనుసన్న — ఒసి యుండందు
నిలిపి, తానొక్కడే — నిపుణత మెరయు
సుదతు లెక్కడ తను — జూతురో ? యనుచు
పొదలమాటున డాగి — పొంచి లో నగుచు
సల్లలితాత్ముఁ డీ — శ్వరుఁడునై యుండి
మెల్లన నడచుచు — మేను వంచుచును
బాలుని భంగి న — ప్పద్మలోచనల
చేలంబులెల్ల (క్రము — చ్చిరి కొనిపోయి
తరిగొండహరి పొన్న — తరువుపై నెక్కి
తరుణుల చిహ్నముల్ — తగ జూచుచుండె

ఇట్లు గోపకాంతలు జలక్రీడలాఁ చాలించి, కట్టు పుట్టంబులు గానక చలిచేత వణంకుచు తమలో దా మిట్లనుచున్నారు

చీరలు వెదకుట

దరువు, అటతాళం

మనచీర లెవే వోయమ్మా ?
అమ్మా ! యీమాయ యేమే నోయమ్మా ? 1

యింకెట్ల జేతా మోయమ్మా ?
అమ్మా ! యిందెవ్వరుండి రోయమ్మా ? 2

యిందె వుంటి మోయమ్మా !
అమ్మా ! యెవరెత్తుకపోయూ రోయమ్మా ! 3

సుడిగాలి రాలే దోయమ్మా !
అమ్మా ! చుట్టుకపోలే దోయమ్మా ! 4

ముచ్చు లెత్తినా రోయమ్మా !
అమ్మా ! యీపూల జూడూ డోయమ్మా ! 5

ఆ దిక్కు వెదకూ డోయమ్మా !
అమ్మా ! యీదిక్కు జూడూ డోయమ్మా ! 6

జాడలు ఎట్టా డోయమ్మా!
అమ్మా! యేడ బాగా లే దోయమ్మా!

చోరు తిందున్నా రోయమ్మా!
అమ్మా! కోదించిచూడూ డోయమ్మా!

తరిగొండహరికీ మోయమ్మా!
అమ్మా! తక్కక మ్రొక్కు పోందమ్మా!

ద్విపద అని గోపికలు చీర — లందందు వెదకి
కనలేక భీతిచే — కళవళంబంది
తక్కక తమలోను — తా మిట్టులనిరి
ఎక్కడ వోయె నె — డీ చీరలన్ని ?
నాచీర యెట్టిద — న్నను విచిత్రముగ
వ్రాసిన బంగరు — పువ్వుల చీర
నేతరో నాచీర, — నీదెట్టి ? దనన
తళుకుల నొప్పు [ర—క్త]పు వన్నె చీర
కమలాక్షి! నాచీర — కరకంచు చీర
రమణి నాచీర వా — ర బవంతు చీర
సఖియరో! నాచీర — సరిగంచు[1] చీర
ఎకవాణి! నాచీర — పెనుబాల చీర
ఎంనాగ! నాచీర — యెఱ్ఱని చీర
నలువొప్ప నాచీర — నల్లని చీర
లలన! నాచీర తె — ల్లని [చాయ] చీర
కలకంఠి నాచీర — ఘనపట్టుచీర
అని తమతమ చీర — లట్టిట్టి వనుచు
నొనరగా నిరీతి — నొక్కొ రొక్కరికి
జెప్పుచు నోములు — చిన్నజేసికొని
తప్పక తరిగొండ — ధామ! నీవైన

---

1 'సరిగె+అంచు' అని విభజనము

మాపాలిటికి వచ్చి — మాచీరలన్ని
జూపవే ! మానముల్ — [చూర] బోనియక'

వ. ఇట్లు హరికి మ్రొక్కి, మరిన్ని యమునోదా నిట్లనుచున్నారు

సీ. ఈరీతి వెరపగానేల ? యిచ్చోటనే
చోరుల వెదకరే సుదతులార !
పూరుషుడైనట్టి చోరుని ఎట్టితే
సిగ్గులు దక్కునా చెలియలార ?
కోకలన్నియు సేకొని దిగంబ[రలమై]
యిక నెందు పోదమో యింతులార ?
ఇండ్లలో నుండువా రీరీతి దెలిసితే
చీరలు దెత్తురె చేడెలార !

గీ. వారి కిది యెట్లు దెలుసునే వనితలార ?
తెలిసితే తిట్టకుందురా తెరవలార !
మోసపోయితి మికనెట్లు ముదితలార ?
ఇంత బయ మెన్నడెరుగమో కాంతలార !

వ. అని స్వామి నుద్దేశించి యిట్లనుచున్నారు

దరువు, కాంభోది(జి?) రాగం, ఆది తాళం

మాతప్పు సన్నించి — మానము గావవే దైవరాయా !
నీకు, జాతర జేసేము — సద్భక్తితో నేము దైవరాయా ! 1
యిచ్చోటికి పురుషు — [లవరు రాక] మున్నె దైవరాయా !
నీవు, వెచ్చెర వచ్చి మా — చీరలు జూపవే దైవరాయా ! 2
వరతరిగొండని — వాస ! నీ పుణ్యము దైవరాయా !
పరగ కొన్నాళ్లింక — బ్రతికేట్లు[1] జూడవే దైవరాయా ! 3

1. 'బ్రతికే+అట్లు' అని విభజనము.

ద్విపద అని యిట్లు తరిగొండ — హరిని ప్రార్థించి
[తను]వులు గంపింప — తనుకించి, యొకరు
ఒక్కరి నీక్షించి[1] — యో యక్కలార!
ఎక్కడ బోయె నే — డీ యంబరములు?
సుడిగాలి వచ్చి దా — చుట్టి వేచనెనా?
జడియక ముచ్చట — చ్చట డాగియుండి
కొనిపోయిరో గాక — కోమలులార?
పనమెంగు [కి] చటి కి — వ్వాత్రిక్క వచ్చితిమి?
వచ్చినవార మా నననముల్ విడిచి
యచ్చట బెట్టి భ — యంబేమి లేక
నిప్పట నెటిరో — నేల తొచ్చితిమి?
చొచ్చినవార మ — చ్చోటి చేలములు
ఎచ్చట బోయిన — దెరుగ కందరము
ముచ్చట లాడుచు — మోసపోయితిమి
ఇచ్చట కెవరైన — నేతెంచి మనల
నుచ్చికలో జూడ — మనకేది తెరువు?
మందబుద్ధులు బుట్టి — మన కందరికిని
ముందర గతి యేమి — ముద్దియలార?
యనుచు నొండొరులు న — య్యాక్రాంతలగుచు
తనువులు గంపింప — తమ సమీపమున
చేలముల్ గొని పొన్న — చెట్టెక్కియున్న
బాలకృష్ణుని జూచి — బాగాయె ననుచు
పొలతులు మొగమొగం — బులు జూచికొనుచు
తలకొని తరిగొండ — ధాముని మాయ
కనరాదనుచు చాల — కళవళంబంది
గునిసి[2] కొందరితోను — కొంద రిట్లనిరి

---

1. 'గోపికలు పరస్పరము వీక్షించి' అని భావము
2. 'గొణిగి' అని యర్థము (చూ ఆం ద్రి స్వ ము దీపిక పుట 374)

మ్రానిపై కృష్ణుడు - కొలనిలో గోపికలు

దర్వు, ఆది తాళం

ఒదిగినే మానిమీద కృష్ణు డమ్మా!
నేడెంతవాడు? కుదురుగా గూచున్నా డోయమ్మా!

యెందుకుం డెదు వచ్చెనమ్మా?
చూడకపోతె, మీదనే వుంటిమిగదరమ్మా!

వీడు చోరవిద్యవాడే నమ్మా!
లేకుంటె వచ్చె, జాడ గానిపించదటరమ్మా?

వేడుకొని చీర లడుగరమ్మా!
కృష్ణుని మోము, చూడ సిగ్గయ్యెని గదరమ్మా!

సిగ్గు పోనేపోయె గదరమ్మా!
తరిగొండ నార, సింహుని భజన జేయరమ్మా!

క అని కాంతలు లజ్జింపుచు
గొనకొని నదిలోని కరిగి కుత్తుకదనుకన్
తనువులు దాపుచు, కృష్ణుని
కనుగొని మొట్లనిరి చాల కళవళ పడుచున్

ప్రార్థన

శ్లో॥ సూర్యాది గ్రహ తారకాంతరగతం సూక్ష్మాదిసూక్ష్మం, జగ
త్కార్యాకార్య వివేచనం మునినుతం కారుణ్యసద్వారిధిం।
తుర్యాతీతసమాధిపూర్ణ మచలం దూరీకృతాఘం, మహా
శ్చర్యం శ్రీతరిగొండ శేషకుధరాధ్యక్షం భజేఽహం సదా॥

ద్విపద ఓముద్దుగోపాల! — యో శర్మచేల!
ఓమన్మథాకార! — యో మేరుధీర!
తోయజేక్షణ! — నీవు — దొంగవై వచ్చి
మా యంబరంబు లే — మరిన, మ్రుచ్చిలుచు

గ్రక్కున చెట్టెక్కి — కదలి కిచ్చోట
చొక్కము పిమ్మరిలి — జూచుచున్నావు
ఏనినుంచు జేరి - మర్యాద విడిచి
మానవముల్ జాతురే — మగవార లిట్లు?
మునవర్గ! నీకు గా — గా నౌట్ల, నింత
పని జెల్ల దెవరికి — పరికించి చూడ,
కోరి మా [సిగ్గులు] — గొంటి వింకేల?
చీరలనైన మ — చ్చికతోడ నొసగు
మని తరిగొండేశు — నహిశైలపతిని
మొనసి ప్రార్థింప, ని — మ్ముగ కృష్ణు డనియె

ఏలలు*

యీ రీతినీ చోరుడాని — దూరుచున్నా రంతెగాని
చీరాలు నే నెరుగాను పోరే! వో కొమ్మలారా!
— చిడిముడిపాటు లాడకారే! 1

చీరా లెత్తూ కాపోయినా — చోరూడావూ నీవేగానా
చీరాలన్ని మా కందియ్యారా! వో ముద్దూకృష్ణా!
చేరి నిన్నూ సేవించేమూరా! 2

మీ చీరాలు గాలివాత — మింట కెగిరీ పోవుచుంటె
చూచీ తెచ్చి యుంచుంచినానే! వో కొమ్మలారా!
— తేచివచ్చి గైకోని పోరె! 3

తగ్గి తగ్గి నీట లోనూ — తనువూలూ దాచీనా మేమూ
సిగ్గూలేకా వచ్చేదెట్టూరా? వో ముద్దూకృష్ణా!
— చీరలూ దెచ్చి మా కియ్యారా! 4

తరిగొండా నారాసింహుడూ — దండించీనీ మిమ్మిప్పూడూ
సరగునా లేచిచటికి రారే! వో కొమ్మలారా!
త్వరగా చీరాలూ గట్టూకోరే! 5

---

* ఈ యేలలు మొదలుకొని, చెట్టుపై నున్న కృష్ణునకు, నదిలోనున్న గోపికలకు నడచిన సంవాదము విపులముగా వర్ణింపబడినది,

ద్విపద అని పల్కి పని కాంత — లంత రిట్లనిరి
వనజాక్ష! మేము ని — ర్వాణులమైన
కారణము లేచి చ — క్కగ నిల్వలేక
సిలిసిగ్గుతో తోయ — మందున్న మమ్ము
లేచిరమ్మంటివి — లెస్సయె నీతి!
ఈచందమునను మ — మ్మేచుట నవ్వు
నిగమముల్ దెచ్చుటో? — నిర్జరుల్ వేగ
నగము ధరించుటో? — ధరణి బ్రోచుటకొ
హరుని పై కెత్తుటో? — దైత్యుని ద్రుంచి
కరుణచే బాలుని — గాచుటో? ప్రబలి
బలిని బంధించుటో? — పార్థివేశ్వరుల
దలముల గెల్చుటో? సద్ధర్మ చరణి
ఎరగ భూమేలుటో? — ఒలకాలి వగుటో?
కరుణచే మెరయుటో? — కల్కి చిహ్నములు
జేసి యె ఘనము? ఇవా — సిగ్గులు బయలు
జేసితి నేనేమొ — సేయుమానుటకు
సరి సరి! మేల్ మేలు! — చాల్ చాలు. మాకు
తరిగొండనాథ! ఏ — ప్రస్తంబు లేదయా!

(అనిన విని శ్రీకృష్ణు డిట్లనుచున్నాడు)

దరువు (తావిడి) ఆదితాళం

మీ వస్త్రము లందియ్యను[1] — మీకు కూలివాడగాను
కావలసితేను వచ్చి — గైకొనిపోరే! 1

అక్కట! దిగంబరల — మగుచు ఎందుండి నీ మ్రోల
నక్కడికి తేచిరారే — నంబుజేక్షణా! 2

ఏమమ్మ నేను చూడలేదు — మీకు నా కిదేటివాదు
కొమ్మలారా! చీరలు గై — కొని కట్టరే! 3

---

1 'అందిచ్చుటకు' అని యర్థము

యెగ్గంత[1] తెలియక నీ — వెంత రేచరమ్మనన
సెగ్గ మమ్మ తేవనిదు — చన్న కృష్ణా! 4

వనితలారా! తరిగొండ — వాసుడు వీ సిగులు గై
కొనకముందె వా చరలు — కోరి కట్టరే! 5

ద్విపద — అని పల్కు విని భావు — రా హరి జూచి
కను తెరజేసి త — క్కక నిట్లు లనిరి
సరి సరి, మేల్ మేలు — సరసిరుహాక్ష!
సరగున నీ మెచ్చు — జాడలు దెలిసె
శరణనుచున్న మా — సంసారములను
వరియింప దలచెద — వౌర! నీ వింక
గుణవిహీనుడవౌట — గురు తెరుంగకనె
గుణశాలివని నమ్మి — కొనియుంటి మకట!
నీకు హేయములేక — నేడు మా మైన
చేల లెత్తుకొంటివి — కడకు[2] నీరీతి
మానహీనుడవని — మాకెల్ల దెలిసె
[గాని యుం] తటనైన — గౌరవం బెసగ
మా యంబరంబులు — మాకు దెచ్చిమ్మ
మాయావివై మారు — మాటలాడనిని
తరిగొండవారి గోప — తరుణుల జూచి
యురవైన దయ దాచి — యుట్లు పలికె

ఏలలు

ఆకాశానా నెగిరిపొయ్యే — కోకాలు నా [కూ దొరి]కేనా
మాకూ నే నేమిటీ కిచ్చేనే — కో మామ్మలారా!
— రూకాలాకే నమ్మాకానేనే! 1

---

[1] 'ఎగ్గు + ఇంత' అని విభజనము 'ఎగ్గు కొంచెమైనను' అని యర్థము ఎగ్గు = తప్పు, అవమానము (చూ సూ రా అం నిఘంటువు, ప్రథమ సంపుటము పుటలు 766,767)

[2] 'చివరకు' అని యర్థము

రాజాసామూతో నీవూ చీ – రా లమ్మేనం టెనూ మేమూ
రాజూతో జెప్పికాపోమూరా! వో ముద్దూ కృష్ణా!
– రవ్వలేలా ? చీరా లియ్యారా! 2

రాజూతో [జెప్పి] నూ మీ – రారంభించియున్నా రహైతె
రాజెవ్వాడో నాకూ జూపారే ? వో కొమ్మాలారా!
– రాజుకడకూ పోదామూ రారే! 3

రాజూకడకూ బిరబిత్తాలే – రమ్మానె వస్తైతే మేలే!
వ జాగా, దీ మాటా లనకూరా! వో ముద్దూ కృష్ణా!
– వచ్చి మా చీరా లం[దియ్యా]రా! 4

మీకెందూ రాజున్నాడాని – ేకగా నంటరీ ప్లూనీ ?
నాకూ మీరాజూనూ జూపారే! వో కొమ్మాలారా!
– నాటికి మీ చీరా లిచ్చేనే! 5

శ్రీ తారీగొండా వూ నా రా – సింహా! మాకూ రాజానీవే!
ఖ్యాతిగా నన్యాలూ తే[రూం !] వో ముద్దూ కృష్ణా!
– కావున మా చీరా లియ్యార! 6

ద్విపద అన విని శ్రీకృష్ణు – డతివల జూచి
కనుగీటి సలికె నో – కామినులార!
ఎవని వీక్షించి మో – హించితి రిచట ?
ఎవడు మీ హృదయంబు – లెల్ల హరించె ?
మరువ కే పురుషుని – మగనిగా దలచి
మురియుచున్నారు ? మీ – ముచ్చట లెల్ల
తెలుపు డన్యుడగాను – తెలియ బాధ్యుడను
తలపులు మీరేల – దాచెదరింక ?
మొనసి చల్లకు వచ్చి – ముంత దాచినను

1 'బంధువు' అని యర్థము 'బాధ్యుడు, బాధ్యము' అను పదములు సన్నిహిత బాంధవ్యమును దెలుపునవిగా చిత్తూరు మండలమున నేటికిని వ్యవహారములో నున్నవి

ఎని యౌనె ' చెల్మి, యం — బరము గాసీద
[నడిగి]తే లేదన. — నటమొర నేను
నడిగిన ఎచ్చెద — మని ఏూటచేసి[1]
ఎచ్చి కైకొనుడు మీ — వసనంబులన్ని
యిచ్చెద, నీటలో — నిటు నానవలదు
చలిచేత వాతంబు — సంభవించీని
కలకంఠులార ! శ్రీ — క్రమమె రారె ! యనుచు
పలికిన తరిగొండ — పతిని వీ[క్షిం]చ
అలరాకు బోణు లం — దరు నిట్లు లనిరి

దర్వు, ఆట తాళం

చీరాలు కట్టక — నె రీతి ఎత్తుము బాలకృష్ణా ?
మీ రీ, వారి వెడలివచ్చి — చీరలు గట్టరె చెలియలారా ! 1
చేరవచ్చేము ఏూ — చీరలు ఇయ్యిర ! బాలకృష్ణా !
నన్ను, చేరితేగాని మీ — చీరలియ్యను పోరె ! కొమ్మలారా ! 2
తరిగొండవాస ! యెం — తటి ఎర్తయుదవుర ! బాలకృష్ణా !
నన్ను, దురుసుగ మీరింత — దూరితే నెరతునా కొమ్మలారా ? 3

[వ అని పల్కి విని గోపకాంత లిట్లనుచున్నారు]

గీ అయ్యయో ! నీట దేహంబు లదరసాగె
నేమి సేతుమురా కృష్ణ ? ధూర్తి కంట
నూరి ఏగవారు రాకము న్నె రయమున
తెచ్చి మాచీర లీర ! సందేహమేల ?

ద్విపద. అని విని శ్రీకృష్ణ — డతివల ఁజూచి
తనలోన నగుచు న — త్తరి నిట్లు లనియె
వనితలారా ! ఏుగి — నారెవ్వరైన
మొనసి వచ్చిన సిగ్గు — మోసమౌ ననుచు
దిగులు నొందెదరైతె — తెలిసి చూచినను

---

1 'వాగ్దానము చేసి' అని యర్థము

మగువనే నేనైతి ? — మగవాడగానె ?
మీదగ్గరికి వచ్చి — మీకు నన్ చీర
లాదరంబుగ నియ్య — మనుటకు మీకు
సిగ్గులేకను, నన్ను — చెరవచ్చుటకు
సిగ్గంటి రటుగాన — చీర లెత్తికొని
మీకూలివాడనై — మీకిచ్చు పనిక
నాకు సిగ్గయ్యె [ని — నా] తల్లిదండ్రి
యింది ఎన్న బెట్టుదు — రింక మీతోను
మదవతులార ! నే — మాట్లాడ వెరతు
మీ చీర లిచ్చుటకే — మీ మగల్ వచ్చి
మీ చేతులందుంచ — మీ సిగ్గు గాన
వలె, నిందు పర మగ — నడనై నేను
చెలగి మీ చీరలి — చ్చిన సిగ్గు పోదె ?
కొంటెనై   ఎడచి
జంటగా నురలి — చ్చుట నుండు నేళ
నొంటిగా నిచ్చు నే — నుండితినేని
కంటు దోచును మీ మ — గండ్ల కందరికి
కావున నాతోడు — గా మీ మగండ్లు
రావిరి నిచ్చుటకే — వచ్చిన, నాకు
భయము దీరు నటంచు — పలికి, వేణువును
రయ[ము మధు]రాగ — రంబుపై నుంచి
తగ నూది తరిగొండ — ధాము డా చెలుల
మగలను బిలిచె న — మ్మతి నిట్టు లనుచు

ఏలలు

కియ్యో ! యాని ఎసుూ నెల్లా — గెంటా కీ దిక్కూ మళ్లించి
చెయ్యానా నిందూ రండోండ్లాలా ! వో గౌండ్లాలా !
— సరవిలీ జాడుడీ [పెండ్లాలా]

బిరబల్లాతె జలమూలాసా — చారబాడీయున్న రీడాసా
సరగానా సందూ రండొండ్లాలా। నా గొండ్లాలా।
— చక్కగా ఆడుడీ పెండ్లాలా 2

తరిగొండా నారాహరి దీ — అరుణాలా సిగ్గా తిచ్చాటు
చెరనకాముందే రండొండ్లాలా। నా గొం[డ్లాలా।]
— చేపట్టి యెలుడీ పెండ్లాలా 3

ద్విపద. ఓ లిమ్మిగౌడ। యో — హో బొమ్మిగౌడ।
ఓ లస్నిగౌడ। యో — హో కస్రిగౌడ।
ఓ చిక్కగౌడ। యో — హో చుక్కగౌడ।
ఓ చిౘ్రగౌడ। యో — హో కుౘ్రగౌడ।
ఓ బాలగౌడ। యో — హో బుబ్బగౌడ।
ఓ [బయ్య] గౌడ। యో — హో కియ్యగౌడ।
ఓ కోనగౌడ। యో — హో యెౘ్రగౌడ।
ఓ కాసగౌడ। యో — హో కంటగౌడ।
యిందురం డోహో హో। — రాంౘ్రో। యిటంచు
దండగా ధ్వనిజసి — తరిగొండ నృహరి
పిలిచిన వెరచి ఆ — ఓంబోన్మ్తు తెల్ల
వె[లవె] లబోవ్రు — రేగ నిట్లనెరి

దరువు, (ధ్రువం), ఆదితాళం

పిలువావద్దురా। మా ఎదుల పిలువావద్దురా। ॥పల్లవి॥
వారీ। చెలువాకృష్ణా।[1] వారింపు ఎచ్చితె మమ్ము కొట్టే రయ్యో!
॥పిలువావద్దురా।॥ ॥1॥

గుట్టుగా సొవిందు ఎచ్చి — కోక లియ్యుమంటె, గట్టి
రట్టువెట్టే మా మగల — రమ్మాస పిత్తే ఎయ్యియ్యో।
॥పిలువావద్దురా।॥ 1

1 'చెలువను (అందము)గల కృష్ణా।' అని యర్థము ఈ ప్రయోగము 'కలికి కృష్ణుడు' వంటిది చూ పుట 6.

యీ రథసామెల్ల నారి — వారందారూ విన పరువు
బరి వచ్చితే వేమెట్ల — బ్రతుకుదు ? మయ్యయ్యో ! యింకా
॥పిలువావద్దురా !॥ 2

నవ్వగదు తారిగొండా — [నర] హరితోడే ! మమ్మిందు
రవ్వ జేయవద్దు ! మా చీ — రా లిచ్చి సిగ్గు నిల్పరా !
॥పిలువావద్దురా !॥ 3

(ఏ లనిన గోపికలతో కృష్ణుం డిట్లనుచున్నాడు)

ఏలలు

మగలాను నే బిల్చేనాని — మిగుల నొందేరైతే గాని
నే గట్టిగా పిల్చుట మానేనే ! వో కొమ్మలారా !
— వేణునాదమైనా జేసేనే ! 1

పొందుగా వేణువూదీనా — అందరు ఎత్తారుగనా
నెందాకా రచ్చవెట్టేవురా ? వో ముద్దుకృష్ణా !
— యింత నిర్దయా నీకేలారా ? 2

యెంతా నే బిల్చినా రాక — పంతాముతో నంది యున్నా
రింతా నెనరూ లేదిదేమే ? వో భామాలారా !
— యేమి మీకూ నష్టమానేమే ? 3

బిరబిత్తారే రమ్మానూచు — తరుణాలాను చేరా బిలచె
పురుషూ లెందున్నారు తెలుపారా ? వో ముద్దూకృష్ణా !
— ఘూటిపితి ఎదిలో దలపారా ! 4

ఎరపిని చీరాలు విడచి — జలమూలాలో పీదులాడె
తరుణాల మీరెందు గన్నారే ? వో భామాలారా !
— అప్పు చిన్నే లెన్ని యన్నారే ? 5

సమ్మాతముగా తారిగొండా — స్వామి ! నిర్వాణముగా నీవూ
నమ్మూమ్మ చూడావలె నెమిరా ? వో ముద్దూకృష్ణా !
— మంచి, దైలె వత్తామేమిరా ? 6

నిర్వాణులు - గోపాలుడు

ద్విపద అని పల్కు యాకాంత — లందరు ధైర్య
[ము]న కృష్ణు నీక్షించి — 'ముద్దుగోపాల !
ఉచ్చుగా నీవంట — యభిమానవారి
రచ్చ బెట్టునే — రమణీమణులను ?
ఎమ్మెటు గనుట నీ — మానసంబునకు
నమ్మతమ్మైన న — చ్చటికె వచ్చెదము
లోకాత్మ ! నీ యాజ్ఞ — లోనె నిల్చెదము
నాకెల మానవ — మానంబు ?' అనుచు
మానినీమణులు వా — మ కరాబ్జములను
మానరక్షణము స — మ్మతిని గావించ
పాలిండ్లు దక్షిణ — పాణిపద్మములు
చాల గప్పుచు జలా — శయముద్ర వెడలి
వచ్చిన వారి ని — ర్వాణ చిహ్నంబు
లచ్చుగ తరిగొండ — హరి చూచి పొన్న
చెట్టుపై నుం [చిన — చీ] రల మూట
దిట్టడై కొని ప్రాకు — రీతి యుట్టు లనియె

దరువు, ఆదితాళం

నమ్మితమాయనే ముద్దు — గుమ్మలారా !
నే మీ, సొమ్ములైతినె బంగారు — బొమ్మలారా ! 1
మీరు రెండు చేతులెత్తి — మెంతలారా !
నాకు, నెరుపుతో మ్రొక్కవె — [నెలతలారా ! 2
తరిగొం]డ వాసుని తోడె — తరుణులారా !
మాకు, చిరగానా చీర లిచ్చేసె — చెలియలారా ! 3

అవె చిన్నికృష్ణ ! రెండు చేతులతో నీకు
మ్రొక్కుమన్న నిపుడ మ్రొక్కలేము,
మొనసి యొక్కచేత మ్రొక్కుమనిన, మేము
నీకు మ్రొక్కగలము నీరజాక్ష !

[అ వె చేడెలార! యొక్క] చేత మ్రొక్కిన మ్రొక్కు
లెందు కిపుడు మెచ్చు నీశ్వరుండు?
రెండుచేతు లొక్కరీతిగా పైకెత్తి
విరిచి మ్రొక్కుడిందు నెంతవార!

జంపె

ఇటువంటి యన్యాయ — మెందైన గలదటరా కృష్ణా?
కటకటా! కృష్ణ! నా — పటిమ లందియరా! 1
న్యాయంబుగా [నేను] — నీ కింప, మీర ల
న్యాయమిది యని పలుక — నర్థమగునటరే! 2
ఇపుడు చేతులను పై — కెత్తుడని పలికేవు
కపటాత్మ! నీకు కని — కరము లేదటరా? 3
కనికరము నామదిని — కలుగగానె[1], నవ్వి
మనసి నాకెటులైన — మ్రొక్కుమనరానే! 4
తరిగొండవరి! నీకు — తగ మ్రొక్కు తెలియాక
నిరవంద నాదాయ — మేమిరా కృష్ణా? 5

దరువు, ఆదితాళం, మధ్యకాలం

శ్రీకరముగ నా చీర నిచ్చితె — నా కాదాయంబేమే?
మరి, నా కాదాయం బేమె? 1
నా కీ చీర లొసగ నిచ్చిన — నీకూ పుణ్యమురా కృష్ణా!
మరి, నీకూ పుణ్యమురా కృష్ణా! 2
చీరల నా కిచ్చిన నా కాపదల — ని రేమిత్తురె భామా?
(మరి, నా రేమిత్తురె భామా?) 3
తరిగొండాధీశ్వర! నిను పొగిడిన — దిరవుగ నిత్తుమురా కృష్ణా!
మే, దిరవుగ నిత్తుమురా కృష్ణా! 4

---

1 'కలిగినందువలననే' అని యర్థము

ఏలలు

ఎవడూ మగడూగా దలంచి — యిలలో గౌరిదేవి వ్రతము
సవినయముగా జేయూచున్నారే ? వో భామలారా !
— సత్యముగా నాతో జెప్పరే ! 1

లంతటికీ పరుడై విశ్వ — మంతా రక్షింపుచున్న శ్రీ
కాంతు పొందూ గౌరీనామూరా ! వో ముద్దు కృష్ణ !
— గౌరినోమూ నోమినామూరా ! 2

వ్రతమూ సాంగమూగాకానే — వసనమూలూ విడిచీ, నీటా
హితమూగా జొచ్చితిరందునా వో భామాలారా !
– యీ వ్రతా మింకా ఫలించూనా ? 3

వెలయూ గౌరివ్రతమూ జేయూ — ఫలియించే పాట వుపాయూ
మెలమీతో నీ విపుడూ దెలుపారా ! వోముద్దూకృష్ణా !
— చెలగీ మే ముగ్గ జేసేమూరా ! 4

కరమూలూ పైకెత్తి మీరూ — తిరిగొండా నరాహారికీ
వరుసాగానూ నించీ మ్రొక్కారే ! వో భామాలారా !
— వారు వ్రతసలామూ నిచ్చూనే ! 5

ఆ వె మొనసి యొక్కచేత ముందుగా మ్రొక్కెద
మంబరంబు లియ్యి ! మంది కట్టి
యువల రెండు చేతు లమరగా పైకెత్తి
నీకు మ్రొక్కెదమూర నీరజాక్ష !

(వ అనిన శ్రీకృష్ణు డిట్లనుచున్నాడు)

ఆ వె ఒక్కచేత మీరు మ్రొక్కిన నే చీర
లియును ! రెండు చేతు లెత్తి మ్రొక్కి
సీరలడుగు డెను చెచ్చెర ,నిచ్చెద
నెంమి మ్రొక్కకున్న నియును పోరె !

వ, లనిన విని గోపకాంతలు తనుపో ధా మిట్లనుచున్నారు

దరువు. ఆటతాళం

బాలగోపాలుడు — పద్మాతో నున్నాడు
చేలము తీయ జేసి — సేయుదామే ? 1

తిన్నతిన్నగ బోయి — చిన్ని గోపాలుని
పన్నుగ నిక పొంచి — పట్టుదామే ! 2

పట్టబోయిన వీడు — పటువుగాలు గొని మంద
కట్టె బోయిన, వీని — కడ్డమేమే ? 3

కూరిమితో వాని — జేరి, చుట్టును పొంచి
కోరి చీరలు నాచి — కొందామేమే ? 4

తరిగొండ నరహరి — దండసాధ్యుడుగాడు
శరణను టే మంచి — సదుపాయమే ! 5

క. అని పల్కిన సుందరులను
కనుగొని దరహాసవదన కలితుండగుచున్
కనకాంబరు డంబరముల
గొనిపోవుచునున్న జూచి గోపిక తెలిపెన్

వ. శ్రీ కృష్ణుడు జనుచున్న మార్గంబున కడ్డంబుగా బోయి యిట్లనుచున్నారు.

దరువు, ఆటతాళం

గోపాల ! మందకు బోకురా ! సుగుణాకరా !
  నీపుణ్యము, మమ్మా
రాపూరవ్వలు సేయవద్దురా ! యేటి పద్దురా ?
  మేము బ్రదికే వుపాయ
మీపట్ల నీవు చింతించరా ! కరుణించరా !
  మాచీర లందిచ్చి
యాపాద వారించి బ్రోవరా ! సిగ్గు గావరా ! 1

[అగ] రా! యిది యేటి సద్దురా? యేమి రద్దురా?
    యీ సందడి వినీ
మగవాండ్లెంకెవరైన వచ్చేరా, మమ్ము జూచేరా
    వారు జూచితే మేమూ
ఏ గతి నెవ్వరి నెట్లు జూతూమూ? యేమి సేతూమూ?
    మా కిపు డంటియుండే
దిగులు దీరిచి నీవే ప్రోవరా! సిగ్గు గావరా! 2

యేమూ నేరము జేసినామురా! వెరచెమురా!
    కట్టు చీరాలు విడిచీ
మేమూ నీళ్ళలో చొరరాదురా! బుద్ధిలేదురా!
    యీ తప్పు మన్నించి
మామీద నీదయ నుంచరా! పరిపాలించరా!
    వో తరిగొండనగరా
రామా! మమ్మేలైన ప్రోవరా! సిగ్గు గావర! 3

ద్విపద అని భంగిపడెడి[1] గో — పాంగనామణుల
    గని హరి దరహాస — కలితుడై పలికె
    పలిని గోరుచు రతి — పతిని గెల్చుటకు
    వ్రతనిష్ఠతోనుండి — వసనముల్ విడిచి
    నీటిలో జొత్తురె — నియమంబు లేక?
    నేటికి కాత్యాయ — నీ దేవి వరము
    కల్ల జేసుకొగాని — కల్లగునె ఫలము?
    పల్లవాధరలార! — పాణిపద్మముల

---

1 'భంగపడెడి' అని యుండదగును 'బ్రతిమాలుచున్న' అని యర్థము. ఈ యర్థమున రాయలసీమయందలి కొన్ని ప్రాంతములలో 'భంగపోవు' అను ప్రయోగము నేటికిని వ్యవహారమున నిలిచియున్నది.

నెత్తి మ్రొక్కిరి రైన — యా ప్రవరములు
నిత్తు, మీచేలంబు — లిత్తునటంచు
పలికిన తరిగొండ — పతిని వీక్షించి
నలినాక్షు లందరు — నగి యిట్టు లనిరి

దరువు, ఆదితాళం

సిగ్గు లె లెరునయినాగాని — చిన్నికృష్ణున
కిచ్చోట, లగ్గి చేతులెత్తి మ్రొక్కు — దామె వేడ్కనా[1] 1
రెండు చేతు లెత్తి మ్రొక్కే — దుండకుంటెమాని
పెద్ద, కొండగవితో తపమూజేయు -- చుండవచ్చునే! 2
ధైర్యమూన మ్రొక్కకుంటె — కార్యముగా దింకమీద
నార్యు లిచ్చోటికి వచ్చే — రమ్మా! జిల్లారే![2] 3
వదరి చేతు లెత్తబోతె — కదిసిపుట్టే సిగ్గు చేత
వదలి, గుండె లదరూచున్న — విదిగో చూడారే! 4
యేమెత్తైనాగాని చేతు — లెత్తి తారిగొండాహరికి
క్షేమముగా మ్రొక్కకుంటె — సిగ్గు దక్కాదే! 5

వ ఆనిన విని మరిన్నికొంద రతివ లిట్లనుచున్నారు

ద్విపద కాంతలార! యింత — కళవళపడుచు
నెంతసేపుండిన — నీ మాధవునకు
దయబుట్టి మనకు, వ — స్త్రంబు లందియుడు
రయమున మన మంద — రము నొకమాటు
కనుగవల్ ముకుళించి — కరముల నెత్తి
తనువుల వంచి నం — ద తనూజువోము
మొనసి చూడక వేగ — మ్రొక్కి కూర్చుంద

---

1 'మ్రొక్కినచో' అని యర్థము

2 ఇది 'పురే! బాపురే!' — మొదలగువానివంటి ఆశ్చర్యార్థకమగు అవ్యయము

మని నిశ్చయింపుచు — నాకాంతలెల్ల
వరతరిగొండ పై — వాసుడౌ శేష
గిరిధాము నీక్షించి — గెంట కిట్లనిరి

ఆ వె విసర కృష్ణ! మేము కనుగవల్ ముకుళించి
కాయములను వంచి, కరము లెత్తి
తనర నీకు మ్రొక్కెదము ఎవు మాదిక్కు
చూడ కంబరంబు లిడ నుంచు

ద్విపద అని గోపికలు బల్క — నంబుజాక్షుండు
విని, వారియుక్తికి — వెరగునొందుచును
కరము ద్రిప్పుచు శిర — కంపంబుచేసి
పరిహాసంబుగా — పలికె నిట్లనుచు
నెరజాణవార! మీ — నిపుణత నేను
నెరుగుదు కొంతైన — నీ మాటలేల?
చక్కగా లేచి హ — స్తములు పైకెత్తి
మ్రొక్కకుండిన, చేల — ములను మీ కియను
మీ కన్యుడనుగాను — మిత్రుడ గాని
మీకు సంకోచ మే — మిటికి నావెంత?
నయమున[తో] నే చిన్న — నాటినుండియును
ప్రియుడనై మీతోడ — పెరుగుచున్నాడ
మెరయుచు మీలోనె — మెలగుచున్నాడ
మరి నేను చూడని — మర్మంబు లేవి?
ఇచ్చట మీకన్య — లెవ్వరు లేరు
ముచ్చటగా నాకు — మ్రొక్కి చేలములు
[ధరియింపుడ]ని పల్క — త[రిగొండ] హరిని
చిరునవ్వుతో నవ్వి — చేడె లిట్లనిరి

ఏలలు

ఎంతా వేడినానూ చెతూ — లెత్తి మ్రొక్కూడని పలికే
పంతామూ వీడ వింకెట్వారా? వో ముద్దూకృష్ణా!
— బ్రతుకూ బయిలుజేసేవేమిరా?

తక్కాకా కరాము లెత్తి — మ్రొక్కామంటె నన్నూ మీరు
చిక్కా[లు బె] ట్టూతున్నారే! వో కొమ్మాలారా!
— తక్కూ లెప్ప నేర్చుకున్నారె! 2

తరిగొండావాసా! నీ కిది — ధర్మమూగా దోచియుంటె
కరమూ లెత్తి మ్రొక్కేములేరా! వో ముద్దూకృష్ణా!
— నరకూనా మా చీరా లియ్యారా! 3

ఆత్మ నివేదనము

ద్విపద అని గోపభామిను — లందరు ధైర్య
మున కృష్ణదేవుని — ముందర నిలిచి
తొలగక రెండు చే — తులు ముకుళించి
నలువొప్పగా 'నమో — నలినాక్ష!' యనుచు
'తరిగొండపురవాస! — దండశూకాద్రి
వర! విశ్వరూప! స — ర్వజ్ఞ! గోవింద!
పురుషోత్తమా!నంత — పుణ్య! తపంబు
లెరుగము మమ్ము నీ — వేరీతినైన
రక్షించు' మనుచును — రాకేందువదన
లకిణ భక్తితో — నప్పు డిట్లనిరి

శ్లో॥ ఆధారాది పయోరుహోపరి సహస్రారాబ్జ మధ్యస్థితం
బోధానందఘనం వికారరహితం పూర్ణానుభావోజ్జ్వలం।
రాధాలోచనకైరవామృతకరం రాజీవపత్రేక్షణం
స్వాధారం తరిగొండశేషకుధరాధ్యక్షం భజేఽహం సదా॥

చూర్ణిక

శ్రీమదఖండ బోధప్రద సకల నిగమ నిగమాంత శాస్త్ర పురాణేతిహాస ప్రతిపాద్య సచ్చిదానంద సత్య పరిపూర్ణ దివ్య మంగళ విగ్రహం, కమలా పరిగ్రహం 1

ఉరుతర పారీన కమఠ వరాహ నరకంఠీరవ వటుక పరశుధర కోదండ
ధరణ సీరహస్త బుద్ధ కల్కి ప్రముఖ వివిధావతారం, సుజనమందారం 2
సనక సనందన సనత్కుమార సనత్సుజాత ప్రధాన ప[రమ][1] యోగీంద్ర
కోపోదిత శాప సంజాత హిరణ్యాక్ష హిరణ్యకశిపు దశకంఠ కుంభకర్ణ
శిశుపాల దంతవక్త్ర భీకర గర్వాంధకార ప్రభాకరం, బృందారక జన
శ్రీకరం 3
కమలగర్భ రుద్ర కశ్యప వశిష్ఠ శక్తి పరాశర వ్యాస శుక శౌనక గౌతమాంగీరస
అత్రి భరద్వాజ నా[రద శ్రీవత్స][2] కౌత్స భృగు జమదగ్ని వాలఖిల్య
వాల్మీకి విశ్వామిత్ర ముఖ్య మునిబృంద వందిత చరణారవిందం, జగ
న్మూలకందం 4
సహస్ర మార్తాండప్రభా భాసమాన నానామణిగణఖచిత నూపుర కింకిణీ
మేఖలాంగద కంకణ హస్త [శ్రీ గ్రైవేయ][3] హార కుండల మకుట దివ్య
కనకాంబరాలంకృతం, దూరీకృత ప్రాకృతం 5
శంఖ చక్ర గదా ముసల శక్తి యుక్త ధను ర్బాణ ముద్గర భిండివాల పరశు
పట్టిస పరిఘాద్యనేక దివ్యాయుధధరం, శత్రుజనవారూలవ[హీధరం][4] 6
మగధ మాళవ మలయాళ చోళ నేపాళ కొంకణ ద్రవిడ తెంకణ
సాళ్వ సౌరాష్ట్ర సౌవీర కురు కుకురు కోసల పుళింద లాట విరాట
ఘోట కర్ణాట కాంభోజ కాశ్మీరాది సకల దేశాధీశ్వరాధీన సమస్త విత్తాప
హరణం, స[ధు సంపత్కారణం][5] 7
నిరంతర కిసలయ పత్ర కోరక కుసుమ ఫల మిళిత విలసన్మహీజాత
పరివృత శేషశైలాగ్ర శాతకుంభకలశోన్నత గోపుర ప్రాకార మంటపాలయ
ద్వార కవాటశోభితానందనిలయ నివేశం, శ్రీవేంకటేశం 8
[నిరుపమ నిరుపాధిక ని][6]రాలంబ నిష్కళంక నిరామయ నిర్వికారాది
మధ్యాంతరహిత స్వయంప్రకాశం, తరిగొండ పట్టణాధీశం భజేఽహం,
భజేఽహం, భజేఽహం 9

అని మరి ప్రస్తుతిసుచున్నారు

1, 2, 3, 4, 5, 6– ఈ శిథిల భాగములు 'విష్ణుపారిజాత' మందుగల యుదే చూర్ణిక ననుసరించి పూరింపబడినవి

దరువు

దండమూ కృష్ణా। దండ [మూ] ॥పల్లవి॥

[అండజవాహన।]
కుండలిశయన। బ్ర — హ్మాండశరీరా। ॥దండమూ॥ 1

మందరగిరిధర। — సుందర విగ్రహ।
నందతనయ। గో — విందా। ముకుందా। ॥దండమూ॥ 2

గురుతరవేంకట — గిరివరనాయక।
తరిగొండాధీ — శ్వర। నరసింహ। ॥దండమూ॥ 3

వస్త్రదానము

గీ అనుచు మ్రొ[క్కుచు బలికిన, నంబుజా]క్షు
డిట్టులని పల్కె మీచీర లెట్టి విపుడు
దెలుపరే। యన విని గొల్ల తెరవ లెల్ల
బాలకృష్ణుని వీక్షించి పలికి రిట్లు

దరువు, ఆనందభైరవిరాగం, ఆదితాళం

నా చీర యెట్టిదన్నను — నందనందన వినరా।
పూచీనట్లుండు లా చీరరా। 1

నెళవుగా నాచీర మరి — నీ వెట్టిదనిన విను
కళలచే నొప్పు చందురు — గావి చీరరా। 2

శ్రీలలనాధీశ। నాదు — చీర యెట్టిదంటె విను
మేలు కమ్మిన మరు పెను — బాలా చీరరా।[1] 3

చిన్నికృష్ణ। నే గట్టిన — చీ[ర యెట్టిదంటె] విను
పన్నుగా మెరసే లింగాల[2] — పట్టూచీరరా। 4

---

1 'పెనుబాల (పెనువాలపేట ?) అను ఊరిలో తయారు చేయబడిన మేలు కమ్మిచీర' అని యర్థము 'మేలుకమ్మిచీర' యనగా అంచు మూడంగుళముల వెడల్పు ఉండునటుల చాయనూలితో నేసిన పెద్దంచులు గల కోక (చూ శ ర పుట 643)

2 'లింగాల' — అనునది చీరల నేతకు ప్రసిద్ధి గాంచిన ఒకానొక గ్రామం పేరు కావచ్చు

వేణుగానలోల ! నీవు — విను నా చీర యెట్టిదంటె
నాణెమైన యెఱ్ఱని బా — ణాల[1] చీరరా ! 5

బాలకృష్ణ ! నా చీర యే — పాటి చీరంటేను వినుము
లాలితమైనట్టి కలిక చీరరా ! 6

కలికికృష్ణ ! నా చీర యే — ఘనమైన చీరంటివైన
బలు మేలైనా కంబావతి — పట్టు చీరరా ![2] 7

నీరజాక్ష ! నే గట్టిన — చీర యే చీరంటివైనా
కోరి కొన్నట్టి ప్రాప — ళ్ళాల చీరరా ![3] 8

అనుచు తమతమ చీర లట్టిట్టివని [గోపిక] లందరు వినిపింప, నవ్వి తరిగొండ విభు డిట్లనెను

ఓ గోపకాంతలార ! కోక లిచ్చెదనని,
నాయెదుటను మీరు నగుచు నిలిచి
మీరు కట్టికొనుడు మీయాంబరంబులు
మరుగు కేశవుని మరుగ[వలదు !]

అనిన విని గోపకాంత లిట్లనిరి కృష్ణ !
యిలను మానవమానంబులెల్ల నీకు
ప్రీతి దెల్పంగా సమర్పించి మరల
ప్రమొక్కెదము వల్వ లియ్యరా మోహనాంగ !

'బాణాల' (బాడాల ? లేదా బాణావరం) — ఇదికూడ చీరల నేతకు పేరుపడిన గ్రామ నామం కావచ్చు

మడుగు వస్త్రముగా నుపయోగించుటకై ప్రత్యేకముగా తయారు చేయబడిన ఎఱ్ఱని పట్టు దోవతిని 'కంభావతి' యందురు అటువంటి పట్టుతో నేసిన చీరయే 'కంభావతి పట్టుచీర'

ప్రాపళ్ళు అనగా వేదములు నాలుగు వేదములకు నాలుగు వర్ణములు పురాణ ప్రసిద్ధములు అందు ఋగ్వేదము పసుపు యజుర్వేదము తెలుపు సామవేదము ఎరుపు అథర్వణ వేదము నలుపు ఈ నాలుగు రంగుల తంతులతో ప్రత్యేకముగా నేయబడిన చీరకు 'ప్రాపళ్ళాల చీర' యను వ్యవహార ముండి యుండవచ్చును

అని మ్రొక్కిన గోపికలను
వనజాక్షుడు మెచ్చి మెచ్చి వసనము లొసగన్
ఘన . .
[కొని] తమవస్త్రములు గట్టుకొనిరి ముదమునన్

వ అప్పుడా శౌరి గోపకాంతల జూచి యిట్లనుచున్నాడు-

వ్రతఫలము

ఉ సతులారా! వరగౌరిదేవివ్రతమున్ సంకల్పపూర్వంబుగా
పతి గామింపుచు జేసినారు, భళి! మేల్, బాగౌను మీ కోర్కెలన్
వ్రతము[న్ పొంగముగా ముగి]ంచి, యట సర్వస్వంబు నారాయణా
ర్పితమంచున్ వచియించు డా ఫలము నిప్పింతున్ విశేషంబుగా

వ అనిన విని గోపకాంతలు పద్మాసనాసీన[లై కూర్చుండి] గౌరికి షోడశోపచార పూజలు సమర్పించి, వ్రతోద్యాపనంబు[జేసి, గౌరిదేవిని] మది నుద్దేశించి యిట్లనుచున్నారు

శా గౌరీ! పార్వతి! చంద్రమౌళితరుణీ! కల్యాణసంధాయినీ!
సారాసారవిచారిణీ! శుభగుణీ! సౌందర్యరూపిణీ!
కారుణ్యామృతవీక్షణీ! భగవతీ! కంకాళినీ! భైరవీ!
గౌరీ మమ్ము వరించు సర్వరము ని[ప్పింపన్ క్షమన్ బ్రోవవే!]

వ అని ప్రార్థించి, ఆరాత్రికంబు గైకొని మంగళంబు బాడే విధం బెటువలెనా

దరువు (తావిడి), ఆదితాళం

శైలజాతాకు గౌరికి — జయమంగళం ॥పల్లవి॥
శ్రీ, శూలధరునా రాణికి — శుభమంగళం ॥శైలజాతాకు॥ ॥అ. ప॥
మహిషాసుర సంహారిణికి — మౌనిజనోద్ధారిణికి
బహుచరాచరపూర్తికి — భవ్యమంగళం ॥శ్రీ॥శైల॥ 1
సుగుణాభరణధారిణికి — సురసమూహోద్ధారిణికి
నిగమాంతసంచారిణికి — నిత్యమంగళం ॥శ్రీ॥శై॥ 2

తరిగొండ నరహరి సో — దరికి, శ్రీకంకాళినికి[1]
సురుచిర సువాసినికి — శుభమంగళం శ్రీ॥శో॥ 3

అని గోపికలు మంగళంబు బాడి, గౌరీవ్రతంబు సంపూర్ణంబు గావించి, హరిని జూచి యిట్లనుచున్నారు

ఏలలు

గౌరీవ్రతమూ — సాంగామైన వెనకా, వ్రాతఫలము
నిచ్చేనంటి వియ్యారా! వో భాలాకృష్ణా!
— పలికి మాతో బొంకావలదూరా! 1

గౌరీనిగూర్చి యీ వ్రతమూ — గావించితిరిగాదా? మీ
కోరికే నాతోనూ దెలుపారే! వో భామాలారా!
నానా ఫాలా మియ్యానే! 2

సారాసాక్షా! ఏూ మాదిలో — కోరికే నీతో జెప్పాము
రా! నీవే తెలూసూకోరా! వో బాలాకృష్ణా!
— తెప్పనా తత్వార్థా మియ్యారా! 3

మానాసామూలో కోర్కెలూ — పూనీ మీతో జెప్పాటూ[కూ
నేనూ సుద్దీవా] డానూ[2] గానే! వో భామాలారా!
— నిజమూగా మీ రంటే వినేనే! 4

శ్రీతారిగొండా మా నారా — సింహానితోడే! మా కోర్కె
నీతొ జెప్పా సిగ్గయ్యానిరా! వో ముద్దూకృష్ణా!
— నీలో నీవే తెలూసూకోరా! 5

ప్రవర అని గోపికలు ఒల్క — నా మా[ధవుండు
నను గౌరి] చింతించి — నారు, మేలయ్యె
సిగ్గుచే మీారది - జెప్పజాలకను

'కంకాళిని' అనునది దుర్గయొక్క వివిధ స్వరూపములలో నొకదాని పేరు (మా మోనియర్ విలియమ్స్ సంస్కృత — ఇంగ్లీషు డిక్షనరి, న్యూ ఎడిషన్ పుట 242)

'సుద్ది (ఎరుక)చెప్పెడువాడు' అని యర్థము

తగ్గగా నేనే మీ — తలపు జెప్పితిని
సారసేక్షణలార! — సంప్రీతితోను
మీారు రాత్రులయందు - మెరయుచు వచ్చి
అనుపొంద తరిగొండ — హరి మెచ్చగాను

వ [అని పల్కిన, గో]పకాంతలు నమ్మక హరితో నిట్లనుచున్నారు

దర్వు. అటతాళం

మగవాని మాట యి — మ్మహి మంచుమాట
పగలు జూపే మేలు — వనధిపై వ్రాలూ 1

కామించె విభ్రమము — గగనకుసుమము
భూమి పురుషుని విందు — పు[రి జున్ను మందూ 2

నీరజేక్షణు] మాటలు — నిజమనరాదు
తరిగొండహరి తోడె! — దబ్బరా గాదూ 3

వ అని గోపికలు సందేహింపుచున్న, నవ్వి నందకుమారుం డిట్లనుచున్నాడు

ద్విపద నను నమ్మజాలక — నళినాక్షులార!
యనుమానము
రమణతో మిము నేను — రక్షించుటనికి
అమర మీా మధురాధ — రాబ్జులు సాక్షి
కొరవేమి ? మీ కుచ — కులగిరుల్ సాక్షి
కదియ మీా నాభి పు — ష్కరిణులు సాక్షి
ఎదుట రోమాళి ఫ — ణీంద్రులు సాక్షి
యదిగో! మా తరిగొం[డ — హరి నిత్యసాక్షి
నమ్ముడు నా] మాట — నవబోణులార!
మిమ్ము రక్షింతు, నే — మిటికి సందియము ?

వ అని గోపకాంతలకు నమ్మిక లిచ్చి, వారితో విలాసంబుగా నిట్లనుచున్నాడు

దర్వు, అటతాళం

వేడూక గౌరమ్మ — జాడాగా నెడు శ్రీ

1

[తూగుటు] య్యాలవలె వుండె — వుయ్యాల తీగల
నూగుదామా ? వో — చెలులారా! 2

వాడిగా తరిగొండ — వానూని సరవులు
పాడుదామా ? వో — భామినులారా! 3

దర్వు*, ఆదితాళం

రారే వేడ్కను — రామలా [రా!] 1

॥రారే॥ 2

తుమ్మెద కొదమల — తోలుదాము రారే! ॥రారే॥ 3

కుసుమ ఫలంబులు — గోతాము రారే! ॥రారే॥ 4

శ్రీ తరిగొండ న్ృ — సింహుని మీరే ॥రారే॥ 5

ప్రార్థింపుచు స — త్వర మిమ్మనరే! ॥రారే॥ 6

ఆ వె అనుచు వారితోడ వనవిహా [రము జేసి]

['మంద క] రుగు డింక, మన ధేనువుల మేప
పోయివత్తు నేను పొలతులార!'

వ అని పలికిన హరిని సాభిప్రాయంబుగా జూచి గోపికలు మంగళంబు బాడే విధం బెటువలెను

మంగళము

దర్వు, ఆదితాళం

న ాధవునకు జయ — మంగళం ॥పల్లవి॥

శ్రీమ ॥ ఉప ॥

---

* ఈ దర్వు యొక్క మొదటి పాదము పల్లవి వలె అవృత్తి పొందియుండుట గమనింప దగినది ఇది యిందలి కొన్ని గేయములకు సహజముగా కనబడుచున్నది

విదురవరదునకు — విశ్వంభరునకు
మదనజనకునకు — మంగళం
సదయహృదయునకు - చపలాసుర దు
ర్మదభంజనునకు — మంగళం ॥ మాధవునకు ॥ 1

సహజానంద ర — స స్వాంతునకును

చేతన — భరితోదరునకు
మహిమాఢ్యునకును — మంగళం ॥ మాధవునకు ॥ 2

గురుతర వేంకట — గిరిపతియై మము
మరువని సామికి — మంగళం
తరిగొండాధీ — శ్వరుడై మము వే్మ
మరని నృహరికిని — [మంగళం ॥ మాధవునకు ॥] 3

అనంతర కథా సంగ్రహము

ద్విపద [అని భక్తితో మం]గ — ళారతు లెత్తి
మనములు గరుగంగ — మందకు గోప
తరుణులు జని రంత — దనుజసంహరుడు
పరుగెత్తి చని గోప — బాలుర గూడి
పసుల మేపుచునుండి — బ్రాహ్మణస్త్రీల
పసమీర రక్షించి, — పర్వతమెత్తి
ఆమీ
కామినీమణులకు — గలిసి, యానంద
కల్లోలముల దేల్చి, — కరిని, చాణూర
మల్లుని, కంసుని — మరి ఠక్కినట్టి
దుష్టరాజుల నెల్ల — దును మాడి, వరుస
శిష్టులనెల్ల ర — క్షింపుచునుండి
వనధిమధ్యంబున — ద్వారక గట్టి
,షంఘా, , , , , , ,ను
బహుసంఖ్య నొనర చే — పట్టి, పుత్రకుల

మహిమ మీరగ పెక్కు — మందిని గాంచి
పరమసంతోష సం — భరితుడై [illegible]రి
సురుచిర లీలల - సుఖియింపుచుండె

సమర్పణము

అని యిట్లు శేషాచ — లాధీశు డగుచు
తను నేఁ తరిగొండ — ధాముని పేర†
•[వాసి కెక్కిన నంద — వరకులోద్భవుడు
శ్రీశిదాసుండు వా — సిష్ఠగోత్రుండు
కానాలవంశ సా — గర శశాంకుండు
నైన కృష్ణార్యున — కతివయై వెలయు
మంగాంబ సుతయయి — మహి బుట్టినట్టి
వెంగమాంబిక మోక్ష — విభవంబుకొరకు
నలువొప్ప తరిగొండ — నరసింహు కరుణ
లరి జలక్రీడా వి — లాసమున్ యక్ష
గానంబు జేసి వేం — కటగిరీంద్రునకు
వ్రాసి సమర్పించె — బుధసమ్మతముగ
భూచక్రమందు పెం — పుగ నీప్రబంధ
మా చంద్రతారార్క — మై యొప్పగాత !]

---

† మూలప్రతిలో గ్రంథ మింతవరకే యున్నది తరువాతి భాగము గల చిట్టచివరి తాళపత్రము లోపించినది అందు కవయిత్రి నామధేయము, అంకితప్రసక్తి గల ఐదారు ద్విపద పంక్తులు, ఆటుపిమ్మట — అనగా గ్రంథాంతమున — లేఖకుడు, లేఖనకాలము ఇత్యాది వివరము లుండియుండును

'[ ]'— ఈ గుర్తుల మధ్య గల ఆరు ద్విపదలు 'విష్ణుపారిజాతము' నుండి గైకొనబడినవి అందు నాల్గవ ద్విపదలో నున్న 'నల పారిజాతాపహరణంబు యక్ష' అను పాదమునకు మారుగా నిందు 'లరి జలక్రీడావిలాసమున్ యక్ష' అని చేర్పబడినది

అనుబంధము - (i)

Note — దిగువ నీయబడిన పాఠాంతరములు P ప్రతియందుండి స్వీకరింపబడినవి నీటిలో కొన్ని మూల ప్రతియందలి శిథిల భాగములకు పూరకములు

పుట	పంక్తి	పాఠాంతరము
3	9	బాల — కృష్ణు లీలలను
5	4	జాహ్నవి పినతల్లి మాకు
5	15	అనిన విని వారు సంతసించి• రంత విఘ్నేశ్వరునకు
8	11	అరసి గోపకులు,
10	19	బ్రతుకు మీదా జోలీ విడువారా !
22	7	విజిత శతకోటి మదనం, సత్య ధర్మ
25	16	గర్భమున దాల్చి
35	7	ప్రవిమలాకార !
36	4	గచ్చాలవారి ! నీ—కనుగవ మోద్పావు ॥ చిచ్చో ॥
37	16వ పంక్తికి తరువాత	మాట యురవై యయిదేండ్లు జీవిస్తున్నాడూ
38	8	నలరుచు పురుడు పు—ణ్యాహవాచనము
41	20, 21 పంక్తుల నడుమ	నావరింపుచు కన్ను — అప్పుడు దెరచి
45	22	యుచ్చెరు వీక నేమిసేతు నమ్మయలారా ?
47	2	నడర నవ్వల జూడ — నమితంబుగాను
60	2	బాలు డెరుగునటరె భామలార ?
70	8	గోపిదేవిసుతుని కొట్టు మంటివి, వాడు
76	2	తనయూల గన్నవారు గాదా ?
83	14	కామాక్షి ! జగదీశ్వరి ! జంబుకేశ్వరాఖిలాండేశ్వరి!

పుట	పంక్తి	పాఠాంతరము
143	24	లలన ! నా చీర తె — ల్లని చల్వ చీర
152	14	కొంటెలై కట్టిన — కోకలు విడిచి
156	1	చెలియలార ! యొక్క చేత మ్రొక్కిన
159	1	నగధీర ! యిది యేటి సద్దురా ?
164	3	అండజవాహన ! — పండితపాలన !
164	10	అనుచు మ్రొక్కిన సతులతో నంబుజాక్షు
164	16	పూచీనట్లుండు బంగారు — పూలా చీరెరా !
165	4	లాలితమై నట్టి కలిమి పూ — లా చీరెరా !
165	8	కోరి కొన్నట్టి కప్ర ప — ల్యాల చీరెరా !
166	3	ఘనముగ గోపిక లవి గ్త, కొని
166	9	వ్రతమున్ పూర్తిగ నాచరించి, యట
166	17	సద్వరము సత్ప్రేమంబుతో నీయవే !
167	6	జలజా నయనా ! గౌరీవ్రతమూ
167	11	గొబ్బ్యానా ఫాలామూ యిచ్చేనే !
167	21	అని గోపికలు బల్క — నా మాట రెల్ల
167	21వ పంక్తికి తరువాత 22వ పంక్తికి ముందు	విని కృష్ణదేవుండు — వికవిక నవ్వి మనము రంజిలజేసి — 'మదవతులార !
167	22	నను గొల్వ జింతించి — నారు, మేలయ్యె
168	5	నను భొందుదురు గాని — నమ్మి పొందిపుడు
168	11	భూమి పురుషుని విందు — పులి బెట్టే విందూ
168	12	నెరయ నీ మాటలు — నిజమనరాదూ
168	16	యనుమానముగ మాట — లాడనేల ?
168	22	యదిగొ !.మా తరిగొండ — హరి సర్వసాక్షి
168	23	నమ్మరే ! నా మాట
169	2	వేడూక గౌరమ్మ — జూడగ నెదుటా
169	3	నా, ట్లాడుదామా ? వో — చెలియలారా !

పుట	పంక్తి	పాఠాంతరము
169	4	శయ్యాల వలె నుండె — వుయ్యాల తీగెల
169	9	రారే వేడ్కను — రమణులారా!
169	10	పూ బొరరిండ్లకు — పోదాము రారే!
169	16	చాల మోద మొసగి చక్రధరుడు
169	24	శ్రీమహి నీలునకు — మంగళం
170	6	మహిత చరితునకు — మంగళం
170	7	బహు విధ చేతన — భరితోదరునకు
170	14	అని కృష్ణునకు మంగ — ళారతు లెత్తి
170	20	ఆ మీదటను రాత్రు — లందును గోప
170	27	పని బూని రుక్మిణీ — ప్రముఖాంగనలను

అనుబంధము - (11)

శ్రీకృష్ణునకు 'జగన్నాటక సూత్రధారి' యని, 'లీలామానుషవిగ్రహు'డని పౌరాణిక ప్రసిద్ధి ఆయన లీలలతో ముడివడిన ఘట్టములలో మిగుల ముఖ్యమైనది గోపికల 'జలక్రీడ' ఈ ఘట్టమునకు గల ప్రశస్తిని గుర్తించిన పలువురు ప్రాచీనార్వాచీన కవులు ఈ కథావస్తువుతో వివిధ వాఙ్మయ ప్రక్రియలలో వేర్వేరు రచనలను వెలయించిరి

తెలుగున ఆ ఘట్టమును ప్రధానీకరించుకొని అదే పేరుతో గాని, లేదా ఆ ఘట్టముతో గూడిన భాగవత దశమస్కంధ కథను గైకొని మరేదైన పేరుతో గాని యక్షగానరచన గావించిన కవుల వివరము ఈ దిగువ నీయబడినది

కవి	కృతి	వివరములు
*అక్కయ ప్రధానుడు (క్రీ శ 16,17 శతాబ్దుల నడిమి కాలము)	శ్రీకృష్ణలీలా విలాసము	శ్రీరంగపతికి అంకితము ముద్రితము 'యక్షగానములు' (4వ సంపుటము), ఆంధ్రవిశ్వ కళా పరిషత్తు, వాల్తేరు (1959)
శహాజీ (క్రీ శ 1684–1712)	జలక్రీడలు	శ్రీకృష్ణాంకితము ముద్రితము 'యక్షగానములు' (9వ సంపుటము), ఆంధ్రవిశ్వకళాపరిషత్తు, వాల్తేరు, (1973)
సరభాద లింగోజీ (క్రీ శ 17వ శతాబ్ది)	జలక్రీడ	అలభ్యము
నిముషకవి రామయ్య (క్రీ శ 1768 ప్రాంతము)	జలక్రీడావిలాసము	విష్ణుసంవేద్యక్షేత్రమున వెలసిన రామేశ్వరున కంకితము (?) ముద్రితము శర్వాణీ ముద్రాక్షరశాల, అమలాపురము(1908)

* ఈ కవి కాలమును తెలిసికొనుటకు ఇతరాధారములు లేకపోయినను, ఈతని రచనయందలి ప్రాచీనతను బట్టి కాల నిర్ణయము చేయబడినది.

కవి	కృతి	వివరములు
—	జలక్రీడ	తిరువళ్ళూరు వీరరఘువునకు అంకితము అముద్రితము SVUOR Inst Library లో క్రింది సంఖ్యలు గల వ్రాత ప్రతులు గలవు D 1839 (b) (PL), D 1881 (PL), R 2421 (Paper), R 2422 (Paper) ఈ ప్రతులన్నియు అసమగ్రములు
—	భాగవతము	సత్యపుర వేణుగోపాలాంకితము అముద్రితము Adayar Library, Madras లో నొక వ్రాత ప్రతి కలదు సంఖ్య 74790
ఆలూరి కుప్పన కవి (18వ శతాబ్ది మధ్య కాలము)	పార్థసారథి విజయము	చోళపురము పాలకుడగు వేంకటాచలవిభునకు అంకితము అముద్రితము SVUOR.I Library లోని వ్రాతప్రతులు D 1908(PL) R 758 (Paper), GOM, Library (Madras) లోని వ్రాతప్రతి R 1907(Paper),
భారతి రామరాజు (క్రీ.శ 1795 ప్రాంతము)	జలక్రీడలు	పొట్నదుర్తి శ్రీహరి కంకితము ముద్రితము సరస్వతీ నిలయ ముద్రాక్షరశాల, మదరాసు, తృతీయముద్రణ (1883)
రాయభట్టు వీరరాఘవ కవి (క్రీ శ 1800కు పూర్వుడు)	జలక్రీడా నాటకము	అలభ్యము

కవి	కృతి	వివరములు
పాకనాటి గణపతిరెడ్డి (గణపతి పెద్దన అని నామాంతరము 18వ శతాబ్ది)	గోపాల విలాసము (కృష్ణ విలాసము)	నీలాద్రి నిలయుఁడగు జగన్నాథు నకు అంకితము (?) ఏదారు తడవలు ముద్రితము అందొకటి రాయపురం రత్నా నాయకర్ శ్రీ సరస్వతీ ముద్రాక్షర శాల, మదరాసు (1886)
శీర్నారు వెంకటరాయ కవి	లేపాక్షి కృష్ణ నాటకము (జలక్రీడలు)	లేపాక్షి శ్రీహరికి అంకితము మూడు తడవలు ముద్రితము విశాఖపట్టణము (1931). వెస్టు వార్డు అండ్ కో, మద రాసు (1947, 1950)
కానుకొలను వెంకటదాసు (19వ శతాబ్ది పూర్వా ర్ధము)	శ్రీకృష్ణ నాటక యక్షగానమను ప్రబంధరాసక్రీడా విలాసము	ఇందు గోపికల 'జలక్రీడల' ఇతి వృత్తము గల ఆశ్వాసము నే డలభ్యము 'రాసక్రీడల' కథా భాగము గల చతుర్థా శ్వాసము మాత్రమే లభ్యమై, రెండు తడవలు ముద్రితమైనది నేష నల్ ప్రెస్, బందరు (1926). వెంకట్రామ పవర్ ప్రెస్, ఏలూరు (1948)
మతుకుమల్లి నృసింహ కవి (క్రీ శ 1816–1873)	శ్రీకృష్ణ జలక్రీడా విలాస నాటకము	అలభ్యము
మరింగంటి వేంకట నృసింహ చార్యులు (క్రీ శ 1842 ప్రాంతము)	ఇందిరా భాగవతము	అముద్రితము వ్రాతప్రతి హైదరాబాదు లక్ష్మణరాయ పరి శోధక మండలిలో కలదట

కవి	కృతి	వివరములు
చిలకమర్రి నారాయణాచార్యులు (క్రీ శ 1865 ప్రాంతము)	భాగవతము (దశమస్కంధ పూర్వ భాగము)	అలభ్యము
భారతుల శ్రీ రంగకవి (క్రీ,శ 1879 ప్రాంతము)	శ్రీకృష్ణలీలలు (శ్రీకృష్ణ జలక్రీడలు)	మాచెర్ల చెన్న కేశవునకు అంకితము ముద్రితము వర్తమాన తరంగిణి ముద్రాక్షరశాల, మదరాసు, (1881)
మైసంపాటి వీరరాఘవయ్య (19వ శతాబ్ది ఉత్తరార్ధము)	బాలగోపాల విలాసము	నాలకూరపాటి వేణుగోపాలస్వామి కంకితము ముద్రితము శ్రీ వాణీ వినోద మందిర ముద్రాక్షరశాల, మదరాసు (1887)
ద్విభాష్యం పుల్లకవి (19వ శతాబ్ది ఉత్తరార్ధము)	శ్రీ కృష్ణ గోపీ జలక్రీడా భాగవతము	అలభ్యము
గరికిపాటి సూర్యనారాయణ శాస్త్రి, (19వ శతాబ్ది ఉత్తరార్ధము)	శ్రీకృష్ణ జలక్రీడా నాటకము	ముద్రితము(1898),అలభ్యము
వి వెంకట నారాయణకవి (20వ శతాబ్ది పూర్వార్ధము)	శ్రీకృష్ణ బాల క్రీడా విలాసము	ముద్రితము (1901), అలభ్యము
వేదంభట్ల వేంకట రాయ కవి (20వ శతాబ్ది పూర్వార్ధము)	జలక్రీడా విలాసము	పూసపాటి వేంకటపతి రాజునకు అంకితము ముద్రితము శ్రీ శారదా మకుట ముద్రాక్షరశాల, విశాఖపట్టణము (1906)
లంబటిపూడి ఆనందయ్య (20వ శతాబ్ది పూర్వార్ధము)	గోపికా వస్త్రాపహరణము	ముద్రితము (1908), అలభ్యము

కవి	కృతి	వివరములు
నాగినేని వెంకటప్ప (20వ శతాబ్ది పూర్వార్ధము)	కృష్ణలీలా నాటకము	ముద్రితము (1914), అలభ్యము
బళ్ళ రామరాజు (20వ శతాబ్ది పూర్వార్ధము)	శ్రీకృష్ణలీలలు	ముద్రితము, తొమ్మిదవ కూర్పు శ్రీకాళహస్తి తమ్మారావు అండ్ సన్స్, రాజమండ్రి (1945)
చెర్విరాల భాగయ్య (20వ శతాబ్ది ఉత్తరార్ధము)	భాగవతము	తెలంగాణా ప్రాంతమందలి 'చందా' గ్రామమున వెలసియున్న దేవున కంకితము ముద్రితము కొండా శంకరయ్య అండ్ కో, సికింద్రాబాదు (1954)

Note – పై పట్టికయందు అలభ్య కృతులుగా పేర్కొన్న వాటిలో నొకటి రెండు యక్షగానేతర నాటకము లుండిన నుండవచ్చును

పై పట్టికను బట్టి క్రీ శ 17వ శతాబ్దికిపూర్వమునుండియే తెనుగున 'జలక్రీడా' వస్తుక యక్షగానరచన సాగినట్లు నిశ్చయింప వీలగుచున్నది

పై పట్టిక యందలి 4, 8, 10, 11, 16, 21 సంఖ్యల కవుల రచనలు వెంగమాంబ జలక్రీడా విలాసమువలెనే శ్రీకృష్ణ జన్మ వృత్తాంతముతో మొదలిడి గోపికల జలక్రీడల ఘట్టముతో ముగియుచున్నవి అందులోను 4, 8, 11 కవుల రచనలకు వెంగమాంబ రచనకు కథా విస్తృతిలో సన్నిహిత సారూప్యము గోచరించుచుండుట యొకవిశేషము

పై పట్టికను సమకూర్చుటలో ఉపకరించిన గ్రంథములు

1 ఆంధ్రవాఙ్మయ సూచిక (1929) ప్రకా కీ శే కాశీనాథుని నాగేశ్వరరావు
2 ఆంధ్రకవి సప్తశతి (1956) బులుసు వేంకటరమణయ్య
3 ఆంధ్రయక్షగాన వాఙ్మయ చరిత్ర (1961) డా యస్వీ జోగారావు ఎమ్ ఏ , పి హెచ్ డి
4 మదరాసు ప్రభుత్వ ప్రాచ్య లిఖిత గ్రంథాలయమువారి డిస్క్రిప్టివ్ కేటలాగులు